AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

aashithanews | akshithatelugudaily

సోమవారం, జనవరి 26, 2026 | సంపుటి : 16 సంచిక : 63 | పేజీలు : 13, వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్






# "మెగా" రక్షణకు గుంటనక్క పాట్లు



## పెద్ద తిమింగలం మెగా కృష్ణారెడ్డి

### మెగా కృష్ణారెడ్డి కోసమే నైనీ టెండర్లు

### సృజన్ రెడ్డి కేవలం చిన్న చేపనే

### కేటీఆర్‌పై కవిత ఘాటు వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** హరీశ్ రావు, కేటీఆర్ పై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. నైని కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో భట్టి విక్రమార్క ప్రెస్ మీట్ పెట్టగానే మా గుంట నక్క ప్రెస్ మీట్ పెట్టారని, గుంట నక్క ప్రెస్ మీట్ ను గుడ్డిగా నమ్మి కేటీఆర్ ప్రెస్ మీట్ పెట్టారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇవాళ బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కవిత..ఈ వ్యవహారంలో పెద్ద తిమింగలం మెగాను కాపాడేందుకు హరీశ్ రావు పాట్లు పడుతున్నారని ఆరోపించారు. తిమింగలం లాంటి కాంట్రాక్టర్ కు అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ ఆవేదన చెందుతోందన్నారు. బీఆర్ఎస్ ఓబీసీలకు సైట్ విజిట్ విధానం లేదని సెటైర్ వేశారు. మెగా కృష్ణారెడ్డి కోసమే నైనీ టెండర్లు పెట్టారని, ఈ టెండర్ల అంశంలో సృజన్ రెడ్డి కేవలం చిన్న చేపనే అన్నారు. పవర్ మినిస్టర్ భట్టికి లేఖ రాయడానికి బీఆర్ఎస్ కు ఇబ్బంది ఏంటి అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ వివాదంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కవిత ఘాటుగా విమర్శించారు. ఈ కేసు విచారణ రెండేళ్లుగా సాగుతూ 'కార్తీకదీపం' సీరియల్‌ను మిగతా 2లో..

# భూ భారతితో సమస్యలకు చెక్

## ధరణితోనే రెవిన్యూ సమస్యలు

### సర్వేయర్లకు లైసెన్స్‌ల పంపిణి

### సర్వేయర్లందరికి సాంకేతిత రోవర్స్

### పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** భూభారతిలో అవకతవకలకు కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ధరణియే కారణం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అగ్రికల్చర్ ల్యాండ్స్ రిజిస్ట్రేషన్ ఫీజుల విషయంలో ప్రతిపక్ష నేతలు అవాకులు చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. భూభారతి రిజిస్ట్రేషన్ అవకతవకల విలువ తనకు తెలిసి రూ.3 కోట్ల 90 లక్షలు మాత్రమేనన్నారు. ఇవాళ ఖమ్మంలో శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్ లు పంపిణి చేసిన పొంగులేటి ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఈ అవకతవకలపై కేసులు నమోదు చేసి బాధ్యులను అరెస్టు చేశామన్నారు. ధరణి అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తున్నామని వెల్లడించారు. ధరణి సమస్యలతో ఇబ్బంది పడ్డ వారికి భూభారతితో పరిష్కారం మిగతా 2లో..

## ఆడబిడ్డల జోలికొస్తే.. కఠిన చర్యలు

### మహిళలకు 'షీ టీమ్స్' అండ

### సీపీ సజ్జనార్ హెచ్చరిక

02





## ప్రతిష్ఠాత్మక పద్మశ్రీలు గొప్ప స్ఫూర్తి

### తెలంగాణకు చెందిన ఏడుగురికి పద్మశ్రీ పురస్కారాలు

### విజేతలకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### మామిడి రామారెడ్డికి మరణానంతరం పద్మశ్రీ

02

## విశేష సేవలకు విశిష్ట పురస్కారం

### 54 మందికి పద్మశ్రీ అవార్డులు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం 'పద్మ' పురస్కారాలు 2026కు గాను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన 54 మందికి ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ అవార్డులకు ఎంపిక చేసి ఇవాళ ప్రకటించింది. ఇందులో తెలంగాణకు చెందిన ఇద్దరికి పద్మశ్రీ అవార్డులు దక్కాయి. నిజామాబాద్‌కు చెందిన మామిడి రామిరెడ్డికి పాడి, పశుసంవర్ధక విభాగాల్లో సేవలకు గాను పద్మశ్రీ అవార్డు వరించగా హైదరాబాద్‌లోని సీసీఎంబీలో పనిచేస్తున్న డాక్టర్ కుమారస్వామి తంగరాజ్‌కు జన్యుసంబంధ మిగతా 2లో..

## తెలుగోళ్ల ప్రతిభకు 'పద్మ' అవార్డులు

### 'పద్మ' అవార్డు గ్రహీతలకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించింది. ఈసారి 5 మందికి పద్మ విభూషన్, 13 మందికి పద్మ భూషన్, 113 మందికి పద్మశ్రీ అవార్డులు దక్కాయి. పద్మశ్రీ వచ్చిన వారిలో 11 మంది తెలుగు వారు ఉన్నారు. తాజాగా తెలుగు రాష్ట్రాల నుండి మిగతా 2లో..

## భారత కుటుంబ విలువలకు అద్దం

### మోదీని ఆకట్టుకున్న యూఏఈ 'ఇయర్ ఆఫ్ ద ఫ్యామిలీ'

### యూఏఈ 'ఫ్యామిలీ ఇయర్' ప్రశంసించిన ప్రధాని మోదీ

### ఇది భారత కుటుంబ వ్యవస్థతో సమానం



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) చేపట్టిన 'ఇయర్ ఆఫ్ ది ఫ్యామిలీ' కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఇది భారతీయ కుటుంబ విలువలకు అద్దం పడుతోందని, కుటుంబ బంధాలను బలోపేతం చేసే గొప్ప చొరవ అని కొనియాడారు. తన నెలవారీ రేడియో కార్యక్రమం మిగతా 2లో..

## సాంకేతిక లేమితోనే ఉపాధికి దూరం

### మక్తల్‌లో సెట్విన్ సాంకేతిక శిక్షణ కేంద్రం

### యువత ఉపాధికి సెట్విన్ సాంకేతిక శిక్షణ

### క్రీడలు, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి




**నారాయణపేట, అక్షిత ప్రతినిధి:** ఉన్నత చదువులు పూర్తిచేసినా సాంకేతిక నైపుణ్యాల లేమితో నిరుద్యోగంగా మిగిలిపోయిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా సెట్విన్ సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని మక్తల్‌లో ప్రారంభించినట్లు క్రీడలు, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఆదివారం మక్తల్ పట్టణంలోని ఎంపీపీ కార్యాలయ ఆవరణలో ఉన్న మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఈ సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన మిగతా 2లో..

## కృష్ణమ్మ ఒడిలో ఒదిగిన సోమశిల

### అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి

### ఆధ్యాత్మికతకు, ప్రకృతి ప్రేమికులకు అద్భుతమైన గమ్యం



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి :** నల్లమల అడవుల మధ్య కృష్ణమ్మ ఒడిలో ఒదిగిన సోమశిల పర్యాటక కేంద్రం ఆధ్యాత్మికతకు, ప్రకృతి ప్రేమికులకు అద్భుతమైన గమ్యస్థానమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలో ఆదివారం ఆయన సోమశిల ఎకో టూరిజం పార్కును సందర్శించారు. ఈ మిగతా 2లో..

## యజమాని నిర్లక్ష్యం ఐదుగురు అగ్నికి ఆహుతి

### ఈ ఘటన అత్యంత దురదృష్టకరం

### మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా

### బాధ్యులపై కఠిన చర్యలు తప్పవన్న మంత్రి పొంగులేటి




**నాంపల్లి, అక్షిత ప్రతినిధి :** హైదరాబాద్ లోని నాంపల్లిలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. మృతుల కుటుంబాలకు మిగతా 2లో..

## సింగరేణి స్కామ్ ఆద్యుడు రేవంత్

### అవినీతిపై కేంద్రం మౌనం వీడాలి

### హరీశ్ రావు సంచలన ఆరోపణలు

### సింగరేణిలో భారీ అవినీతి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** అవినీతిపై కేంద్రం మౌనం వీడాలని, బీజేపీ-కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయని ఆరోపణ సింగరేణి కాలరీస్‌లో భారీ అవినీతి జరిగిందని, దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధనతో జారీ చేసిన టెండర్లన్నింటినీ తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ కుంభకోణంపై మిగతా 2లో..

## టీవీకే ఎన్నికల గుర్తు 'విజిల్'

### విజిల్ ను ఆవిష్కరించిన విజయ్

### నేడు మహాబలిపురంలో కార్యకర్తల సమావేశం

### సమర శంఖం పూరించిన 'దళపతి' విజయ్



**చెన్నై, అక్షిత ప్రతినిధి :** తమిళనాడు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమైన నటుడు విజయ్, తన పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) ఎన్నికల గుర్తు 'విజిల్'ను ఆవిష్కరించారు. 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా, అధికార డీఎంకే, ప్రతిపక్ష ఏఐఏడీఎంకేలపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చెన్నై సమీపంలోని మహాబలీపురంలో మిగతా 2లో..

## తమిళభాష ప్రాణం హిందీకి చోటు లేదు

**హిందీని రుద్దడాన్ని ఐక్యంగా ప్రతిఘటిస్తాం**

**అమరవీరులకు నివాళులర్పించిన పళనిస్వామి, విజయ్**

**తమిళనాడు, జనవరి 25 :** తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదని డీఎంకే అధినేత, సీఎం ఎంకె. స్టాలిన్ స్పష్టం చేశారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 'భాషా అమరవీరుల దినోత్సవం' సందర్భంగా గతంలో హిందీ వ్యతిరేక ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన వారిని ఆయన స్మరించుకున్నారు. హిందీని బలవంతంగా రుద్దడాన్ని తమ రాష్ట్రం ఎప్పటికీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా స్టాలిన్ చెన్నైలోని భాషా అమరవీరులు తలముత్తు, నటరాజన్ స్మారకం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీఎండీఏ భవనంలో వారి విగ్రహాలను ఆవిష్కరించారు. "తమిళ భాషను ప్రాణంలా ప్రేమించే రాష్ట్రం, హిందీ రుద్దడాన్ని ఐక్యంగా ఎదుర్కొంది. ప్రతిసారీ అదే తీవ్రతతో నిరసన తెలిపింది" అని స్టాలిన్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందీ వ్యతిరేక ఉద్యమ చరిత్ర, డీఎంకే నేతలు సీఎన్ అన్నాదురై, ఎం. కరుణానిధి పాత్రను వివరిస్తూ ఒక వీడియోను కూడా పంచుకున్నారు. 1964-65 మధ్యకాలంలో హిందీకి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల్లో ఆత్మార్పణం చేసుకున్న వారిని తమిళనాడు 'భాషా అమరవీరులు'గా గౌరవిస్తోంది. కేంద్రం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం-2020 ద్వారా హిందీని రుద్దే ప్రయత్నం జరుగుతోందని డీఎంకే ఆరోపిస్తున్న నేపథ్యంలో తమిళనాడులో తమిళం, ఇంగ్లీష్ అనే ద్విభాషా సూత్రమే అమలవుతోంది. మరోవైపు అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ కూడా భాషా అమరవీరులకు నివాళులు అర్పించారు. "తల్లి తమిళం మా ప్రాణంతో సమానం" అని పళనిస్వామి పేర్కొన్నారు.

## విశేష సేవలకు విశిష్ట పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)

పరిశోధనలకు పద్మశ్రీ అవార్డు దక్కింది.

**పేరు-రాష్ట్రం**

1.తేచి గుబిన్-అరుణాచల్ ప్రదేశ్ 2.జోగేష్ దేవురి-అస్సాం 3.నూరుద్దీన్ అహ్మద్-అస్సాం 4.పొఖిలా లేఖ్తేపి-అస్సాం 5.విశ్వ బంధు-బిహార్ 6.ఇందర్‌జిత్ సింగ్ సిధు-చండీగఢ్ 7.బుద్రి టాటి - ఛత్తీస్‌గఢ్ 8.రామ్‌చంద్ర గోద్‌బోలే మరియు సునీత గోద్‌బోలే - ఛత్తీస్‌గఢ్ 9.రామమూర్తి శ్రీధర్ - ఢిల్లీ 10.ధార్మిక్లాల్ చునీలాల్ పాండ్యా - గుజరాత్ 11.మీర్ హాజీభాయ్ కాసంబాయ్ - గుజరాత్ 12.నిలేశ్ వినోద్‌చంద్ర మండలేవాలా - గుజరాత్ 13.ఖేం రాజ్ సుంద్రియాల్ - హర్యానా 14.బ్రిజ్ లాల్ భట్ - జమ్మూ అండ్ కాశ్మీర్ 15.షఫీ షౌక్ - జమ్మూ అండ్ కాశ్మీర్ 16.అంకె గౌడ - కర్ణాటక 17.ఎస్. జి. సుశీలమ్మ - కర్ణాటక 18.సురేష్ హనగవడి - కర్ణాటక 19.కొల్లక్కాయిల్ దేవకి అమ్మా జి - కేరళ 20.పద్మా గుర్మెట్ - లడఖ్ 21.భగవాన్‌దాస్ రాయ్‌క్వార్ -మధ్యప్రదేశ్ 22.కైలాస్ చంద్ర పంత్ -మధ్యప్రదేశ్23.మోహన్ నగర్ - మధ్యప్రదేశ్ 24.ఆర్మిడా ఫెర్నాండెజ్ - మహారాష్ట్ర 25.భిక్యా లడాక్య ధిండా - మహారాష్ట్ర 26.రఘువీర్ తుకారాం ఖేడ్కర్ -మహారాష్ట్ర 27.శ్రీరంగ్ దేవబా లాడ్ - మహారాష్ట్ర 28.యుమ్నం జాత్రా సింగ్ - మణిపూర్ 29.హల్లి వార్ - మేఘాలయ 30.సంగ్యుసాంగ్ ఎస్.పొంగెనర్-నాగాలాండ్ 31.చరణ్ హెంబ్రామ్ - ఒడిశా 32.మహేంద్ర కుమార్ మిశ్రా - ఒడిశా 33.సిమాంచల్ పాత్రో - ఒడిశా 34.కె. పజనివేల్ - పుదుచ్చేరి 35.గఫ్రుద్దీన్ మేవాటి జోగి - రాజస్థాన్ 36.తాగా రామ్ భీల్ - రాజస్థాన్ 37.ఓతువార్ తిరుత్తని స్వామినాథన్ - తమిళనాడు 38.పున్నియమూర్తి నటేసన్ - తమిళనాడు 39.ఆర్. కృష్ణన్ - తమిళనాడు 40.రాజస్తపతి కలియప్ప గౌండర్ -తమిళనాడు 41.తిరువారూర్ భక్తవత్సలం - తమిళనాడు 42.కుమారస్వామి తంగరాజ్ - తెలంగాణ 43.రామిరెడ్డి మామిడి - తెలంగాణ 44.నరేష్ చంద్ర దేవ్ వర్మ- త్రిపుర 45.చిరంజీ లాల్ యాదవ్ - ఉత్తరప్రదేశ్ 46.మంగలా కపూర్ - ఉత్తరప్రదేశ్ 47.రఘుపత్ సింగ్ - ఉత్తరప్రదేశ్ 48.శ్యామ్ సుందర్ ? ఉత్తరప్రదేశ్ 49.అశోక్ కుమార్ హాల్దార్ - పశ్చిమ బెంగాల్ 50.గంబీర్ సింగ్ యోంజోన్ ? పశ్చిమ బెంగాల్ 51.హరి మాధబ్ ముఖోపాధ్యాయ్ -పశ్చిమ బెంగాల్ 52.జ్యోతిష్ దేబనాథ్ - పశ్చిమ బెంగాల్ 53.మహేంద్ర నాథ్ రాయ్-పశ్చిమ బెంగాల్ 54.త్రిప్తి ముఖర్జీ-పశ్చిమ బెంగాల్.

## ప్రతిష్ఠాత్మక పద్మశ్రీలు గొప్ప స్ఫూర్తి

**తెలంగాణకు చెందిన ఏడుగురికి పద్మశ్రీ పురస్కారాలు**

**విజేతలకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**విభిన్న రంగాల్లోని ప్రతిభకు గుర్తింపు**

**మామిడి రామారెడ్డికి మరణానంతరం పద్మశ్రీ**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి గానూ ప్రకటించిన ప్రతిష్ఠాత్మక పద్మ పురస్కారాల్లో తెలంగాణకు చెందిన ఏడుగురు ప్రముఖులకు పద్మశ్రీ అవార్డులు లభించడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా మొత్తం 131 మందికి పురస్కారాలు ప్రకటించగా, అందులో తెలంగాణ నుంచి వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి సముచిత స్థానం దక్కడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ... సైన్స్, వైద్యం, కళలు, పశుసంవర్ధక వంటి భిన్న రంగాల్లో తెలంగాణ ప్రతిభ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో చంద్రమౌళి గడ్డమానుగు, కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణియన్, కుమారస్వామి తంగరాజ్‌లకు; వైద్య రంగంలో డాక్టర్ గూడూరు వెంకట్ రావు, డాక్టర్ పాలకొండ విజయ్ ఆనంద్ రెడ్డిలకు, కళల విభాగంలో కూచిపూడి నృత్యకారిణి దీపికారెడ్డికి పద్మశ్రీలు దక్కాయని గుర్తుచేశారు. పశుసంవర్ధక రంగంలో విశేష సేవలు అందించిన మామిడి రామారెడ్డికి మరణానంతరం ఈ పురస్కారం ప్రకటించడం ఆయన నిస్వార్థ సేవకు దక్కిన నిజమైన గౌరవమని అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో నిశ్శబ్దంగా సమాజం కోసం పనిచేసే వారిని గుర్తించి గౌరవించడం అభినందనీయమని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ పురస్కారాలు కేవలం వ్యక్తులకు దక్కిన గౌరవంగానే కాకుండా, రాబోయే తరాలకు గొప్ప స్ఫూర్తినిస్తాయని ఆకాంక్షించారు. తెలంగాణ గడ్డపై పుట్టిన ప్రతిభావంతులు తమ తమ రంగాల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, దేశ కీర్తిని మరింత ఇనుమడింపజేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పురస్కార గ్రహీతలందరికీ, వారి కుటుంబ సభ్యులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## టీవీకే ఎన్నికల గుర్తు 'విజిల్'

**విజిల్‌ను ఆవిష్కరించిన విజయ్**

**నేడు మహాబలిపురంలో కార్యకర్తల సమావేశం**

**సమర శంఖం పూరించిన 'దళపతి' విజయ్**




**చెన్నై, అక్షిత ప్రతినిధి :** తమిళనాడు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమైన నటుడు విజయ్, తన పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) ఎన్నికల గుర్తు 'విజిల్'ను ఆవిష్కరించారు. 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా, అధికార డీఎంకే, ప్రతిపక్ష ఏఐఏడీఎంకేలపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

చెన్నై సమీపంలోని మహాబలీపురంలో ఆదివారం జరిగిన పార్టీ కార్యకర్తల భారీ సమావేశంలో విజయ్ ఈ గుర్తును ప్రకటించారు. వేదికపై స్వయంగా విజిల్ వేసి, రాబోయే ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత డీఎంకే పాలనను 'దుష్ట శక్తి' అని, గత ఏఐఏడీఎంకే ప్రభుత్వాన్ని 'అవినీతి శక్తి' అని అభివర్ణించారు. "ఈ దుష్ట శక్తి గానీ, ఆ అవినీతి శక్తి గానీ తమిళనాడును పాలించడానికి వీల్లేదు. దానిని ఎదుర్కొనే ధైర్యం టీవీకేకు మాత్రమే ఉంది" అని స్పష్టం చేశారు. రెండు ద్రావిడ పార్టీలు బీజేపీకి లొంగిపోయాయని విజయ్ ఆరోపించారు. ఏఐఏడీఎంకే బహిరంగంగా లొంగిపోతే, డీఎంకే పరోక్షంగా లొంగిపోయిందని విమర్శించారు. "మేము ఎవరి ఒత్తిడికీ తలొగ్గం. ఈ ముఖం చూస్తే ఒత్తిడికి లొంగేలా ఉందా?" అని ప్రశ్నించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. "2026 ఎన్నికలు కేవలం ఎన్నికలు కావు, అదొక ప్రజాస్వామ్య యుద్ధం. ఈ యుద్ధానికి మీరే నాయకులు, మీరే కమాండర్లు" అని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. సినిమా కెరీర్ పరంగా ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడు ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజలను, ఈ నేలను కాపాడటమే తన లక్ష్యమని విజయ్ ఉద్ఘాటించారు. ఎన్నికల సంఘం ఇటీవల టీవీకేకు 'విసిల్' గుర్తును కేటాయించిన విషయం తెలిసిందే.

# "మెగా" రక్షణకు గుంటనక్క పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

తలపిస్తోందని, ప్రజల్లో ఇది హాస్యాస్పదంగా మారిందని ఎద్దేవా చేశారు. కేవలం ఎన్నికల లబ్ధి కోసమే ఈ అంశాన్ని తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు. తీవ్రవాదుల కోసం వాడాల్సిన ట్యాపింగ్‌ను రాజకీయాలకు వాడటం సరికాదని, విచారణను సాగదీయకుండా వెంటనే బాధితులకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

కవిత కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారని, అయితే తాను అందుకు వ్యతిరేకమని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



చేసిన వ్యాఖ్యలకు కవిత కౌంటర్ ఇచ్చారు. "నేను కాంగ్రెస్‌లో చేరను. అసలు ఆ పార్టీ మళ్ళీ అధికారంలోకి రాదు. మీరే జాగృతి పార్టీలో చేరండి. భవిష్యత్తులో తాను స్థాపించే పార్టీనే అధికారంలోకి వస్తుంది, అప్పుడు మహేష్ గౌడ్‌కు నా పార్టీలో కీలక పదవి ఇస్తా" అని అన్నారు. ఈ సందర్భంగా జాగృతి పార్టీ అంటూ సంబోధించడంతో కవిత స్థాపించబోయే పార్టీ పేరు తెలంగాణ జాగృతి అని ఉండబోతోందనే ఊహాగానాలు వ్యక్తం అవుతున్నాయి.

## భారత కుటుంబ విలువలకు అద్దం

(మొదటి పేజీ తరువాయి)

'మన్ కీ బాత్'లో మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కుటుంబ వ్యవస్థలకు లభిస్తున్న గౌరవాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.

ఈ సందర్భంగా ప్రధాని గుజరాత్‌లోని చందంకి గ్రామంలో ఉన్న ఓ ప్రత్యేక సంప్రదాయాన్ని ఉదహరించారు. ఆ గ్రామంలోని ప్రజలు, ముఖ్యంగా పెద్దవారు తమ ఇళ్లలో వంట చేయరని, గ్రామంలోని సామూహిక వంటశాల (కమ్యూనిటీ కిచెన్) ద్వారా అందరూ కలిసి భోజనం చేస్తారని వివరించారు. ఈ విధానం ప్రజల మధ్య ఐక్యతను, కుటుంబ భావనను పెంపొందిస్తోందని మోదీ అన్నారు. ఇటీవల భారత పర్యటనకు వచ్చిన యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయద్ అల్ నహ్యాన్‌తో జరిగిన సంభాషణను ప్రధాని గుర్తు చేసుకున్నారు. 2026వ సంవత్సరాన్ని యూఏఈ 'ఇయర్ ఆఫ్ ది ఫ్యామిలీ'గా ప్రకటించిందని ఆయన తనతో చెప్పినట్లు మోదీ తెలిపారు. ప్రజల మధ్య సామరస్యం, సామాజిక ఐక్యతను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని యూఏఈ అధ్యక్షుడు వివరించినట్లు పేర్కొన్నారు.

యూఏఈ చేపట్టిన ఈ కార్యక్రమం నిజంగా ప్రశంసనీయమని మోదీ పేర్కొన్నారు. ఇటువంటి సామాజిక, సాంస్కృతిక విలువలపై ఇరు దేశాల మధ్య చర్చలు జరగడం భారత్-యూఏఈ బలమైన సంబంధాలకు నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు.

2026ను 'కుటుంబ సంవత్సరం'గా ప్రకటించిన యూఏఈ.. కుటుంబ బంధాలే దేశానికి పునాది

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2026 సంవత్సరాన్ని 'కుటుంబ సంవత్సరం' (ఇయర్ ఆఫ్ ది ఫ్యామిలీ)గా పాటిస్తున్నట్లు యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయద్ అల్ నహ్యాన్ ప్రకటించారు. అబుదాబిలో జరిగిన 2025 వార్షిక ప్రభుత్వ సమావేశాల సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది. దేశ భవిష్యత్తు, సుస్థిరతకు కుటుంబ వ్యవస్థే పునాది అని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తోందని ఈ ప్రకటన స్పష్టం చేస్తోంది.

ఎమిరేటీ కుటుంబాల శ్రేయస్సు, స్థిరత్వం, బలోపేతమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అధ్యక్షుడు స్పష్టం చేశారు. బలమైన, సుస్థిరమైన కుటుంబాలే దేశ దీర్ఘకాలిక ప్రగతికి ఆధారం అని, కుటుంబ వృద్ధి జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశమని ఆయన పేర్కొన్నారు. దేశ జాతీయ గుర్తింపు, భద్రత, సమృద్ధిలో కుటుంబ శ్రేయస్సు అంతర్భాగమని నొక్కిచెప్పారు. ఐక్యత, సహకారం, సానుభూతి వంటి విలువలను ప్రోత్సహించి, వాటిని భవిష్యత్ తరాలకు అందించడం కూడా ఈ కార్యక్రమ లక్ష్యాల్లో ఒకటి.

## సాంకేతిక లేమితోనే ఉపాధికి దూరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ? ఈ ప్రాంతంలో చదువుకున్న అనేక మంది యువత ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి సాంకేతిక శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. ప్రస్తుతం ఈ సెట్విన్ శిక్షణ కేంద్రంలో ఆరు విభాగాల్లో శిక్షణ అందిస్తున్నామని, మొదటి విడతగా శిక్షణ పొందుతున్న అభ్యర్థుల ఫీజు మొత్తం (సుమారు నాలుగు లక్షలు) తానే భరిస్తానని మంత్రి ప్రకటించారు. శిక్షణ పూర్తయ్యాక ఈ ప్రాంతంలోనే ప్రైవేట్ కంపెనీల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం తన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాంతంలో సరైన విద్యా, వైద్య సౌకర్యాలు లేవని మంత్రి విమర్శించారు. భవిష్యత్తులో 150 పడకల ఆసుపత్రి ఏర్పాటు అనంతరం



నర్సింగ్ కళాశాల కూడా స్థాపించేందుకు సంబంధిత అధికారులతో చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ అందిస్తూ వ్యవసాయదారులను ఆదుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సెట్విన్ ఎండీ వేణుగోపాల్ రావు మాట్లాడుతూ? రాష్ట్రంలో ప్రస్తుతం 23 సెట్విన్ శిక్షణ కేంద్రాలు ఉన్నాయని, మక్తల్‌లో ఇది 31వ కేంద్రం అని తెలిపారు. త్వరలో ప్రతి నియోజకవర్గంలో సెట్విన్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అగ్రికల్చర్ అధికారి జాన్ సుధాకర్, తహసీల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్, డీఆర్‌డీఏ అధికారి మొగల్న్ను, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, కోళ వెంకటేష్, కట్టా సురేష్, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డల జోలికొస్తే.. కఠిన చర్యలు

**మహిళలకు 'షీ టీమ్స్' అండ**

**సీపీ సజ్జనార్ హెచ్చరిక**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** నమ్మి స్నేహం చేశారు. ఆ చనువుతో కొన్ని వ్యక్తిగత ఫొటోలు పంచుకున్నారు. అదే ఇప్పుడు ఆమె మెడకు ఉచ్చులా మారింది. 'డబ్బులిస్తావా..? ఆ ఫొటోలను సోషల్ మీడియాలో పెట్టమంటావా?' అంటూ నిత్యం వేధింపులు. చావలేక.. బతకలేక నరకయాతన అనుభవించిన ఆ యువతి చివరకు 'షీ టీమ్స్'ను ఆశ్రయించి విముక్తి పొందారు. మరొకరు.. రోజూ ఆఫీస్‌కు వెళ్తుంటే చాలు, నీడలా వెంటపడటం.. ప్రేమించకపోతే చంపేస్తానంటూ బెదిరింపులు. ఫోన్ బ్లాక్ చేసినా కొత్త నంబర్లతో బూతులు తిడుతూ పైశాచిక ఆనందం. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ మహిళకు 'షీ టీమ్స్' అండగా నిలిచింది. ఇవి కేవలం ఉదాహరణలు మాత్రమే కాదు.. హైదరాబాద్ నగరంలో ఎంతోమంది మహిళలు అనుభవించిన మూగవేదనకు ప్రతిరూపాలు. నగరంలో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ, వేధింపులకు పాల్పడే ఆకతాయిల ఆటకట్టించడంలో హైదరాబాద్ షీ టీమ్స్ మరోసారి తమ సమర్థతను చాటుకున్నాయి. ఏడాదిలో మొత్తం 1149 ఫిర్యాదులు అందగా, వాటన్నింటినీ షీటీమ్స్ అత్యంత బాధ్యతాయుతంగా పరిష్కరించాయి.

ఈ ఏడాది నమోదైన కేసులను విశ్లేషిస్తే.. అత్యధికంగా 366 మంది బాధితులు 'బ్లాక్‌మెయిలింగ్'



సమస్యతోనే షీ టీమ్స్‌ను ఆశ్రయించినట్లు అధికారులు తెలిపారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయమై, తీయని మాటలతో నమ్మించి చనువు పెంచుకోవడం.. ఆపై వీడియో కాల్స్, వ్యక్తిగత ఫోటోల ద్వారా ఉచ్చు బిగించడం పరిపాటిగా మారింది. వీడియో కాల్ మాట్లాడుతున్నప్పుడు స్క్రీన్ రికార్డింగ్ చేయడం, పంపిన ఫోటోలను సేవ్ చేసుకుని డబ్బుల కోసం వేధిస్తున్నారు. మరికొన్ని కేసుల్లో.. ప్రేమ విఫలమైన తర్వాత, పాత ఫోటోలను అడ్డం పెట్టుకుని మాజీ ప్రేమికులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. 'నాతో మాట్లాడకపోతే, వేరే పెళ్లి చేసుకుంటే.. మన పాత ఫోటోలు నీ కాబోయే భర్తకు పంపిస్తా' అంటూ వేధిస్తున్న 366 కేసుల్లో షీ టీమ్స్ బాధితులకు అండగా నిలిచింది.

కొందరు ప్రబుద్ధులు స్మార్ట్ ఫోన్లు, సోషల్ మీడియా యాప్స్ చాటున దాక్కుని మహిళలను వేధిస్తున్నారు. అర్ధరాత్రి వేళల్లో నిద్ర పోనివ్వకుండా చేయడం, కొత్త నంబర్లు, ఇంటర్నెట్ కాల్స్ ద్వారా అసభ్యంగా మాట్లాడుతూ పైశాచిక ఆనందం పొందడం వంటి ఘటనలు 121 నమోదయ్యాయి. ఈ తరహా కాల్స్ వల్ల తీవ్ర మానసిక క్షోభ అనుభవించామంటూ 50 మంది మహిళలు ఫిర్యాదు చేయగా, పోలీసులు సాంకేతిక ఆధారాలతో నిందితులను అరెస్ట్ చేశారు. అలాగే, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో నకిలీ ఐడీలు సృష్టించి వేధించడం, వాట్సాప్ ద్వారా అసభ్యకరమైన కంటెంట్ పంపడం వంటి 82 కేసులను పోలీసులు పరిష్కరించారు.

**ప్రేమ పేరుతో వల.. పెళ్లి అనగానే జలక్**

ఈ ఏడాది అత్యంత ఆందోళన కలిగించే విషయం.. ప్రేమ, పెళ్లి పేరుతో జరిగిన మోసాలు. 'నిన్ను పెళ్లి చేసుకుంటా' అని నమ్మించి శారీరకంగా లోబరుచుకోవడం, ఆర్థికంగా వాడుకోవడం, తీరా పెళ్లి ప్రస్తావన రాగానే ముఖం చాటేయడం వంటి 98 ఫిర్యాదులు అందాయని అధికారులు వెల్లడించారు. ఇలాంటి కేసుల్లో బాధితులు తీవ్ర డిప్రెషన్‌లోకి వెళ్తున్నారు. షీ టీమ్స్ వీరికి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు, మోసగాళ్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయించింది.

## భూ భారతితో సమస్యలకు చెక్

(మొదటి పేజీ తరువాయి)

చూపించామన్నారు. రేపు, ఎల్లుండి రాష్ట్రవ్యాప్తంగా మిలిగిన అన్ని జిల్లాల్లో సెకండ్ ఫేజ్ కింద క్వాలిఫై అయిన సర్వేయర్లకు నియామక పత్రాలు అందజేస్తామన్నారు. సర్వేయర్లందరికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన రోవర్స్ ను అందిస్తామన్నారు. మొదటి విడత కింద ఇప్పటికే 600 పీసులను కొనుగోలు చేశామని వీటిని ఇప్పటికే కొన్ని జిల్లాలకు పంపిణీ చేశామని మిగిలిన జిల్లాలకు అతి త్వరలోనే పంపిణీ చేస్తామన్నారు. ల్యాండ్ సర్వే కోసం ఇప్పటి వరకు ఉపయోగిస్తు విధానానికి ఫుల్ స్టాప్ పెట్టి రోవర్స్ విధానం తీసుకువస్తామన్నారు.

## తెలుగోళ్ళ ప్రతిభకు 'పద్మ' అవార్డులు

(మొదటి పేజీ తరువాయి)

ఎంపికైన ప్రముఖులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు నోరి దత్తాత్రేయుడుకి పద్మ భూషణ్, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం నుంచి గడ్డమణుగు చంద్రమౌళి, కృష్ణమూర్తి బాల సుబ్రహ్మణ్యన్, కుమారస్వామి తంగరాజ్, వైద్య రంగంలో గూడూరు వెంకట్ రావు, పాల్కొండ విజయానంద్ రెడ్డి, పశుసంవర్థక రంగంలో మామిడి రామా రెడ్డి, విద్యా-సాహిత్య రంగాల నుండి మామిడాల జగదీశ్ కుమార్, వెంపటి శశి శేఖర్, వెంపటి కుటుంబ శాస్త్రి, కళా రంగం నుంచి దీపికా రెడ్డి, మురళీ మోహన్, రాజేంద్ర ప్రసాద్, గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్‌లకు పద్మశ్రీ పురస్కారాలు దక్కడం హర్షించదగ్గ విషయం. ఇది తెలుగువారికి గర్వకారణమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## కృష్ణమ్మ ఒడిలో ఒదిగిన సోమశిల

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా సోమశిల తీరం నుంచి కృష్ణా నది పై లాంచీ లో బొల్లారం వాచ్ టవర్ వరకు, (ఎకో పార్కు) మంత్రి విహారించారు. అక్కడి ప్రకృతి అందాలను, అటవీ, పర్యాటక శాఖ కల్పిస్తున్న మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. సోమశిల - శ్రీశైలం జలాశయం బ్యాక్ వాటర్స్ లో ప్రకృతి అందాలు పర్యాటక ప్రేమికుల్ని సరికొత్త అనుభూతిని కలిగిస్తాయని పేర్కొన్నారు. ఇక్కడి ఎకో పార్క్ (వాచ్ టవర్) వ్యూ పాయింట్ వద్ద ప్రకృతి దృశ్యాలు పర్యాటకులను కట్టిపడేస్తాయని, ముఖ్యంగా ఎకో పార్కు పరిసరాల్లోకి అప్పుడప్పుడు పులులు వంటి వన్యప్రాణులు రావడం ఇక్కడి పర్యాటకానికి మరింత ఆకర్షణను తెస్తుందని మంత్రి వివరించారు. తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ప్రాంత ప్రజలతో పాటు, దేశ విదేశీ పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించేలా సోమశిలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. సోమశిల సౌందర్యం.. పర్యాటక విహారానికి మణిహారం

సోమశిల ప్రాంతం కేవలం విహార కేంద్రంగానే కాకుండా 15 శివాలయాల సముదాయంతో ఆధ్యాత్మిక క్షేత్రంగానూ అలరారుతోందని ఆయన గుర్తు చేశారు. పర్యాటకుల సౌకర్యార్థం తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (టీజీటీడీసీ) సోమశిల నుంచి శ్రీశైలం వరకు ఐదు గంటల పాటు సాగే ప్రత్యేక బోటింగ్ సేవలను అందిస్తోందని, ఈ ప్రయాణంలో నదీ తీర అందాలను చూస్తూ సాగే ప్రయాణం మధురానుభూతిని కలిగిస్తుందని మంత్రి చెప్పారు. ఈ ప్రాంతంలో ఉన్న హరిత - మృగవాణి రిసార్ట్స్ పర్యాటకులు బస చేయడానికి అద్భుతమైన వసతి కల్పిస్తున్నాయని, సమీపంలోని మల్లెల తీర్థం, పాలధార, పంచదార వంటి జలపాతాలు పర్యాటకులకు కనువిందు చేస్తాయని చెప్పారు. రాష్ట్రంలోని పర్యాటక సంపదను ప్రపంచానికి పరిచయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. తెలంగాణలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పర్యాటకంగా ప్రాచుర్యం పొందుతున్నట్లుగానే పాలమూర్ -రంగారెడ్డి ప్రాజెక్టు ను సైతం తీర్చిదిద్దనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణా రావు వెల్లడించారు. మంత్రి వెంట జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ చంద్రశేఖర్,స్థానిక రెంజర్ మ ద్దుమ్ తదితరులున్నారు.

## యజమాని నిర్లక్ష్యం ఐదుగురు అగ్నికి ఆహుతి

(మొదటి పేజీ తరువాయి)

రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని, ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. నిన్న నాంపల్లి స్టేషన్ రోడ్డులోని బచ్చా క్యాజిల్ ఫర్నిచర్ మాల్‌లో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ప్రకటించిన నష్టపరిహారాన్ని తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనకు మంత్రి పొంగులేటి ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, అగ్నిమాపక భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ప్రాథమిక విచారణలో షాపు యజమాని నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తేలిందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని, ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## సింగరేణి స్కామ్ ఆద్యుడు రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం జరిగిన పార్టీ కార్యకర్తల భారీ సమావేశంలో విజయ్ ఈ గుర్తును ప్రకటించారు. వేదికపై స్వయంగా విజిల్ వేసి, రాబోయే ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత డీఎంకే పాలనను 'దుష్ట శక్తి' అని, గత ఏఐఏడీఎంకే ప్రభుత్వాన్ని 'అవినీతి శక్తి' అని అభివర్ణించారు. "ఈ దుష్ట శక్తి గానీ, ఆ అవినీతి శక్తి గానీ తమిళనాడును పాలించడానికి వీల్లేదు. దానిని ఎదుర్కొనే ధైర్యం టీవీకేకు మాత్రమే ఉంది" అని స్పష్టం చేశారు.

రెండు ద్రావిడ పార్టీలు బీజేపీకి లొంగిపోయాయని విజయ్ ఆరోపించారు. ఏఐఏడీఎంకే బహిరంగంగా లొంగిపోతే, డీఎంకే పరోక్షంగా లొంగిపోయిందని విమర్శించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన

# ఫణిగిరి గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి

**మృతుని నివాసానికి వెళ్లి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ పార్టీ నేతలు**

**కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో ప్రభాకర్ చారి కుటుంబాన్ని పరామర్శ**

**గ్రామ సర్పంచ్ రూ.5000/-నగదు ఒక క్వింట బియ్యం అందజేత**

**ప్రజల మధ్యే ఉండాలన్న ప్రజాస్వామ్య విలువలకు నిదర్శనంగా నిలిచిన సహాయం**

**ప్రజల జీవితాలతో ముడిపడి ఉండాలన్న రాజకీయ సంస్కృతికి బలం**

**కష్ట సమయంలో రాజకీయాలు కాదు మానవత్వమే ముందుండాలన్న సందేశం**



నాగారం అక్షిత న్యూస్: -

మండల పరిధిలోని కనిగిరి గ్రామానికి చెందిన శివకోటి ప్రభాకర్ చారి శుక్రవారం అనారోగ్య కారణాలతో మృతి చెందడం గ్రామ ప్రజల హృదయాలను కలచివేసింది. కుటుంబానికి అండగా, ఆధారంగా నిలిచిన వ్యక్తి ఒక్కసారిగా దూరం అవడంతో ఆ కుటుంబం మాత్రమే కాకుండా మొత్తం గ్రామమే శోకసముద్రంలో మునిగిపోయింది. నిరాడంబర జీవనం గడుపుతూ గ్రామస్తులతో ఆత్మీయంగా మెలిగిన ప్రభాకర్ చారి అకాల మరణం ఫణిగిరి గ్రామానికి తీరని లోటుగా మారిందని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయన మృతి వార్త వ్యాపించిన క్షణం నుంచి గ్రామంలో విషాదం నెలకొనగా, ప్రతి ఇంట కన్నీటి చుక్కలు కనిపించాయి. ఈ విషాద సమయంలో రాజకీయాలకు అతీతంగా మానవీయకోణంతో స్పందించాల్సిన అవసరం ఎంతగానో ఉందన్న భావన గ్రామ ప్రజలను స్పష్టంగా వ్యక్తం అయింది. ఈ నేపథ్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం స్పందించిన తీరు గ్రామ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా ప్రభాకర్ చారి నివాసానికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించి, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని మనోధైర్యం నింపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి మాట్లాడుతూ ప్రభాకర్ చారి మృతి వ్యక్తిగతంగా తీవ్రంగా కలిసి వేసిందని, ఆయన కుటుంబం ఎదుర్కొంటున్న బాధను మాటల్లో చెప్పలేమని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం మాటలతో పరిమితం కాకుండా, మృతుని కుటుంబానికి తక్షణసాయంగా తన వ్యక్తిగతంగా రూ.5000/-నగదు మరియు ఒక క్వింటా బియ్యాన్ని అందజేశారు.. ఈ చర్య కష్టకాలంలో ప్రజాప్రతినిధులు ప్రజల మధ్యే ఉండాలన్న ప్రజాస్వామ్య విలువలకు ప్రత్యేకంగా నిలిచిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. రాజకీయాలు ఎన్నికల సమయానికే పరిమితం కాకుండా ప్రజల జీవితాలతో ముడిపడి ఉండాలన్న సందేశాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం స్పష్టంగా ఇచ్చిందని విశ్లేషకులు పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధులు కష్ట సమయంలో చూపే స్పందనే ప్రజల విశ్వాసాన్ని గెలిపిస్తుందన్న రాజకీయ సత్యాన్ని రుజువు చేసిందని పలువురు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చేపట్టిన ఈ సంతాప కార్యక్రమం గ్రామంలో మానవీయ రాజకీయాలకు నిదర్శనంగా నిలిచిందని, ప్రజలతో మమేకమై వారి బాధలను పంచుకునే రాజకీయ సంస్కృతి మరింత బలపడాల్సిన అవసరం ఉందని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వల్లాల భాను ప్రకాష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగంటి నరసింహారెడ్డి, ఎండోమెంట్ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, విశాఖ విద్యాసాగర్ రెడ్డి, విశాఖ వెంకట్ రెడ్డి, బత్తుల కరుణాకర్, జంపాల రవీందర్, రావుల సత్తయ్య, కల్లెట్లపెల్లి రమేష్, జంపాల జనార్ధన్, జూలూరి జనార్ధన్, జంపాల జయరాములు, వెంకటాచారి, గూడ నాగరాజు, వార్డు మెంబర్లు బాబురావు, ఉష, లలిత, ఆర్. మహేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ హనుమంత రావుకి రాష్ట్రస్థాయి ఉత్తమ ఎన్నికల అధికారి పురస్కారం

**బెస్ట్ ఎలక్టరల్ ప్రాక్టీస్ విభాగంలో అవార్డు**

**రాష్ట్రస్థాయిలో జిల్లాకి ఉత్తమ పురస్కారం**

భువనగిరి /అక్షిత న్యూస్:




గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఉత్తమ ఎన్నికల అధికారి అవార్డును అనుకున్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని 2025 సంవత్సరానికి గాను ఎన్నికల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన అధికారుల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి శనివారం ప్రకటించారు. ఆదివారం రోజు గంటలకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన రాష్ట్రస్థాయి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడం పట్ల జిల్లా అధికారులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించిన ఎన్నికల అధికారులు,సిబ్బంది,ఎన్నికల నిర్వహణ లో భాగస్వామ్యం అయిన ప్రతీ ఒక్క అధికారికి కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.సమిష్టి కృషి వల్లనే మన జిల్లా కి ఈ అవార్డు దక్కిందని తెలిపారు.

## ఆర్యన్ కిడ్స్ వరల్డ్‌ను ప్రారంభించిన సర్పంచ్ వెంకట్ పాపిరెడ్డి

వలిగొండ/అక్షిత న్యూస్:



వలిగొండ పట్టణ కేంద్రంలో సుంకిశాల రోడ్డులో ఆర్యన్ కిడ్స్ వరల్డ్ ను ఆదివారం వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంలో మొట్టమొదటిసారిగా ఏర్పాటుచేసిన కిడ్స్ వరల్డ్ ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్పంచ్ ఎండి సాలేహా సలీం, వంగాల అశోక్, కొండూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బొల్లం తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలి.

**బొల్లం వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం...**

**టిడిపి పట్టణ అధ్యక్షుడు జనపనేని కృష్ణ.....**

కోదాడ అక్షిత ప్రతినిధి



మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బొల్లం మల్లయ్య యాదవ్ తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షులు జనపనేని కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో టిడిపి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. సభ్య సమాజం తలదించుకునేలా మల్లయ్య యాదవ్ తన స్థాయిని మరిచి విమర్శించారని గతంలో ఏనాడు కూడా ఇటువంటి వ్యాఖ్యలను వినలేదన్నారు. రాజకీయ నాయకుడు అంటే విలువ లతో కూడిన మాటలు మాట్లాడాలే కానీ వ్యక్తిగతంగా దూషణలు చేయడం సరికాదన్నారు. బొల్లం చేసిన వ్యాఖ్యలు తనకు ఎంతో బాధ కలిగించాయన్నారు. తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేమూరి నాగేశ్వరరావు, పుల్లూరి శ్రీనివాసరావు, వేమూరి సురేష్, మీసాల భగత్, ఏర్పుల పాపారావు, పాషా, బ్రహ్మయ్య, అమర గాని కృష్ణ, గూడేపు చిరంజీవి, లింగయ్య, రాజేష్, సోమయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు..

## వరంగల్‌లో దళిత కార్యకర్తపై రాజకీయ కక్షసాధింపు

**బాధితుడికి అండగా నిలిచిన కేటీఆర్**

హనుమకొండ, అక్షిత ప్రతినిధి:



వరంగల్ నగరానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ 29వ డివిజన్ అధ్యక్షుడు, దళిత సామాజికవర్గానికి చెందిన కొడకండ్ల సదాంత్పై అధికార పక్షం కక్షపూరితంగా వ్యవహరించడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం నాడు హైదరాబాద్ నందినగర్ నివాసంలో బాధితుడు సదాంత్, రాజ్యసభ్య సభ్యులు వద్దిరాజ్ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, దోమ రమేష్‌లతో కలిసి కేటీఆర్ ని కలవగా, స్థానిక కాంగ్రెస్ నాయకత్వం, మున్సిపల్ అధికారులు కలిసి తనను ఎలా ఇబ్బందులకు గురిచేస్తున్నారో వివరించారు.వరంగల్ భద్రకాళి ఆలయం సమీపంలోని ఒక ప్రైవేట్ స్థలంలో తాను నివాసం ఉంటూ, వ్యాపారం కోసం నిర్మించుకున్న షెడ్డును ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అధికారులు ధ్వంసం చేశారని సదానందం ఆవేదన వ్యక్తం చేశారు. తాను క్రమం తప్పకుండా కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నానని, ట్రేడ్ లైసెన్స్ మరియు లీజ్ అగ్రిమెంట్ వంటి అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ, తెల్లవారుజామున 5:30 గంటలకే మూడు జెసిబిలతో వచ్చి అక్రమంగా కూల్చివేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో యాక్టివ్‌గా ఉంటున్నందునే స్థానిక ఎమ్మెల్యే, మేయర్ ఒత్తిడితో అధికారులు ఈ దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆయన కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఘటనపై స్పందించిన కేటీఆర్ ,ఒక దళిత బిడ్డను లక్ష్యంగా చేసుకుని, ప్రభుత్వ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని వేధింపులకు గురిచేయడం అన్యాయమని, ఈ విషయంలో బాధితుడి హక్కులను కాపాడానికి పోరాడుతాం అని తెలిపారు. పార్టీ కార్యకర్తగా సదాంత్ కు బీఆర్ఎస్ పూర్తి అండగా ఉంటుందని, అధికారుల తీరుపై చట్టపరంగా పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# గ్రామాల అభివృద్ధికి దిశా నిర్దేశం చేసే శక్తి పత్రికలదే

**ఎంపీడీవో చేతుల మీదుగా అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ**

**ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో పత్రికల పాత్ర అనిర్వచనీయం**

**ప్రజలకు ప్రభుత్వానికి మధ్య బలమైన వారధిగా పత్రికలు**

**పత్రికల ద్వారా ప్రజలకు అవగాహన పెరిగితేనే అభివృద్ధి వేగవంతం**

**ప్రజల గొంతుకగా నిలుస్తున్న అక్షిత పత్రికకు అభినందనీయం**

**గ్రామీణ సమస్యలను ప్రభుత్వ యంత్రాంగానికి నేరుగా చేరవేస్తున్న పత్రికలు**

**ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంచుతున్న అక్షిత**

**గ్రామాల గొంతుకగా పెరుగుతున్న అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక**

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ. భీంసింగ్.**



నాగారం అక్షిత న్యూస్ :-

గ్రామాల అభివృద్ధికి దిశా నిర్దేశం చేసే శక్తి పత్రికలే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ. భీంసింగ్.మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను స్థానిక ఎంపీడీవో ఎ. భీంసింగ్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విశ్లేషణాత్మకంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో పత్రికల పాత్ర అనిర్వచనీయమైనదని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి విషయంలో పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ప్రజా సమస్యలను పరిష్కరించే వారధిగా పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు. ప్రజల దైనందిన జీవితానికి సంబంధించిన సమస్యలు, అవసరాలు, ఆకాంక్షలను ప్రభుత్వ యంత్రాంగానికి నేరుగా చేరవేయ డంలో పత్రికలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. అదే సమయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల వరకు సకాలంలో చేరేందుకు పత్రికలే ప్రధాన మాధ్యమంగా నిలుస్తున్నాయని తెలిపారు. యంత్రాంగంతోనే సాధ్యం కాదని, ప్రజల భాగస్వామ్యం, అవగాహన అత్యంత అవసరమని ఎంపీడీవో ఎ. భీంసింగ్ వివరించారు. ఈ అవగాహన కల్పించడంలో పత్రికలు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, గ్రామస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, లోపాలు, పరిష్కార మార్గాలను పత్రికలు నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకొచ్చినప్పుడే పాలన మరింత పారదర్శకంగా మారుతు ందని ఆయన అబిప్రాయపడ్డారు. ప్రజల గొంతుకగా నిలుస్తూ, సమాజంలో సానుకూల మార్పులకు పత్రికలు దోహదపడుతున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి నిజమైన బలం అని అన్నారు. అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక ప్రజా ప్రయోజనాలను కేంద్రంగా చేసుకొని, గ్రామీణ ప్రాంతాల సమస్యలను ప్రాధాన్యతతో ప్రచురిస్తూ, ప్రజలకు ఉపయోగపడే సమాచారం అందిస్తోందని ఎంపీడీవో ప్రశంసించారు. రైతులు, మహిళలు, యువత, నిరుపేద వర్గాలకు సంబంధించిన అంశాలను సమగ్రంగా ప్రతిబింబిస్తూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంలో అక్షిత పత్రిక పాత్ర కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పత్రికలు కేవలం వార్తల ప్రచురణకే పరిమితం కాకుండా, ప్రజల ఆలోచన విధానాన్ని ప్రభావితం చేసే శక్తిగా ఎదిగాయని, సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకొని బాధ్యతాయుతమైన జర్నలిజం కొనసాగినప్పుడే అభివృద్ధి వేగవంతం అవుతుం దని ఎంపీడీవో అన్నారు. ప్రజల కూడా పత్రికల్లో వచ్చే సమాచారాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వ కార్యాల యాల్లో భాగస్వాములై గ్రామాల అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపురం గ్రామ సర్పంచ్ గుగులోతు రవీందర్ నాయక్, లక్ష్మాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. గోపి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు మరియు ప్రస్తుత వార్డు మెంబర్ మల్లెపాక వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు మల్లెపా క యాకయ్య, జలగం అనిల్, జాటోత్ రాజు, గుగులోత్ నవీన్, ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ మల్లీశ్వర్, కంప్యూ టర్ ఆపరేటర్ సురేష్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఓ సెక్యులర్ పార్టీ...

**ఏఐసిసి సభ్యులు రానీరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి....**

సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :



కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన నాటి నుండి ముస్లింల సంక్షేమాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తోందని ఏఐసిసి సభ్యులు రానీరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఓ సెక్యూలర్ పార్టీ అని,మన పార్టీ మైనారిటీలకు పెద్దపీట వేస్తోందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృధిని ప్రజలు చూస్తు న్నారని,ఈ అభివృద్ధినే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అంతేగాక మైనారిలంతా ఏకతాటిపై ఉండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా 34 వ వార్డులోని మాజీ కౌన్సిలర్ యూసఫ్ తో పాటు సుమారు 50 మంది కార్యకర్తలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ ల సమక్షంలో పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ ఆధ్వర్యంలో చేరగా సర్వోత్తమ్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌస్,సాజిద్ నీడ్స్,ఖాజా యూసుఫుద్దీన్, ఖమ్రుద్దీన్,ఇమానుద్దీన్, శంసోద్దిన్,ఇమ్రాన్,అంతయ్య, అబ్దుల్లా,అహ్మద్,బాబర్,మీరా సాహెబ్ తదితరులు ఉన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం





వలిగొండ/అక్షిత న్యూస్:

ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.వలిగొండ మండలం మాందాపురం గ్రామంలో ఎన్ ఆర్ ఈ జిఎస్ నిధుల కింద20 లక్షల రూపాయల వ్యయం, డిఎంఎఫ్ నిధుల కింద ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని బుధవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి రెడ్డి గ్రామ సర్పంచ్ దంతూరు యాదమ్మ ఆంజనేయులు తో కలిసి ప్రారంభించారు. అనంతరం మండలంలోని మొత్తం 14 గ్రామాలలో పాటుగా వలిగొండ, మాందాపురం లో నిర్మించనున్న మహిళా సంఘం భవనాలకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు .అలాగే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ భవనానికి స్థలం విరాళంగా ఇచ్చిన సోలిపురం చెన్న కృష్ణారెడ్డి, సోలిపురం ఉపేందర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, మాజీ జడ్పిటిసి కుసంగి రాములు, మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి, బెలిదే నాగేశ్వర్ ఉలిపే మల్లేశం, పాలకూర్ల వెంకటేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థ

**సభ్యత్వ స్వీకరణ అవగాహన సమావేశం**




రామన్నపేట/ మేజర్ న్యూస్:

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో రైతులకు సభ్యత్వ నమోదు కార్యక్రమం అవగాహన సదస్సు గ్రామపంచాయతీ ఆవరణంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ, సింగిల్ విండో కార్యాలయంలో సభ్యత్వం ఉన్న ప్రతి రైతు తిరిగి మల్లీ సభ్యత్వం తీసుకోవాలని తద్వారా ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలు వర్తిస్తాయని మనం చెల్లించిన సభ్యత్వానికి తిరిగి మరల రెండింతలుగా ప్రభుత్వం చెల్లిస్తుందని ప్రతి రైతు సభ్యత్వం తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే రైతు లకు సంబంధించిన అభివృద్ధి పథకాలను అందుకోవాలని పలు అంశాలు తెలియజేశారు, అనంతరం సీఈఓ జంగారెడ్డి మాట్లాడుతూ సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరు మరణ సభ్యత్వం తీసుకోవాలని పలు అంశాలు తెలియజేశారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మొదటగా తాను సభ్యత్వం తీసుకొని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సిబ్బంది రాములు, రైతులు అంతటి మల్లేశం గౌడ్, ఇప్ప పాండురంగారెడ్డి ,కట్ట దశావతారెడ్డి, కదారి పాపయ్య, నేరటి రమేష్, బైకానీమహేష్, గోగు మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మియాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం..

**విద్యార్థినులకి రామప్రభు చే శానిటైజర్ కిట్లు పంపిణీ..**



మియాపూర్ అక్షిత ప్రతినిధి..

మియాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల, మక్త మహబూబ్ పేట్ పాఠశాల లో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా సంఘ సేవకులు, ప్రజా నాయకులు రామప్రభు చే విద్యార్థినులకు శానిటైజర్ కిట్లు పంపిణీ చేశారు. నేటి బాలికలే రేపటి మహిళలు సృష్టి కీ జీవం పోసే మాతృ మూర్తులు, వారిని భూమి కి ఉన్న సహనం తో పోల్చిన , ఆకాశంలో సగం అన్న అతిశయోక్తి కాదు అలాంటి బాలికలు వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుని శారీరకంగా, మానసికంగా బలంగా ఉండి అన్నీ రంగాలలో రాణించాలని, మహిళలు సంకల్పిస్తే సాధించలేనిది ఏది లేదు అంటూ నిరూపించాలని రామప్రభు అన్నారు. బాలికలందరికీ అంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో పురుషోత్తంయాదవ్ ,రాచమల్ల నాగేశ్వర్ గౌడ్,నిమ్మల రామకృష్ణ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, రాజశేఖర్, గిరి, గంగాధర్, భాగ్యమ్మ, జ్యోతి, లతా, స్వరూప, ఎడ్ల కల్పన లతో పాటు పాఠశాలల ప్రిన్సిపాల్ లు వసుంధర, శ్రీకాంత్, భాగ్య ,రేఖ, రాజుయాదవ్, అట్టేపల్లి లక్ష్మీనారాయణ ట్రస్ట్ , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# సంపాదకీయం...

పారదర్శకతకు పాతర. అంతా పర్సంటేజీల పర్వం.తెలంగాణలో ప్రస్తుతం సాగుతున్నది ప్రజాపాలన కాదు.. 'పర్సంటేజీల పాలన'. తెలంగాణ రాష్ట్రం ప్రజల ఆస్తి. వేలాది మంది కార్మికులు రక్తం చిందించిన సింగరేణిని రేవంత్‌రెడ్డి సర్కార్ ఒక 'కమిషన్ల అడ్డా'గా మార్చేసింది. సింగరేణిలో జరుగుతున్న దోపిడీని చూస్తుంటే.. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కాదు, ఒక 'డైవర్షన్ అండ్ డెమోలిషన్ ఏజెన్సీ'కి సీఈవోగా పనిచేస్తున్నారనే అనుమానం కలుగుతున్నది.

సింగరేణి చరిత్రలో, చివరకు కోల్ ఇండియాలో కూడా లేని 'సైట్ విజిట్ సర్టిఫికెట్" అనే సరికొత్త దందాను రేవంత్ సర్కార్ 2024లో తెరపైకి తెచ్చింది. ఎందుకు? ఆన్‌లైన్ టెండర్లు వేసే ధైర్యం ఎవరికీ లేకుండా చేయడానికి! టెండర్ వేసే కాంట్రాక్టర్ సైట్ విజిట్ చేయాలని నిబంధన పెట్టి.. అక్కడికి వచ్చిన వారిని తన 'బంధువుల ముఠా'తో బెదిరించి, భయపెట్టి పంపించేస్తున్నారు. ఆఖరికి ఆ సర్టిఫికెట్ ఇచ్చేది ఎవరికి? ముఖ్యమంత్రి బావమరిదికి, ఆయన సన్నిహితులకు మాత్రమే! ఇది పారదర్శకత కాదు.. పచ్చి దౌర్జన్యం. బీఆర్ఎస్ హయాంలో పోటీతత్వంతో మైనస్ 7 నుంచి 20 శాతం వరకు కేటాయించిన టెండర్లను రద్దు చేసి.. ఇప్పుడు తన అనుయాయులకు ప్లస్ 7 నుంచి 20 శాతం వరకు కట్టబెడుతున్నారు. అంటే..సంస్థకు రావాల్సిన వేల కోట్ల లాభం.. ఇప్పుడు రేవంత్ అండ్ కో జేబుల్లోకి వెళ్తున్నది. నైనీ బ్లాక్ విషయంలో వాటాల పంచాయితీలో తేడాలొచ్చి ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, మరో మంత్రి వీధికెక్కి కొట్టుకోవడం ఈ దౌర్భాగ్య పాలనకు పరాకాష్ట.

**డీజిల్ దందా కమిషన్లకై సంస్థకు కన్నం!**

గతంలో ఐవోసీఎల్ లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థల నుంచి నేరుగా డీజిల్ సరఫరా అయ్యేది. కానీ, ఇప్పుడు ఆ విధానాన్ని రద్దు చేసి కాంట్రాక్టర్లకు అప్పగించారు. దీని వెనుక ఉన్నది మరెవరో కాదు.. ముఖ్యమంత్రి సన్నిహితులు. కేవలం తమ కమిషన్ల కోసం సంస్థకు 100 శాతం నష్టం వచ్చే నిర్ణయం తీసుకోవడం అంటే.. సింగరేణిని నిలువునా

*పారదర్శకతకు పాతర. అంతా పర్సంటేజీల పర్వం.తెలంగాణలో ప్రస్తుతం సాగుతున్నది ప్రజాపాలన కాదు.. 'పర్సంటేజీల పాలన'. తెలంగాణ రాష్ట్రం ప్రజల ఆస్తి. వేలాది మంది కార్మికులు రక్తం చిందించిన సింగరేణిని రేవంత్‌రెడ్డి సర్కార్ ఒక 'కమిషన్ల అడ్డా'గా మార్చేసింది. సింగరేణిలో జరుగుతున్న దోపిడీని చూస్తుంటే.. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కాదు, ఒక 'డైవర్షన్ అండ్ డెమోలిషన్ ఏజెన్సీ'కి సీఈవోగా పనిచేస్తున్నారనే అనుమానం కలుగుతున్నది. సింగరేణి చరిత్రలో, చివరకు కోల్ ఇండియాలో కూడా లేని 'సైట్ విజిట్ సర్టిఫికెట్" అనే సరికొత్త దందాను రేవంత్ సర్కార్ 2024లో తెరపైకి తెచ్చింది. ఎందుకు? ఆన్‌లైన్ టెండర్లు వేసే ధైర్యం ఎవరికీ లేకుండా చేయడానికి! టెండర్ వేసే కాంట్రాక్టర్ సైట్ విజిట్ చేయాలని నిబంధన పెట్టి.. అక్కడికి వచ్చిన వారిని తన 'బంధువుల ముఠా'తో బెదిరించి, భయపెట్టి పంపించేస్తున్నారు. ఆఖరికి ఆ సర్టిఫికెట్ ఇచ్చేది ఎవరికి? ముఖ్యమంత్రి బావమరిదికి, ఆయన సన్నిహితులకు మాత్రమే! ఇది పారదర్శకత కాదు.. పచ్చి దౌర్జన్యం. బీఆర్ఎస్ హయాంలో పోటీతత్వంతో మైనస్ 7 నుంచి 20 శాతం వరకు కేటాయించిన టెండర్లను రద్దు చేసి.. ఇప్పుడు తన అనుయాయులకు ప్లస్ 7 నుంచి 20 శాతం వరకు కట్టబెడుతున్నారు. అంటే..సంస్థకు రావాల్సిన వేల కోట్ల లాభం.. ఇప్పుడు రేవంత్ అండ్ కో జేబుల్లోకి వెళ్తున్నది. నైనీ బ్లాక్ విషయంలో వాటాల పంచాయితీలో తేడాలొచ్చి ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, మరో మంత్రి వీధికెక్కి కొట్టుకోవడం ఈ దౌర్భాగ్య పాలనకు పరాకాష్ట.*

## పారదర్శకత కాదు.. పర్సంటేజీల పర్వం



ముంచడమే! మేడారం జాతర పనుల టెండర్లు, ఎక్సైజ్‌శాఖ హోలోగ్రామ్ కాంట్రాక్టులు, సినిమా టికెట్ రేట్ల జీవోలు.. ఇలా ప్రతి దాంట్లోనూ ముఖ్యమంత్రికి, మంత్రులకు మధ్య 'మూటల పంచాయితీ' నడుస్తున్నది. తన సంతకం లేకుండానే జీవోలు వస్తున్నాయని ఒక మంత్రి.. తన శాఖ నుంచి ప్రాజెక్టులను వేరే శాఖకు మార్చుకున్నారని ఇంకో మంత్రి చెప్తున్నారంటే ఇక్కడ పాలన కన్నా వాటాల పంపకాలే ముఖ్యం అన్నమాట!

పోలీసుల తీరు చూస్తుంటే జాలేస్తున్నది. ప్రశ్నిస్తున్న జర్నలిస్టులను, అడ్డొస్తున్న ఐఏఎస్ అధికారులను బలిపశువులను చేస్తున్నారు. డీజీపీ.. మీ రూల్ బుక్ ఇప్పుడు ఎక్కడ ఉన్నది? సీఎం సన్నిహితుడు రోహిన్‌రెడ్డి ఒక పారిశ్రామికవేత్తను గన్‌తో బెదిరించి పైసలు వసూలు చేశారని స్వయంగా ఒక మంత్రి కూతురు చెప్తే మీ నిఘా వ్యవస్థ ఎందుకు నిద్రపోతున్నది? జర్నలిస్టుల మీద చూపించే ప్రతాపం.. ఈ 'దండుపాళ్యం ముఠా' మీద ఎందుకు చూపించడం లేదు?

రేవంత్‌రెడ్డి.. మీరు విపక్షాలపై కుట్రలు చేసే సమయాన్ని పాలనపై పెడితే బాగుంటుంది. హరీశ్‌రావును నోటీసులతో భయపెట్టాలనుకోవడం.. ఆకాశంపై ఉమ్మి వేయడమే. ఫోన్ ట్యాపింగ్ కేసులో 'పస లేదు' అని సాక్షాత్తూ సుప్రీంకోర్టు తేల్చిచెప్పిన తర్వాత కూడా మళ్లీ అదే పాత రాగాన్ని అందుకోవడం చూస్తుంటే, ఈ ప్రభుత్వానికి దేశ అత్యున్నత న్యాయస్థానం పట్ల ఎంతటి 'గౌరవం' ఉన్నదో తెలుస్తున్నది. సృజన్ రెడ్డి బొగ్గు గనుల కుంభకోణం బయటపడగానే ప్రభుత్వం గజగజ వణికిపోతున్నది. ఆ సెగ నుంచి తప్పించుకోవడానికి, ప్రజల దృష్టిని మళ్లించడానికి హరీశ్‌రావుకు నోటీసులు ఇవ్వడం అనేది ఒక 'చీప్ పొలిటికల్ స్టంట్". తమ స్కామ్‌లు బయటపడ్డ ప్రతిసారీ విపక్ష నేతలకు ఒక నోటీసు పంపడం ఈ ప్రభుత్వానికి రివాజుగా మారింది.

హరీశ్‌రావుపై దాడి చేయడం అంటే, తెలంగాణ ప్రజల ఆశలపై దాడి చేయడమే. అసెంబ్లీలో ప్రభుత్వ పెద్దలు అబద్ధాలు ఆడుతుంటే, హరీశ్‌రావు వాస్తవాలతో ముఖం పగల కొడుతున్నారనే అక్కసుతోనే కాంగ్రెస్ పాలకులు ఈ నోటీసుల నాటకం ఆడుతున్నారు. కాంగ్రెస్ పాలకులు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతకాక, అభివృద్ధిని గాలికి వదిలేసి, కేవలం విపక్ష నేతలపై విచారణలు, నోటీసులతోనే 25 నెలలుగా కాలక్షేపం చేస్తున్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించడంలో విఫలమైన రేవంత్.. హరీశ్‌రావును ఇబ్బంది పెడుతున్నానని భ్రమపడుతూ మానసిక ఆనందం పొందుతున్నారు. కానీ మీ నోటీసులకు భయపడేవారు ఇక్కడ ఎవరూ లేరు. మీరు ఎన్ని కుట్రలు చేసినా, హరీశ్‌రావు ప్రజల గొంతుకగా గర్జిస్తూనే ఉంటారు.

రాజకీయంగా బీఆర్ఎస్‌ను, హరీశ్‌రావును ఎదుర్కోలేకనే 'సిట్'ను అడ్డు పెట్టుకుని దొడ్డిదారిలో యుద్ధం చేస్తున్నారు. చేతగానివాళ్లే అధికారాన్ని అడ్డం పెట్టుకుని పోరాడతారు. ధైర్యం ఉన్నవాళ్లు నైతిక బలంతో ప్రజల్లోకి వస్తారు. నోటీసులతో నోరు నొక్కాలనుకోవడం మీ మీ అక్రమ కేసుల జైలు గోడలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ఆపలేవు. 'మీరు ఎన్ని కుట్రలు చేసినా, సింగరేణిని మీరు మింగాలని చూసినా.. ఈ గడ్డపై ప్రజలు మిమ్మల్ని క్షమించరు'. ఆట మొదలైంది..

## మాజీ ఎమ్మెల్యే బొల్లం వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి..

**బెషరతుగా క్షమాపణ చెప్పాలి**

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు**

**వరప్రసాద్ రెడ్డి భాష బోయిన భాస్కర్**

**కోదాడ అక్షిత ప్రతినిధి**



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు రాజకీయ విజ్ఞతకు విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ కోదాడ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు భాష బోయిన భాస్కర్ మండిపడ్డారు. ఆదివారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంఆయన నివాసంలో సర్పంచులు, నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమే కానీ, వ్యక్తిగత దూషణలకు దిగడం అహంకారానికి నిదర్శనమన్నారు. బొల్లం మల్లయ్య యాదవ్ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థాయి ఎక్కడ బొల్లం స్థాయి ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులపై ఇటువంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం గతంలో ఎన్నడూ చూడలేదు అని ధ్వజమెత్తారు. 60 వేల ఓట్లతో ఓడిపోయిన బుద్ధి రాలేదని తక్షణమే ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో నియోజకవర్గంలో బొల్లంను అడుగడుగునా అడ్డుకుంటామని, ఆయన రాజకీయ పతనానికి ఈ వ్యాఖ్యలే పునాది అవుతాయని ఘాటుగా విమర్శించారు. అభివృద్ధిపై మాట్లాడేందుకు తాము ఎక్కడికైనా సిద్ధమని నువ్వు చేసిన అన్యాయాలు,అక్రమాలపై చర్చించేందుకు గుడిబండకు రా తేల్చుకుందామని సవాల్ విసిరారు. మరోసారి తమ అభిమాన నాయకులపై తప్పుడు కుతలు కుస్తే పొలిమేర దాటిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సర్పంచుల పోరం అధ్యక్షులు కొత్త గురవయ్య, సీనియర్ నాయకులు భాష బోయిన భాస్కర్, సర్పంచులు పాలిక సురేష్, మందుల నాగయ్య, లిక్కీ గురవమ్మ, బాబ్జి, హాజీ, శరభయ్య తదితరులు పాల్గొన్నారు..

## అర్హులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

**జిల్లా కలెక్టర్ కె. హరిత**



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :**

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. అస్పిరేషన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, డిఆర్ డిఓ దత్తారావుతో కలిసి లింగాపూర్, తిర్యాని మండలాల అధికారులతో తెలంగాణ సామాజిక జీవనోపాదుల అమలు తీరు, లబ్ధిదారులకు అందుతున్న సేవలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, జాబ్ కార్డు, రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ తదితర ప్రభుత్వ సేవలను వర్తింప చేసేందుకు అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. బలహీన వర్గాల జీవనోపాధి మెరుగుపడే విధంగా అన్ని శాఖల అధికారులు పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలోని లక్ష్మాపురం గ్రామ సర్పంచ్ పులిపలుపుల సునీత ? వీరస్వామి గౌడ్ దంపతుల కుమార్తె రక్షిణి నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవం ఆదివారం రామన్నపేట మండల కేంద్రంలోని జేపీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, బోగారం సర్పంచ్ కూనూరి సాయికుమార్ గౌడ్, పల్లి వాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొక్క మాధవరెడ్డి, బందెల రాములు, కోయకూరి సత్తయ్య, ఎస్.కె. చాంద్ అమీర్ తదితరులు హాజరై కుటుంబ సభ్యులకు, చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఓటు హక్కు ఆయుధం

**కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :**





ఓటు హక్కు శక్తివంతమైన ఆయుధమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కు వినియోగించుకోవడంలో నిర్లక్ష్యం వహించవద్దని, ప్రతి ఓటరు చైతన్యం కావాలన్నారు. దేశంలో యంగ్ ఇండియన్స్ ను చైతన్యం చేసేందుకు వివిధారకాల ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో జిల్లాలో 80 శాతం ఓటర్లు ఓటు వేశారని, అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్ లో 60 శాతం ఓటర్లు మాత్రమే ఓట్లు వేశారన్నారు.

మహిళా ఓటర్ల శాతం ఎక్కువగా ఉందని, గ్రామీణ ఓటర్లు ఎక్కువగా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని, పట్టణ ఓటర్లు మాత్రం ఓటు వేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఓటు మనకున్న అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రజల అభిప్రాయాలు పాలనలో ప్రతిఫలించే మార్గం ఓటే అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు భాగస్వామి అని కలెక్టర్ స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు పూర్తయిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదై ఎన్నికలలో బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో గ్రామ స్థాయిలోని ప్రతి ఓటరు ను నమోదు చేసి ఎస్ఐఆర్ 74 శాతంపూర్తి చేసినందుకు జాతీయస్థాయిలో అవార్డు రావడం పట్ల ఈఆర్వోలను, బిఎల్ఓలను అభినందించారు .

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 18 సంవత్సరాలు నిండి కొత్తగా ఓటు హక్కును పొందిన 5 గురికి ఓటరు గుర్తింపు కార్డులు అందజేశారు.

కార్యక్రమానికి హాజరైన వారందరి చేత జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ చేయించారు.

అంతకుముందు ఓటర్లను చైతన్య పరచడానికి ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు" సండే సైకిల్" అనే నినాదంతో ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తూ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటరు అవగాహనతో పాటు, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో సైకిల్ ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు.

రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, ఈఆర్వోలు , బిఎల్ఓలు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

## ఉత్తమ్ పద్మావతీ రెడ్డి గార్లకు వెంటనే క్షమాపణలు చెప్పాలి:

**వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్.**

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల స్కామ్ కు ఆజ్యం పోసిందే మాజీ ఎమ్మెల్యే బొల్లం మండల పార్టీ అధ్యక్షులు భూతుకూరి వెంకటరెడ్డి**

**నడిగూడెం, అక్షిత న్యూస్:**



రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల పైన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉప సంహరించుకోని ఉత్తమ్ దంపతులకు వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని కోదాడ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూత్కూరి వెంకటరెడ్డి లు డిమాండ్ చేశారు.ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ

ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి అభివృద్ధి చేయకుండా ఎక్కడపడితే అక్కడ మట్టి దందా, లిక్కర్ దందాలు చేసుకుంటూ కోదాడ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేశారన్నారు. ప్రతిపక్ష నాయకుల పైన అక్రమ కేసులు పెట్టించిన ఘనత బొల్లం మల్లయ్య యాదవ్ కే దక్కిందన్నారు. సొంత గ్రామం కరివిరాల మహిళా సర్పంచి పైన అక్రమ కేసులు పెట్టించిన చరిత్ర హినుడు బొల్లం మల్లయ్య అని అన్నారు.కళ్యాణ లక్ష్మి, సిఎంఆర్ఎఫ్,షాది ముబారక్ చెక్కుల అవినీతికి మూలం మల్లయ్య అని అన్నారు.మల్లయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గ్రామాలలో కోదాడ పట్టణాలలో బిఆర్ఎస్ నాయకులు పీఏ గత షాడో ఎమ్మెల్యేతో దందాలు చేయించిన చరిత్ర బొల్లం మల్లయ్యదేనన్నారు. రెండు నియోజకవర్గాలను కాపాడుకుంటూ ఎక్కడ రూపాయి అవినీతి లేకుండా నీతిగా నిజాయితీగా పాలన కొనసాగిస్తు అభివృద్ధి చేస్తున్న మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి పైన వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు దున్న శ్రీనివాస్, వేల్పుల సోమయ్య, దాట్ల నాగేశ్వరరావు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కాసాని శివలింగం, మండల మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నలినీ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్, కరివిరాల మాజీ సర్పంచ్ నీలిమా గాంధీ, పగడాల ప్రభాకర్, నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్, మొక్క బిక్షపతి,గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్యాశాఖ అధికారుల ప్రశంసలు పొందిన కాంప్లెక్స్ హెచ్ఎం శైలకుమారి



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్)అంశంపై శనివారం హైదరాబాదులో టీశాట్ చానల్ లో చర్చలో పాల్గొన్న సత్తుపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్.శైలకుమారి విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా మరియు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ల ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. ఇరువురు అధికారులతో పాటు ప్యానెల్ చర్చలో ఖమ్మం జిల్లా నుండి ఏకైక స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలుగా శైలకుమారి పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో పాఠశాలలను పరిశీలిస్తున్నప్పుడు ఎఫ్ ఎల్ ఎన్ అమలులో ఎదురౌతున్న అనుభవాలను సోదాహరణంగా విశ్లేషణ చేస్తూ అధికారులకు వివరించారు. విద్యార్థులకు కలుగుతున్న ప్రయోజనాలు, సమస్యలను వివరిస్తూ వాటికి పరిష్కారాలను కూడా చర్చలో పాల్గొన్న శైలకుమారి వివరించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా,స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ స్పందిస్తూ క్షేత్ర స్థాయిలో పాఠశాలలను పర్యవేక్షిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులతో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మమేకమైనప్పుడే సత్ఫలితాలను విద్యారంగంలో పొందగలమని శైలకుమారిని ప్రశంసించారు. శాలువాజ్ఞాపికలతోఅభినందించారు.ఖమ్మం జిల్లా నుండి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయినిగా చర్చలో పాల్గొని అనేక అంశాలను రాష్ట్ర విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళిన శైలకుమారిని సత్తుపల్లిఎంఈఓఎన్.రాజేశ్వరరావు, మండల పరిధిలో గల కాంప్లెక్స్ హెచెంలు, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు శైలకుమారికి అభినందనలు తెలిపారు.

# విశ్వవిజేతలకు పద్మ శ్రీ..




### టెన్నిస్ దిగ్గజానికి పద్మ భూషణ్..!

**న్యూఢిల్లీ:** భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మకు అత్యున్నత పౌరపురస్కారం దక్కింది. క్రికెట్‌కు విశేష సేవలందించినందుకుగానూ హిట్‌మ్యాన్‌కు కేంద్ర ప్రభుత్వం పద్మ శ్రీని ప్రకటించింది. భారత మహిళల జట్టును వన్డే ప్రపంచకప్ విజేతగా నిలిపిన చిరకాల స్వప్నాన్ని సాకారం చేసిన హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా పద్మ శ్రీ పురస్కారానికి ఎంపికైంది. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పునస్కరించుకొని ఆదివారం కేంద్ర ప్రభుత్వ పద్మ పురస్కారాలను ప్రకటించింది. టెన్నిస్ దిగ్గజం విజయ్ అమృత్‌రాజ్‌ను 'పద్మ భూషణ్' వరించింది.

భారత క్రికెట్‌పై చెరగని ముద్ర వేసిన రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్‌లకు తగిన గౌరవం దక్కింది. సారథిగా టీమిండియాకు టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ కట్టబెట్టిన రోహిత్ పద్మ శ్రీకి ఎంపికయ్యాడు. నిరుడు స్వదేశంలో అద్భుత కెప్టెన్సీతో మహిళల జట్టుకు తొలిసారి వన్డే వరల్డ్‌కప్ అందించిన హర్మన్‌ప్రీత్ కౌర్ సైతం ఈ పురస్కారం అందుకోనుంది. మహిళా క్రికెటర్లలో ఈ ఘనత సొంతం చేసుకున్న ఐదో ప్లేయర్‌గా హర్మన్‌ప్రీత్, పురుషుల క్రికెట్‌లో ఈ అవార్డుకు ఎంపికైన 17వ ఆటగాడిగా రోహిత్ గుర్తింపు సాధించారు.

### పద్మాలతో మురిసిన క్రికెట్ లెజెండ్స్

పద్మ శ్రీ గెలుపొందిన తొలితరం క్రికెటర్లుగా డి.బీ. డియోధర్(1965), మన్సూర్ అలీఖాన్ పటౌడీ(1967), చందు బొర్డే(1969), బిషన్ సింగ్ బేడీ(1970)లు చరిత్రలో నిలిచారు. 1999లో కపిల్ దేవ్, సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్ ఈ పురస్కారం స్వీకరించారు. రాహుల్ ద్రవిడ్, సౌరవ్ గంగూలీ, వీరేంద్ర సెహ్వాగ్, వీవీఎస్ లక్ష్మణ్, హర్భజన్ సింగ్, ఎంఎస్ ధోనీ, యువరాజ్ సింగ్, విరాట్ కోహ్లీ, అశ్విన్ సైతం ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకున్నారు. మహిళా క్రికెటర్లలో హర్మన్‌ప్రీత్ కౌర్ కంటే ముందు శాంతా రంగస్వామి , డయాన ఎడుల్జి, మిథాలీ రాజ్, ఝులాన్ గోస్వామి పద్మ శ్రీ పురస్కారానికి ఎంపికయ్యారు. 131 మందికి ఆనవాయితీ ప్రకారం గణతంత్ర దినోత్సవానికి ముందు కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించింది. పలు రంగాల్లో విశేషంగా కృషి చేసినవారిని గౌరవిస్తూ.. ఆదివారం పద్మ అవార్డులను వెల్లడించింది. అసమాన ప్రతిభాపాటవాలతో తమ రంగాల్లో చెరగని ముద్ర వేసిన 131 మందికి పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మ శ్రీ అవార్డులకు ఎంపిక చేసింది. పద్మ విజేతలు మార్చి లేదా ఏప్రిల్ నెలలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డులు స్వీకరించనున్నారు.

## పాకిస్తాన్‌కు ఐసీసీ వార్నింగ్..

### తోక ముడిచిన పాక్..
### టీ20 జట్టు ప్రకటన



**ఇస్లామాబాద్:** టీ20 వరల్డ్ కప్‌లో పాల్గొనడంపై ఓవర్ యాక్షన్ చేసిన పాకిస్తాన్‌కు ఐసీసీ గట్టి వార్నింగ్ ఇచ్చింది. దీంతో తోక ముడిచిన పాక్.. టీ20 జట్టును ప్రకటించింది. టీ20 వరల్డ్ కప్‌కు సంబంధించి ఇండియాలో మ్యాచులు ఆడబోమని బంగ్లాదేశ్ చెప్పిన సంగతి తెలిసిందే. దీంతో ఐసీసీ.. బంగ్లాదేశ్‌ను టోర్నీ నుంచి తొలగించి, ఆ స్థానంలో స్కాట్లాండ్‌కు అవకాశం కల్పించింది.

అయితే, బంగ్లాదేశ్‌కు సంఘీభావంగా తమ జట్టు టోర్నీలో ఆడటంపై కూడా ఆలోచిస్తుందని పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ (పీసీబీ) ప్రకటించింది. ఈ విషయంలో ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తామని పీసీబీ అధ్యక్షుడు మోసిన్ నఖ్వి చెప్పాడు. ప్రభుత్వం చెబితే తాము టోర్నీలో పాల్గొనబోమని ప్రకటించాడు. దీనిపై స్పందించిన ఐసీసీ పాకిస్తాన్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చింది. టోర్నీ నుంచి వైదొలిగితే కఠిన ఆంక్షలు విధిస్తామని హెచ్చరించింది. ద్వైపాక్షిక సిరీస్‌ల రద్దు చేస్తామని, ఆసియా కప్ నుంచి తొలగిస్తామని, పాక్ ఆటగాళ్ల ఇతర లీగ్‌ల్లో పాల్గొనకుండా అడ్డుకుంటామని హెచ్చరించింది. ఇదే జరిగితే పాక్ క్రికెట్ బోర్డుకు తీవ్ర నష్టం కలుగుతుంది.

అందుకే వెంటనే భయపడిపోయిన పాకిస్తాన్ క్రికెట్ బోర్డు.. వెంటనే టీ20 వరల్డ్ కప్‌లో పాల్గొనే క్రికెట్ జట్టును ప్రకటించింది. సల్మాన్ అలీ అఘా ఈ టోర్నీకి కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. ఇతర సభ్యుల వివరాలు.. బాబర్ ఆజం, మహ్మద్ సల్మాన్ మిర్జా, షాహీన్ అఫ్రిది, అబ్రార్ అహ్మద్, ఫహీం అష్రఫ్, ఫఖర్ జమాన్, ఫర్హాన్, ఖవాజా మహ్మద్, ఉస్మాన్ ఖాన్, మహ్మద్ నవాజ్, నసీం షా, షాదాబ్ ఖాన్, సయిం ఆయుబ్, షాహీన్ షా అఫ్రిది, ఉస్మాన్ తారిక్.

## ఆసక్తికరంగా ప్లే ఆఫ్స్ రేసు..

### ఢిల్లీ, ముంబై, గుజరాత్ మధ్యే పోటీ..!



**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్‌లో ప్లే ఆఫ్స్ సమీకరణాలు ఆసక్తి రేపుతున్నాయి. వరుసగా ఐదు విజయాలతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నాకౌట్‌కు అర్హత సాధించిన తొలి జట్టుగా నిలిచింది. కానీ, మిగతా మూడు బెర్తులకు మాత్ర గట్టి పోటీ నెలకొంది. చావోరేవో మ్యాచ్‌లో ఆర్సీబీని ఓడించిన ఢిల్లీ క్యాపిటల్స్ పోటీలోకి వచ్చింది. మూడు విజయాలతో గుజరాత్ జెయింట్స్‌బరిలో ఉండగా.. రెండు విజయాలకే పరిమితమైన ముంబై ఇండియన్స్, యూపీ వారియర్స్ గెలిస్తేనే ముందంజ వేసే అవకాశముంది.

డబ్ల్యూపీఎల్ రెండో సీజన్‌లో ఛాంపియన్‌గా అవతరించిన ఆర్సీబీ ఈసారి కప్ కొట్టేలా కనిపిస్తోంది. వరుసగా ఐదుకు ఐదు మ్యాచుల్లో జయభేరి మోగించిన స్మృతి మంధాన బృందం దర్జాగా ప్లే ఆఫ్స్ చేరుకుంది. బ్యాటింగ్ యూనిట్‌లో అందరూ రాణిస్తుండడం.. లారెన్ బెల్, సయాలీ సత్ఘరేలు బంతితో చెలరేగుతుండడం ఆ జట్టును ప్రమాదకరంగా మార్చేశాయి. శనివారం ఢిల్లీ క్యాపిటల్స్‌పై గెలిచి ఉంటే అత్యధిక పాయింట్లతో ఆర్సీబీ ఫైనల్‌కు దూసుకెళ్లేది.

కానీ, ఆల్‌రౌండ్ షోతో మంధాన టీమ్‌కు షాకిచ్చిన ఢిల్లీ.. అవకాశాల్ని మెరుగుపరచుకుంది. లీగ్ దశలో జనవరి 26న ముంబై ఇండియన్స్‌తో, జనవరి 29న యూపీ వారియర్స్‌తో బెంగళూరు తలపడనుంది. ఈ రెండింటిలో ఒక్కటి గెలిచినా చాలు ఆర్సీబీ ఫైనల్ చేరడం ఖాయం. ఒకవేళ రెండింటా ఓడినా కూడా రన్ రేటు(+1.236)మెరుగ్గా ఉండడం ఆ జట్టుకు కలిసిరానుంది.

### అంచనాలు అందుకోలేక

రెండుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ ఈసారి అంచనాలు అందుకోలేకపోతోంది. కీలక ప్లేయర్లకు గాయాలు, టాపార్డర్ వైఫల్యం ముంబైని ముంచుతున్నాయి. తొలి పోరులో ఆఖరిదాకా పోరాడినప్పటికీ ఆర్సీబీచేతిలో కంగుతిన్నది ముంబై. రెండో మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించి ఖాతా తెరిచింది. కానీ, యూపీ వారియర్స్‌తో రెండు మ్యాచుల్లోనూ హర్మన్‌ప్రీత్ సేన ఓడింది.




# బిజినెస్ Business

## కెనడాపై 100 శాతం టారిఫ్‌లు...

### ట్రంప్ వార్నింగ్
### చైనాతో వాణిజ్య ఒప్పందం దిశగా ముందుకు వెళ్తే కెనడాపై కఠిన చర్యలు తప్పవన్న ట్రంప్
### కెనడా నుంచి అమెరికా దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 100 శాతం సుంకాలు విధిస్తామని వెల్లడి
### చైనా ఎలక్ట్రిక్ కార్లపై కెనడా విధించిన 100 శాతం సుంకాలను తగ్గించేందుకు అంగీకరించామన్న కార్నీ



**న్యూయార్క్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడా ప్రధాని మార్క్ కార్నీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చైనాతో వాణిజ్య ఒప్పందం దిశగా ముందుకు వెళ్తే కెనడాపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధానంగా కెనడా నుంచి అమెరికా దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 100 శాతం సుంకాలు విధిస్తామని స్పష్టం చేశారు. అదే సమయంలో కెనడాను చైనా సజీవంగా మింగేస్తుందని, ఆ దేశ జీవన విధానాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని ట్రంప్ మరోసారి వ్యాఖ్యానించారు.

కెనడాను ప్రధాని మార్క్ కార్నీ ఒక 'డ్రాప్ ఆఫ్ పోర్ట్'గా (అదనపు సుంకాలను తప్పించుకునే కేంద్రం) భావిస్తే అది తప్పిదమే అవుతుందన్నారు. ఒకవేళ చైనాతో కెనడా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటే, కెనడా నుంచి అమెరికాకు వచ్చే దిగుమతులపై 100 శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. చైనా కెనడాను మింగేయడమే కాకుండా, వ్యాపారాలను, సామాజిక నిర్మాణాన్ని, జీవన విధానాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని ట్రంప్ హెచ్చరించారు.

ఇదిలా ఉండగా, చైనాతో కొత్త వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు కెనడా ప్రధాని కార్నీ ఇటీవల ప్రకటించారు. ఈ ఒప్పందం ద్వారా కెనడియన్ కార్మికులు, వ్యాపారులకు లాభం చేకూరుతుందని తెలిపారు. కెనడా ఆహార ఉత్పత్తులపై చైనా విధిస్తున్న తక్కువ సుంకాలకు ప్రతిగా, చైనా ఎలక్ట్రిక్ కార్లపై కెనడా విధించిన 100 శాతం సుంకాలను తగ్గించేందుకు అంగీకరించామని కార్నీ వెల్లడించారు.

అదేవిధంగా అమెరికా ప్రతిపాదించిన గోల్డెన్ డోమ్ రక్షణ వ్యవస్థ ప్రాజెక్టును కెనడా తిరస్కరించడంపై కూడా ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో కెనడా ప్రధాని కార్నీపై ట్రంప్ తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నట్లు తెలుస్తోంది.

## టాప్ కంపెనీల సంపద ఆవిరి..

### మార్కెట్‌లో రూ. 2.51 లక్షల కోట్ల నష్టం
### గత వారం కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు
### టాప్-10లో 9 కంపెనీల సంపద రూ. 2.51 లక్షల కోట్లు ఆవిరి
### రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు అత్యధికంగా రూ. 96,960 కోట్ల నష్టం
### బజాజ్ ఫైనాన్స్ మార్కెట్ విలువ రూ. 14,000 కోట్లు పతనం
### ఒక్క హిందుస్థాన్ యూనిలీవర్ మాత్రమే లాభాల్లో



**ముంబై:** గత వారం భారత స్టాక్ మార్కెట్లు భారీ అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. ప్రతికూల సెంటిమెంట్ కారణంగా దేశంలోని అత్యంత విలువైన టాప్-10 కంపెనీలలో తొమ్మిది సంస్థల మార్కెట్ విలువ ఏకంగా రూ. 2.51 లక్షల కోట్లు హరించుకుపోయింది. సూచీలు భారీగా పతనం కావడంతో పెట్టుబడిదారులు తీవ్రంగా నష్టపోయారు.


ఈ నష్టాల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా దెబ్బతింది. ఆ సంస్థ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఏకంగా రూ. 96,960.17 కోట్లు తగ్గి రూ. 18,75,533.04 కోట్లకు చేరింది. అలాగే, బజాజ్ ఫైనాన్స్ మార్కెట్ విలువ కూడా రూ. 14,093.93 కోట్లు పడిపోయి రూ. 5,77,353.23 కోట్లకు పరిమితమైంది. ఐసీఐసీఐ బ్యాంక్ రూ. 48,644 కోట్లు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ. 22,923 కోట్లు, భారతీ ఎయిర్‌టెల్ రూ. 17,533 కోట్ల చొప్పున తమ మార్కెట్ విలువను కోల్పోయాయి.

ప్రపంచ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల నిరంతర అమ్మకాలు, రూపాయి బలహీనపడటం వంటి అంశాలు మార్కెట్ పతనానికి ప్రధాన కారణాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రెలిగేర్ బ్రోకింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అజిత్ మిశ్రా మాట్లాడుతూ.. దేశీయ, అంతర్జాతీయ ఆందోళనల కారణంగా అమ్మకందారులు మార్కెట్‌ను పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకున్నారని తెలిపారు. ఈ వారంలో సెన్సెక్స్ 2,032 పాయింట్లకు పైగా నష్టపోయింది.

ఇతర దిగ్గజాలైన టీసీఎస్, లార్సెన్ అండ్ టుబ్రో, ఎస్‌బీఐ, ఇన్ఫోసిస్ కూడా తమ మార్కెట్ విలువలో గణనీయమైన నష్టాలను చవిచూశాయి. అయితే, ఈ అమ్మకాల సునామీలోనూ హిందుస్థాన్ యూనిలీవర్ ఒక్కటే లాభపడిన సంస్థగా నిలిచింది. దాని మార్కెట్ విలువ రూ. 12,311.86 కోట్లు పెరిగి రూ. 5,66,733.16 కోట్లకు చేరడం విశేషం. కాగా, ఈ నష్టాల తర్వాత కూడా రిలయన్స్ ఇండస్ట్రీస్ దేశంలోనే అత్యంత విలువైన కంపెనీగా తన స్థానాన్ని నిలబెట్టుకుంది.

## ఈ నెల 27న దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె...

### జనవరి 27న దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె
### వారానికి 5 రోజుల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్
### ప్రభుత్వ ఆమోదంలో జాప్యమే సమ్మెకు కారణం
### 9 సంఘాల ఐక్యవేదిక యూఎఫ్ బీఏ సమ్మెకు పిలుపు




**న్యూఢిల్లీ:** వారానికి 5 రోజుల పనిదినాల విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశంలోని ప్రధాన బ్యాంకు ఉద్యోగ సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి. జనవరి 27న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్లు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్ బీయూ) ప్రకటించింది. ఈ సమ్మె కారణంగా ఆ రోజు బ్యాంకింగ్ సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. ఎన్డీటీవీ ప్రాఫిట్ నివేదిక ప్రకారం, జనవరి 26 అర్ధరాత్రి నుంచి 27 అర్ధరాత్రి వరకు ఈ సమ్మె జరగనుంది.

తొమ్మిది బ్యాంకు సంఘాల ఉమ్మడి వేదిక అయిన యూఎఫ్ బీయూ, ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్-1947 ప్రకారం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ), చీఫ్ లేబర్ కమిషనర్, ఆర్థిక సేవల విభాగానికి (డీఎఫ్ఎస్) సమ్మె నోటీసు పంపింది. బ్యాంకులకు అన్ని శనివారాలు సెలవు దినాలుగా ప్రకటించి, 5 రోజుల పని విధానాన్ని అమలు చేయాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని యూనియన్లు స్పష్టం చేశాయి.

ఇప్పటికే ఈ ప్రతిపాదనకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ) ఆమోదం తెలిపి ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని యూనియన్లు గుర్తుచేశాయి. 2023 డిసెంబర్ 7న ఐబీఏ, యూఎఫ్ బీయూ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం మేరకు ఈ సిఫార్సు జరిగింది. అయితే, ప్రభుత్వ నియంత్రణ సంస్థల నుంచి తుది ఆమోదం లభించడంలో తొమ్మిది నెలలకు పైగా జాప్యం జరుగుతోందని, ఈ కారణంగానే తాము మళ్లీ ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందని యూఎఫ్ బీయూ తెలిపింది.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక


## దమ్మున్న వార్తలతో దుమ్మురేపుతున్న అక్షిత జాతీయ దినపత్రిక

**బోగారం సర్పంచ్ కునూరు సాయి కుమార్ గౌడ్**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



దమ్మున్న వార్తలు రాస్తూ దుమ్మురేపుతు విశ్వాసనీయంగా నిష్పక్షపాత వార్తలు అందిస్తూ ప్రజల సమస్యలను వెలికితీ స్తూ అనతి కాలంలోనే ప్రత్యేక ఆదరణ పొందుతున్న పత్రిక అక్షిత జాతీయ దినపత్రిక తెలుగు దినపత్రిక అని బోగారం గ్రామ సర్పంచ్ కునూరు సాయి కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం బోగారం గ్రామంలో అక్షిత జాతీయ దినపత్రిక 2026 క్యాలెండర్ ను అక్షిత జాతీయ దినపత్రిక ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి ముత్యాల రమేష్ తో వారు సంయుక్తంగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారమే ఎజెండగా నూతన వరవడిని తనదైన శైలితో వార్తలను అందిస్తున్న దమ్మున్న పత్రిక అక్షిత జాతీయ దినపత్రిక అని అన్నారు. అక్షరాలను ఆయుధంగా మలచి ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న అక్షిత జాతీయ దినపత్రిక నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల గొంతుకగా పనిచేస్తుందన్నారు. సమాజ చైతన్యాన్ని కలిగిస్తూ సామాజిక సమస్యలను వెలికితీ స్తూ అవినీతి అక్రమాలను వెలుగులోకి తేవ డంలో సామాన్యులకు న్యాయం చేయడంలో అక్షిత జాతీయ దినపత్రిక ప్రజాపక్షంగా పనిచేస్తుందన్నారు. వాస్తవాలను రాసే పత్రికలకే పాఠకుల ప్రజల ఆదరణ ఉ ంటుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి వార్తలు అందిస్తూ పత్రికా రంగంలో అక్షిత దినపత్రిక మరింత ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే మోహిన్, నేరటి సురేష్, బైకని మహేష్, కొప్పుల శంకర్,మెట్టు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గుగ్గిళ్ల దివ్యమూర్తికి హనుమకొండలో గద్దర్ స్మారక కళా పురస్కారం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ల దివ్యమూర్తికి గద్దర్ స్మారక కళా పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని డాక్టర్ గుగ్గిళ్ల దివ్యమూర్తికి తెలుగు వెలుగు సాహితి వేదిక వారు అందజేయడం జరిగింది. ఈ పురస్కారాన్ని డాక్టర్ దివ్యమూర్తి హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ప్రముఖ హాస్యనటులు సదానందం (ఆర్ఎస్ నంద) చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. తదనంతరం డాక్టర్ దివ్యమూర్తిని ప్రముఖులు సన్మానించారు. దివ్యమూర్తికి ఉన్న ప్రతిభను బట్టి ఈ అవార్డును అందజేస్తున్న సంస్థ సభ్యులు తెలియజేశారు. తనకు ఈ అవార్డు రావటం పట్ల సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 66 అవార్డులు వచ్చాయని 116 వేదికల మీద సన్మానం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మన్నెం నాగమల్లేశ్వరి పోలోజు రాజ్ కుమార్ అద్దంకి నాగరాజు ఐపీఎస్ రావుల గిరిధర్ సురేష్ లాల్ వెంపటి శ్రావణి అప్పినపల్లి భాస్కరాచార్యులు పొన్నెకంటి శ్రీనివాసచారి వేముల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాదవులు రాజకీయ శక్తిగా ఎదగాలి

**క్యాలెండర్ ఆవిష్కరణ సభలో**

**మేకల మల్లి బాబు యాదవ్ చిలకల వెంకట నరసయ్య**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



యాదవులు తమ సాంప్రదాయమైన గొర్రెల పెంపకం వృత్తి తో పాటు హక్కులు సాధించుకోవాలంటే రాజకీయ నిర్ణేత శక్తిగా ఎదగాలని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య రాష్ట్ర నాయకులు లోడిగ వెంకన్న దుబాకుల శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. చిత్తారు శ్రీహరి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యాలయంలో యాదవ సంఘం నాయకులు ఆదివారం నాడు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత సర్పంచ్ ఎన్నికలలో గణనీయంగా గెలిచినప్పటికీ జనాభాపరంగా ఇంకా మెరుగైన స్థితిలో గెలవాల్సి ఉందని రాబోయే స్థానిక మున్సిపల్ ఎన్నికలలో రాజకీయాలు వర్గాలకతీతంగా బీసీ ఎస్సీ ఎస్టీలు సహకారంతో యాదవులు ఐకమత్యంతో ప్రధాన పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. యాదవ ప్రముఖులు మాట్లాడుతూ బీసీ వర్గాలలో యాదవులు సంఖ్యాపరంగా ఎక్కువగా ఉన్నప్పటికీ రాజకీయంగా ఎదగలేకపోతున్నామని అందుకే గొర్రెల వృత్తి తో పాటు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా యాదవులకు ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు రుణం మంజూరు చేయాలని ఇతర కుల సంఘాల మాదిరిగా ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల సంఘం సభ్యులకు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు పొదిల సతీష్ పొదిలి తిరుపతిరావు కనక బండి విజయలక్ష్మి రాగం కోటేశ్వరరావు సత్తి వెంకన్న తోడేటి లింగరాజు మురిమేకల కోటయ్య వాకధాని కోటేశ్వరరావు చిత్తారు సిద్దు బొల్లి కొమరయ్య చల్ల వెంకటేష్ వాగదాని రాజు రాగం బాబురావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో యాదాద్రి భువనగిరికి అరుదైన గౌరవం

**కలెక్టర్ హనుమంత రావుకు ఉత్తమ ఎన్నికల పురస్కారం**




**ఉమ్మడి నల్గొండ అక్షిత బ్యూరో**

యాదాద్రి భువనగిరి జిల్లా మరోసారి రాష్ట్రస్థాయిలో తన సత్తా చాటింది. ఎన్నికల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచినందుకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హనుమంత రావు రాష్ట్రస్థాయి ఉత్తమ ఎన్నికల పురస్కారానికి ఎంపికయ్యారు. ఉత్తమ ఎన్నికల విధానాల విభాగంలో యాదాద్రి భువనగిరి జిల్లాను రాష్ట్రంలోనే ఉత్తమ జిల్లాగా ప్రకటించారు. పదహారవ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని 2025 సంవత్సరానికి గాను ఎన్నికల నిర్వహణలో ప్రతిభ చూపిన అధికారుల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర గౌరవ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా కలెక్టర్ హనుమంత రావు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా నిర్వహించినందుకు జిల్లాకు ఈ గుర్తింపు లభించింది. ఓటర్ల అవగాహన, పోలింగ్ శాతం పెంపు, ఎన్నికల నిర్వహణలో క్రమశిక్షణ వంటి అంశాల్లో జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని ఎన్నికల అధికారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించిన ఎన్నికల అధికారులు, సిబ్బంది, క్షేత్రస్థాయిలో పనిచేసిన ప్రతీ ఉద్యోగికి అభినందనలు తెలిపారు. అందరి సమిష్టి కృషి ఫలితంగానే జిల్లాకు ఈ గౌరవం దక్కిందని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో యాదాద్రి భువనగిరి జిల్లాకు గుర్తింపు రావడం పట్ల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**16 వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా యువ ఓటర్, దివ్యాంగ,వృద్ధ ఓటర్‌లకు సన్మానం**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:**






ప్రతి ఓటర్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని,ఓటు వినియోగంతోనే ప్రజాస్వామ్యం పటిష్టం అవుతుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు ఆదివారం, జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో 16 వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశం లో యువ, వికలాంగ, వృద్ధ ఓటర్ల ను కలెక్టర్ సన్మానం చేశారు. 16 వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉపన్యాసం,వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థిని,విద్యార్థులకు సర్టిఫికెట్ ,బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ జాతీయ ఎన్నికల కమిషనర్, రాష్ట్ర ఎన్నికల సంఘం పిలుపు మేరకు "నా భారత దేశంబి నా ఓటు" అనే అంశంతో జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటు హక్కు నమోదు, వినియోగం పై భారత ఎన్నికల సంఘం ఆదేశాల ననుసరించి ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు జిల్లాలో ఇప్పటి వరకు 7,38,551 మంది ఓటర్లుగా నమోదై ఉన్నారని అన్నారు. 18 నుండి 19 సంవత్సరాల వయస్సులో యువ ఓటర్లు 21,731 నమోదు చేసుకున్నారని, ఇందులో 12,316 యువకులు, 9415 మంది యువతులు ఉన్నారని తెలిపారు. ఇంకా నమోదు కాకుండా ఉ న్న యువ ఓటర్ లు ఉన్నారని తెలిపారు వీరందరినీ ఓటర్ గా నమోదు చేయుటకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగించాలని, కళాశాలలో 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్క యువతి, యువకుడు ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలని సూచించారు. ఈ మధ్య కాలంలో జరిగిన ఎన్నికలను గమనిస్తే , పల్లెలతో పోల్చుకుంటే పట్టణాలలో ఓటింగ్ శాతం తగ్గుతుందని, దీనిని పెంచేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఓటు ఎంతో విలువైందని, ఓటు ఉన్న ప్రతి ఒక్క పౌరుడు ఓటును ఒక బాధ్యతగా భావించి కచ్చితంగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సమావేశంలో హాజరైన యువతి వ్యాకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారుల చే "ఓటర్ ప్రతిజ్ఞ" చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,డి. పి.ఆర్.ఓ పి. శ్రీనివాస్, జిల్లా యువజన,క్రీడల అధికారి శ్రీనివాస్,ఎన్నికల డి.టి.జాఫర్,సి.ఎం.ఓ సుధాకర్ రెడ్డి,జిల్లా రవాణా అధికారి రఘు,అర్బన్ తహశీల్దార్ ఘన్సీరాం తదితరులు పాల్గొన్నారు.

**ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ**

ఉదయం జిల్లా కేంద్రంలో స్టేడియం గ్రౌండ్ నుండి 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా 'ఫిట్ ఇండియా సైకిల్ డ్రైవ్' ర్యాలీని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లు జండా ఊపి ప్రారంభించారు.. 18 సంవత్సరాలు పూర్తైన ప్రతి ఒక్క యువతి, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేలా ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు. ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా, తిరిగి స్టేడియం గ్రౌండ్ వరకు నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలకు పక్కా ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :**



జనవరి 26వ తేదీన నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26వ తేదీన నిర్వహించే గణతంత్ర దినోత్సవ



వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు వచ్చే ప్రజలకు సౌకర్యంగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పరేడ్ నిర్వహణ, అతిథుల సీటింగ్, జెండా ఆవిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, విద్యుత్ సరఫరా, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిపిఆర్ఓ సీతారామ్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## గుడిబండలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన..



**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మ దగ్ధం**

**హద్దు మీరితే సహించం,**

**తూమాటి నాగిరెడ్డి హెచ్చరిక**

**కోదాడ అక్షిత ప్రతినిధి**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గుడిబండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన చేపట్టారు. సీనియర్ నాయకులు తూమాటి నాగిరెడ్డి నేతృత్వంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కోదాడ మేళ్లచెరువు రహదారిపై బొల్లం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలు సరికాదని, సభ్య సమాజం తలదించుకునేలా బొల్లం మాట్లాడటం విచారకర మన్నారు. తక్షణమే ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని కాంగ్రెస్ శ్రేణులుహెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించే దమ్ము లేకనే బొల్లం ఇటువంటి నీచమైన రాజకీయాలకు తెరలేపారని విమర్శించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యక్తిత్వాన్ని విమర్శించే స్థాయి బొల్లంకు లేదని ఎద్దేవా చేశారు. మరలా ఇటువంటివి పునరావృతం అయితే ఖబర్దార్ అంటూ గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి,కుక్కడపు నాగరాజు గౌడ్, పులి వెంకటేశ్వర్లు, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, నరోత్తం రెడ్డి, నర్సిరెడ్డి, సిద్దయ్య, రాములు, వీరారెడ్డి, అఖిల్, పవన్, కుమార్ హేమంత్ అసన్ హలీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గరిడపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా గుండు రామాంజి గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి..**



గరిడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి ఉ త్తంకుమార్ రెడ్డి ఆశీస్సులతో మండల సర్పంచుల ఫోరం అధ్యక్ష సమావేశం ఎన్నిక జరిగింది గరిడపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా గుండు రామాంజి గౌడ్ ఉ పాధ్యక్షునిగా కటికం వేణు ప్రధాన కార్యదర్శిగా బానోత్ అరుణ రమేష్ కోశాధికారిగా కుర్రి మహేష్ కార్యదర్శిగా కాచవరపు నరసింహారావును మండల సర్పంచుల ఫోరం అందరూ కలిసి ఎన్నుకోవటం జరిగింది ఈ ఎన్నికకు ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపుర అంజన్ రెడ్డి మాజీ ఎంపీపీలు పైయిడిమర్రి రంగనాథ్ పెండెం సుజాత శ్రీనివాస్ కటికం ఆషా రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతామరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ఉ పాధ్యక్షులు బల్దూరు సందీప్ ఆరే కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఉ పాధ్యక్షుడు పరమేష్ మరియు మండల సర్పంచులు అందరూ కలిసి ఈ సమావేశమై ఈ కింద కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు పరేడ్ గ్రౌండ్ సిద్ధం

**నూతన జిల్లా పోలీస్ కార్యాలయం నందు నూతన పరేడ్ గ్రౌండ్ ఏర్పాటు**

**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :**



గణతంత్ర దినోత్సవ పరేడ్ కు ఏర్పాటు చేయడం జరిగినీదని జిల్లా ఎస్పి నరసింహ తెలిపారు. జనవరి 26న(నేడు) జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా పోలీస్ కార్యాలయం నందు నూతన పర్యటనలకు సిద్ధం చేశారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ పరేడ్ (ప్రాక్టీస్)రిహార్సల్ ఎస్పీ పరిశీలించారు. ఈ వేడుకలకు హాజరయ్యే పౌరులకు అన్ని వసతులు కల్పించనున్నట్లు చెప్పారు. పరేడ్ కమాండర్ గా రిజర్వ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ వ్యవహరించనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట అదనపు ఎస్పి జనార్దన్ రెడ్డి,డిఎస్పి నరసింహచారి,పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య,ఆరైలు ప్రవీణ్ కుమార్,జానయ్య, ఆర్ఎస్ఐలు సిబ్బంది ఉన్నారు.

## శామీర్‌పేట్‌లో జాతీయ ఓటర్ దినోత్సవం

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:**



ఓటు హక్కును సక్రమంగా వినియోగించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని గ్రామ పరిపాలన అధికారి ఈగ శ్రీనివాస్ అన్నారు. జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా ఆదివారం శామీర్ పేట్ లో గ్రామ పరిపాలన అధికారి ఆధ్వర్యంలో ఓటు ప్రతిజ్ఞ చేశారు. ఓటు హక్కును సక్రమంగా వినియోగించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని జిపిఓ ఈగ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఓటు హక్కు అనేది కేవలం ఒక గుర్తు కాదని, అది దేశ భవిష్యత్తును మార్చే ఆయుధమని అన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, సరైన అభ్యర్థి ఎంచుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఓటును నిజాయితీగా వెయ్యాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సీ సిబ్బంది డి. మనోర, డి కవిత, అంగన్వాడీ టీచర్లు ఇ. నిర్మల, వి. పావని, ఆశా వర్కర్ మమత తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో కుక్కల బెడద



**గజ్వేల్ అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో కుక్కల బెడద ఎక్కువ కావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు, ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా కుక్కలు స్వైర విహారం చేస్తూ వాహనదారులను పాదాచారులను ప్రజలను ఇబ్బందికి గురి చేస్తా ఉన్నాయి తక్షణమే కుక్కల బెడద లేకుండా చూడాలని అధికారులను కోరుకుంటున్న ప్రజలు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులకు కుక్కలు కోతులు లేకుండా చూసే వారికే మా ఓటు అంటున్న ప్రజలు

# విజయ్ దేవరకొండ మూవీకి పవర్ ఫుల్ టైటిల్..



టాలీవుడ్ యూత్ స్టార్ విజయ్ దేవరకొండ మరోసారి ప్రేక్షకులను ఆశ్చర్యపరచే ప్రయత్నంలో ఉన్నాడు. ఈసారి అతను నేషనల్ క్రష్ రష్మిక మందన్నతో కలిసి ఓ భారీ పీరియాడికల్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నాడు. 'టాక్సీవాలా'తో తనకంటూ ప్రత్యేకమైన స్టైల్‌ను నిరూపించిన దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తుండటంతో ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం 'ఏ14' అనే వర్కింగ్ టైటిల్‌తో షూటింగ్ సాగుతుండగా, సోమవారం అధికారికంగా సినిమాకు సంబంధించిన టైటిల్‌తో పాటు ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం.



ఇప్పటికే విడుదలైన విజయ్ ఫస్ట్ లుక్ సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచింది. ఈ చిత్రానికి 'రణబలి' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేసినట్లు టాక్ వినిపిస్తోంది. కథా నేపథ్యం, థీమ్‌కు ఈ పేరు పర్ఫెక్ట్‌గా సరిపోతుందని మేకర్స్ భావిస్తున్నారట. బ్రిటీష్ పాలన కాలాన్ని బ్యాక్‌డ్రాప్‌గా తీసుకుని, 1854 నుంచి 1878 మధ్య జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా ఈ కథను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. విజయ్‌ను ఇంతకు ముందు చూడని విధంగా ఓ డిఫరెంట్ పీరియాడికల్ పాత్రలో చూపించనున్నారని, ఈ సినిమా ఫ్యాన్స్ ఆకలి తీరేలా ఉంటుందని దర్శకుడు రాహుల్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు హైప్‌ను మరింత పెంచాయి.

'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' తర్వాత విజయ్?రష్మిక జంట మూడోసారి తెరపై కనిపించనుండటంతో అభిమానులు ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌ను హిట్‌గా ఫిక్స్ చేసుకున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ సినిమాతో పాటు, విజయ్ ప్రస్తుతం 'రౌడీ జనార్ధన' వంటి ఇతర ప్రాజెక్టులతోనూ బిజీగా ఉండటం విశేషం. కొన్నాళ్లుగా విజయ్ దేవరకొండకి సరైన సక్సెస్ లేదు. మరి ఈ చిత్రాలలో ఏ మూవీ విజయ్‌కి లక్కీ మూవీగా మారుతుందో చూడాలి.

### మమ్ముట్టి-మోహన్‌లాల్ 'పేట్రియాట్' నుంచి

# నయనతార ఫస్ట్ లుక్ రిలీజ్



మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి, మోహన్‌లాల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న భారీ బహుభాషా చిత్రం 'పేట్రియాట్'. ప్రముఖ దర్శకుడు మహేష్ నారాయణన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో మోహన్‌లాల్ 'కల్నల్ రహీమ్ నాయక్'గా, మమ్ముట్టి 'డాక్టర్ డేనియల్ జేమ్స్'గా నటిస్తున్నారు. వీరిద్దరూ కలిసి ఒక అక్రమ ఆపరేషన్‌ను ఎలా అడ్డుకున్నారనేది కథాంశం. ఈ సినిమాలో ఫహద్ ఫాసిల్, కుంచాకో బోబన్, రేవతి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న నయనతార ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ పోస్టర్‌పై 'విభేదించడం కూడా దేశభక్తే' అనే క్యాప్షన్ ఉండటం ఆసక్తికరంగా మారింది. మోహన్‌లాల్, మమ్ముట్టి వంటి దిగ్గజాలతో పాటు నయనతార కీలక పాత్రలో నటిస్తుండటంతో ఈ సినిమాపై పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు నెలకొన్నాయి. సుషిన్ శ్యామ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# రవితేజ-శివ నిర్వాణ క్రేజీ కాంబో ఫిక్స్..




### హారర్ బ్యాక్‌డ్రాప్ మూవీ ఫస్ట్ లుక్‌కి టైం ఫిక్స్

మాస్ మహారాజ రవితేజ నటించిన తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సంక్రాంతి కానుకగా ప్రేక్షకులను పలకరించిన విషయం తెలిసిందే. ఈ సినిమా తర్వాత రవితేజ ఏ ప్రాజెక్ట్‌తో ముందుకు వెళ్లబోతున్నాడనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఆ క్రమంలోనే ఆయన నెక్స్ట్ మూవీపై అధికారిక ప్రకటన వెలువడింది. రవితేజ కెరీర్‌లో 77వ చిత్రంగా తెరకెక్కనున్న ఈ సినిమాకు మజిలీ, ఖుషి చిత్రాలతో గుర్తింపు పొందిన దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వం వహించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరో ఆసక్తికర విషయం ఏమిటంటే, ఈ చిత్రం హారర్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందనున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.

సాధారణంగా రొమాంటిక్, ఎమోషనల్ కథలతో గుర్తింపు పొందిన శివ నిర్వాణ, ఈసారి మాస్ మహారాజతో కలిసి డిఫరెంట్ జానర్‌ను టచ్ చేయడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. రవితేజ ఎనర్జీకి హారర్ ఎలిమెంట్స్ కలిసితే ఎలాంటి అవుట్‌పుట్ వస్తుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై భారీ స్థాయిలో నిర్మించనుండగా, సంగీత బాధ్యతలను జీవి ప్రకాష్ కుమార్ చేపట్టడం మరో హైలైట్‌గా మారింది. గతంలో అనేక విభిన్న చిత్రాలకు అద్భుతమైన మ్యూజిక్ అందించిన జీవి ప్రకాష్, ఈ హారర్ టచ్ ఉన్న కథకు ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు అందిస్తాడన్నదానిపై ఇప్పటికే అంచనాలు మొదలయ్యాయి.


ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల తేదీని కూడా మేకర్స్ ఖరారు చేశారు. రవితేజ పుట్టినరోజైన జనవరి 26న, ఉదయం 10 గంటలకు ఆర\u0c02 77 ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ పోస్టర్‌తో సినిమా జానర్, కథా టోన్‌పై స్పష్టత వచ్చే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. మొత్తానికి రవితేజ ? శివ నిర్వాణ కాంబినేషన్, హారర్ బ్యాక్‌డ్రాప్, మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం, జీవి ప్రకాష్ సంగీతం కలిసి ఈ సినిమాపై భారీ క్రేజ్ ఏర్పడుతోంది. జనవరి 26న విడుదలయ్యే ఫస్ట్ లుక్‌తో ఈ ప్రాజెక్ట్‌పై మరింత క్లారిటీ రానుందని టాలీవుడ్ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

# ఓటీటీలోకి యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ 'పతంగ్'..




సికింద్రాబాద్ బస్తీ నేపథ్యం మరియు గాలిపటాల పోటీల ఇతివృత్తంతో తెరకెక్కిన యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ 'పతంగ్' ఇప్పుడు ఓటీటీ విడుదలకు సిద్ధమవుతోంది. గతేడాది డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం, తనదైన శైలిలో ప్రేక్షకులను అలరించి ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో సందడి చేసేందుకు ముస్తాబవుతోంది. ప్రముఖ ఓటీటీ వేదిక సన్‌నెక్స్ట్ ఈ సినిమా డిజిటల్ హక్కులను దక్కించుకోగా.. జనవరి 30 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కాబోతుంది. ప్రముఖ నిర్మాత డి. సురేష్ బాబు సమర్పణలో ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ముక్కోణపు ప్రేమకథను వినోదాత్మకంగా వెండితెరపై ఆవిష్కరించింది. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, వంశీ పూజిత్, ప్రణవ్ కౌశిక్ ప్రధాన పాత్రల్లో నటించగా, స్టార్ డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ మరియు ఎస్.పి. చరణ్ కీలక పాత్రలు పోషించడం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

ఈ సినిమా కథ విషయానికి వస్తే.. విస్కీ (వంశీ పూజిత్), అరుణ్ (ప్రణవ్ కౌశిక్) చిన్నప్పటి నుంచి ప్రాణ స్నేహితులు. దాదాపు 12 ఏళ్ల వీరి స్నేహంలోకి ఐశ్వర్య (ప్రీతి పగడాల) అనే అమ్మాయి ప్రవేశిస్తుంది. ఐశ్వర్య పట్ల ఇద్దరికీ ఇష్టం ఏర్పడడంతో వీరి స్నేహంలో చిన్నపాటి గ్యాప్ వస్తుంది. ఈ ముక్కోణపు ప్రేమకథకు ఒక స్పష్టమైన ముగింపుని ఇవ్వడం కోసం, హీరోలు ఇద్దరూ పతంగుల పోటీని ఎంచుకుంటారు. మరి ఈ పోటీలో ఎవరు గెలిచారు? చివరికి ఐశ్వర్య ఎవరిని వరించింది? అనేదే ఈ సినిమా కథ.




## ఉస్తాద్ భగత్ సింగ్ వచ్చేది అప్పుడే..


### సమ్మర్‌ని టార్గెట్ చేసిన పవర్ స్టార్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'ఉస్తాద్ భగత్ సింగ్' పై అభిమానుల్లో భారీ అంచనాలే ఉన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్‌లు ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లింప్స్‌లు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూ సినిమాపై హైప్‌ను మరింత పెంచాయి.ఇప్పటికే షూటింగ్ దాదాపుగా పూర్తికావడంతో, ఈ సినిమాను ఎప్పుడు థియేటర్లలోకి తీసుకువస్తారన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలోనే 'ఉస్తాద్ భగత్ సింగ్' విడుదల తేదీకి సంబంధించి ఓ క్రేజీ టాక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రాన్ని మార్చి 26న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే తేదీకి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన 'పెద్ది' సినిమా కూడా విడుదల కావాల్సి ఉండటంతో, ఆ చిత్రం వాయిదా పడే అవకాశాలున్నాయి. ఒకవేళ అదే తేదీకి పవన్ కళ్యాణ్ సినిమా ఫిక్స్ అయితే, ఉస్తాద్ భగత్ సింగ్‌కు బాక్సాఫీస్ వద్ద అనుకూలమైన రిలీజ్ డేట్ దొరికినట్టేనని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత పవన్ కళ్యాణ్?హరీష్ శంకర్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో, ఈ ప్రాజెక్ట్‌పై అభిమానుల అంచనాలు పీక్స్‌లో ఉన్నాయి. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా, అయనంక బోస్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. ఉజ్వల్ కులకర్ణి ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు.

# ఓటీటీలోకి 'ధురంధర్'..



బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్లతో సెన్సేషన్ సృష్టించిన రణ్‌వీర్ సింగ్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్' ఇప్పుడు డిజిటల్ సందడికి సిద్ధమైనట్లు తెలుస్తుంది. గతేడాది డిసెంబర్ 5న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ. 1300 కోట్లకు పైగా వసూళ్లను సాధించి సరికొత్త చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. 'ఉరి' ఫేమ్ ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ యాక్షన్ డ్రామా రికార్డు కలెక్షన్లను సాధించింది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతున్నట్లు తెలుస్తుంది. ప్రముఖ ఓటీటీ సంస్థ 'నెట్‌ఫ్లిక్స్' ఈ సినిమా హక్కులను రికార్డు ధరకు దక్కించుకోగా.. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా జనవరి 30 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు బీ టౌన్ నుంచి వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతున్నట్లు తెలుస్తుంది. థియేటర్లలో కేవలం హిందీలో మాత్రమే విడుదలైన ఈ చిత్రం, ఓటీటీలో మాత్రం తెలుగు, తమిళం, కన్నడ మరియు మలయాళ భాషల్లో కూడా అందుబాటులోకి రాబోతున్నట్లు సమాచారం.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


## క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్మించడమే కాసానికి నివాళి

**కాసాని వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత న్యూస్.**

క్షేత్ర స్థాయిలో ప్రజా పోరాటాలు నిర్మించడమే కాసానికి ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు.స్థానిక మంచికంటి భవన్లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభ జరిగింది.ముందుగా కాసాని చిత్ర పటానికి మచ్చ వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాయితీగా చివరి శ్వాస వరకు ఎర్రజెండా నీడలో పని చేసిన కాసాని నేటి తరానికి ఆదర్శమని అన్నారు.అత్యంత నిరాడంబర జీవితం కమ్యూనిస్టు విలువలు పాటించిన గొప్ప కమ్యూనిస్టు యోధుడు కాసాని అని కొనియాడారు. ఇళ్ల స్థలాల పోరాటం ద్వారా పదిహేనువేల మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించిన ప్రజా పోరాట యోధుడని అన్నారు. ఈ పోరాటంలో జైలుకి సైతం వెళ్ళారని గుర్తుచేశారు.ప్రస్తుతం పాలక ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడం,దోపిడి లేని సమాజం కోసం పోరాటం చేయడమే కాసానికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.అనంతరం నివాళి అర్పిస్తూ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు ఐఎన్టియుసి జిల్లా నాయకులు జలీల్ ఇఫ్టు జిల్లా నాయకులు సంజీవ్ సిపిఎం సీనియర్ నాయకులు కేహెచ్ ప్రసాద్ లు మాట్లాడారు.

## సిపిఎం లక్ష్మీదేవిపల్లి మాజీ మండల కార్యదర్శి యు నాగేశ్వరరావు మృతికి సంతాపం



సిపిఎం లక్ష్మీదేవి పల్లి మండల కార్యదర్శిగా పనిచేసిన ఉబ్బనపల్లి నాగేశ్వరరావు అనారోగ్యంతో మరణించారు వారి మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం తెలియజేసింది. మరణం తర్వాత కూడా తన తన దేహం సమాజానికి ఉపయోగపడాలని వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలకు తన దేహాన్ని అప్పగించిన నాగేశ్వరరావు జీవితం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. నాగేశ్వరావు మృతి సిపిఎంకు తీరనిలోటని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ కే బ్రహ్మాచారి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిలకర పద్మ , రమేష్ , గద్దల శ్రీను , నాయకులు కాలంగి హరికృష్ణ, ఎమ్మెస్ ప్రకాష్ , రమేష్ బాబు ,జలాల్ , బాలకృష్ణ , రఘు నసూర్ తదితరులు పాల్గొన్నారు.

# పుర పోరుకు జనసేన రెడీ

**జనసేన పార్టీ మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్**

**ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :**

వనపర్తి జిల్లా కేంద్రంలోని సితార గ్రాండ్ ఫంక్షన్ హాల్లో జనసేన పార్టీ రాష్ట్ర యూత్ వింగ్ అడ్ హాక్ కమిటీ సభ్యుడు, వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా ముఖ్య నాయకులతో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మున్సిపల్ ఎన్నికల కో- ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో వనపర్తి, కొత్తకోట, అమరచింత, పెబ్బేరు,ఆత్మకూర్ మున్సిపాలిటీల నుండి నాయకులు, మున్సిపల్ అభ్యర్థులు హాజరయ్యారు. సుమారు యాభై మంది యువత పవన్ కళ్యాణ్ ఆశయాలు మరియు పార్టీ సిద్ధాంతాలు మెచ్చి పార్టీలో చేరటం జరిగింది, వారిలో కొందరు రాబోయే మున్సిపల్ ఎన్నికలలో మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీకి సంసిద్ధమయ్యారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ పార్టీని బలంగా ముందుకు తీసుకొని వెళ్ళాలి అని జనసేన పార్టీలో యువతకు, విద్యావంతులకు, ప్రాధాన్యత ఉంటుంది అని, నిత్యము ప్రజలలో సేవాదృక్పథంతో మరియు జాతీయభావముతో సేవ చేసుకుంటూ ఉండాలని వనపర్తి జిల్లా పరిధిలోని మున్సిపాలిటీలలో జనసేన జెండా ఎగరవేస్తాము అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లాలోని జనసేన నాయకులు సురేష్ యాదవ్, కొడిగంటి సాయి, విజయ్, శరత్, కృష్ణ, రాములు, శ్యామ్, శ్రీను, ఆంజనేయులు, రాజశేఖర్, కావ్య, కురుమూర్తి, మద్దిలేటి, సాయికృష్ణ, గణేష్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ది సింగరేణి ఉత్తమ అధికారులు, ఉద్యోగులు వీరే

**77 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నేడు ప్రశంస పత్రాలు అందజేత**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**



77వ గణతంత్ర దినోత్సవ సందర్భముగా సత్తుపల్లి సింగరేణి ఏరియాలో ఎంపికైన ఏరియా ఉత్తమ అధికారి ,ఉద్యోగి (సెంట్రల్ ప్రోగ్రాం) మరియు గనుల వారిగా ఉత్తమ ఉద్యోగులు ప్రసంశా పత్రాలు అందుకోనున్నారు.77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సత్తుపల్లి ఏరియాకు గాను (సెంట్రల్ ప్రోగ్రాం) కు ఏరియా ఉత్తమ అధికారిగా జెవిఆర్ ఓసి.ఎ౨ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్ ఎంపిక కాగా ఉత్తమ ఉద్యోగిగా కాట్ల వెంకటేశ్వర్లు, ఈపి ఆపరేటర్, జెవిఆర్ ఓసి.ఎ౨ ఎంపిక అయ్యారు. మరియు గనుల వారి ఉత్తమ ఉద్యోగులుగా పల్లివేల సూర్య ప్రకాశ రావు, హెడ్ ఓర్మెన్, జెవిఆర్ ఓసి.ఎ౨, నీల్లపాల రామా రావు, ఎలక్ట్రీషియన్ (ఓసిపి), జెవిఆర్ ఓసి.ఎ౨, కేడం కోటేశ్వర్, కన్వేయర్ ఆపరేటర్, కిష్టారం ఓసీ, గంగాధరణి నాగేశ్వర్ రావు. హెడ్ ఓర్మెన్, కిష్టారం ఓసి, అయులూరి ప్రభు శేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్, జె.వి.ఆర్.సి.హెచ్.పి ఎంపిక చేయడం జరిగింది. వీరికి ఈ నెల 26న జనరల్ మేనేజర్ కార్యాలయం సత్తుపల్లి నందు ఉదయం 09.30గంటలకు జరుగు 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ చేతులమీదుగా సన్మానం జరుగును.అలాగే సత్తుపల్లి ఏరియా ఉత్తమ అధికారిగా జెవిఆర్ ఓసి.ఎ౨ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్ కి మరియు ఉత్తమ ఉద్యోగిగా కాట్ల వెంకటేశ్వర్లు, ఈపి ఆపరేటర్, జెవిఆర్ ఓసి.ఎ౨ కి సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ ఫంక్షన్ లో జరుగు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో సింగరేణి కాలరీస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డి. కృష్ణ భాస్కర్ ఐఎఎస్ చే సన్మానం జరుపబడును అని మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటనలో జిఎం కార్యాలయ సిబ్బంది తెలిపారు.

## ఆసిఫాబాద్ వాసి రాధాకృష్ణ చారికి మహానంది పురస్కారం



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:**

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన. కవి,రచయిత,జర్నలిస్ట్ చిలుకూరి రాధాకృష్ణ చారికి మహానంది అవార్డు లభించి ంది. తెలుగు ఇండియన్ కల్చర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు వెలుగు సాహితి వేదిక వారి ఆధ్వర్యంలో వరంగల్ లో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి ఉత్సవాలు 2026 అవార్డ్స్ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం లో భాగంగా 24వ తేదీన సోమవారం ప్రెస్ క్లబ్ వరంగల్ వారు నిర్వహించిన సాహితి అవార్డుల మహోత్సవంలో, సాహితి రంగం, పత్రిక రంగం, సేవా రంగంలో ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ అవార్డును అందచేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య. ప్రముఖ హాస్య నటులు ఆర్ ఎస్.నంద రాధాకృష్ణ చారికి మహానంది పురస్కరం, జ్ఞాపిక, ప్రశంస పత్రం అందించి శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు,

# రూ.3 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

మహబూబ్ నగర్ నగరంలోని పాత పాలమూరు బాలాజీనగర్ ప్రాంతంలో రూ. 3 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాత పాలమూరు ప్రాంతంలో పెరుగుతున్న జనాభా, గృహ నిర్మాణాలు, వాణిజ్య కార్యకలాపాల నేపథ్యంలో విద్యుత్ అవసరాలు గణనీయంగా పెరిగాయని తెలిపారు. ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ సబ్ స్టేషన్ను మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ విద్యుత్



సబ్ స్టేషన్ పూర్తయితే తక్కువ వోల్టేజ్ సమస్యలు, తరచూ విద్యుత్ అంతరాయాలు పూర్తిగా తగ్గి, ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ను అభివృద్ధి, మౌలిక వసతులు, ప్రజా సంక్షేమం తో పాటు విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి ప్రాథమిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రతి ప్రాంతానికి సమాన న్యాయం జరిగేవిధంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ. భీమానాయక్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్.పి. వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్ధారం సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లంగారి భరత్ కుమార్, ఎర్రుల నాగరాజు, సంగీత శంకర్, పాపగల్ల రాజు, రమేష్ బాబు, లక్ష్మణ్, టి. నాగయ్యతో పాటు విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ శిలాఫలకం ధ్వంసంపై దళిత సంఘాల ఆగ్రహం

**నెక్కొండలో భారీ ధర్నా..**

**నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్**

**చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం**

**దళిత నేతల హెచ్చరిక**



**నర్సంపేట అక్షిత ప్రతినిధి :**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ శిలాఫలకాన్ని అసాంఘిక శక్తులు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం నెక్కొండ మండల కేంద్రంలో దళిత సంఘాలు గర్జించాయి. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నాలో నేతలు నిందితులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి కొంగర సూర్యారావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు సంయుక్తంగా మాట్లాడారు. మహనీయుల శిలాఫలకాలపై దాడులు చేయడం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీయడమేనని తీవ్రంగా ఖండించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, దళితుల పట్ల ఇంకా వివక్ష కొనసాగడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతిని ఓర్వలేకనే కొందరు ఇటువంటి వికృత చేష్టలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.విగ్రహాలకు, శిలాఫలకాలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలమయ్యాయని వారు ఆరోపించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత కవి మందుల పరమాత్మ, నాయకులు జన్ను రవి, ఎర్ర ప్రభాకర్, బొల్లెపల్లి శ్రావణ్, మాంకాల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల హక్కుల కొరకు పని చేస్తా :సర్పంచ్ దున్న శ్రీనివాస్.



**నడిగూడెం, అక్షిత న్యూస్**

గ్రామంలో పిల్లల విద్యపై ప్రత్యేక దృష్టి పెడతానని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు.గతంలో తనతో పాటు బాలల హక్కుల పరిరక్షణకై నియోజకవర్గ స్థాయిలో పని చేసిన సహచర మిత్రులు ఆయనను ఆదివారం నడిగూడెం గ్రామ పంచాయితి నందు ఘనంగా సన్మానిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలకర్మిక వ్యవస్థ, పిల్లల హక్కుల కొరకు మీతో కలసి పని చేస్తానని తెలిపారు. సన్మానిచ్చిన సి ఆర్ పి ఫ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.సహచర మిత్రులు మాట్లాడుతూ మాట్లాడుతూ గతంలో నిరంతరం పిల్లల కోసం పని చేసినటువంటి ఆలోచన కలిగి ఉన్న వారు కాబట్టి మండలం లోని ప్రతి గ్రామం పంచాయితిలో పిల్లల గురించి చర్చించాలని వారి అవసరాలకు కొంత బడ్జెట్ ను కేటాయించే విదంగా ప్రత్యేక చోరవ తీసుకోవాలని సర్పంచ్ ని కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్.పి రామయ్య మొలుగూరి గోపి నూకపంగు ఈదయ్య కంభంపాటి శ్రీనివాస్ నోసిన కోటయ్య కాంపాటి శ్రీనివాస్ బుర్ర సైదులు నూకపంగు వెంకటేశ్వర్లు కేతేపల్లి శ్రీను బాణాల అబ్రహం వీరబాబు గురవయ్య గోపి శ్రీను నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మూవీ, టీవీ, డిజిటల్ ఆర్టిస్టుల కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది

**జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్..**



**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి..**

తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలకు నా వంతు సహాయ సహకారాలు అందించడానికి నేనెప్పుడూ ముందుంటానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హామీ ఇచ్చారు.ఆదివారంతెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ సర్వసభ్య సమావేశం మోతి నగర్ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించిన్న దానికి ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్,రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి విచ్చేశారు.అనంతరం తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ కళాకారుల యూనియన్ అధ్యక్షులు రాజశేఖర్ మాట్లా డుతూ..యూనియన్ కళాకారుల అభివృద్ధి కోసం,వారికున్న ఇబ్బందులను సావధానంగా విని యూనియన్ కు ఉన్న సమస్యలను సభ వేదికగా ప్రసంగించారు.అంతేకాకుండా యూనియన్ కు సొంత స్థలము కేటాయించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సహకారం ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు. అనంతరం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ..తెలంగాణ మూవీ, టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పరిష్కరించడం జరుగుతుందన్నారు.దీంతోపాటు కళాకారుల కోసం పక్క భవన నిర్మాన కోసం స్థలం కేటాయించి నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు.దాంతోపాటు భావన నిర్మాణానికి సొంత విరాళాన్ని ఇస్తానని సభాముఖంగా ఆయన తెలిపారు.అందుకు యూనియన్ సభ్యులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.అనంతరం రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి మాట్లాడుతూ..మీ యూనియన్ అభివృద్ధి కోసం సొంత స్థలం కోసం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.ఈ విషయంపై సర్వే చేయించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ప్రెసిడెంట్ రాజశేఖర్ జనరల్ సెక్రెటరీ నూకరాజు,ఆల్ కమిటీ చైర్మన్ నందూరి రాము,ఎస్ఆర్ఎస్ ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాథోడ్,ఆర్గనైజ్ సెక్రెటరీ కేపీ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ రామ్మోహన్,జాయింట్ సెక్రెటరీ రజిని,శ్రీకాళ,ఈసీ కమిటీ సభ్యులు సౌదామిని,మాధురి, పద్మ,నాగమణి,వర్షిత,మలాది కుటుంబ శర్మ,వాలి సత్యప్రకాష్, ,సంజీవరావు,అకెళ్ళ గోపాలకృష్ణ,ర్యాలీ మోహన్ రావు, వెంకటేశ్వర రావు,పిఆర్ఓ గోంగూర శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# సేవకు గుర్తింపు బూసా ఫిలిం అవార్డు



బచ్చు రాముకు బూసా ఫిలిం అవార్డు అందజేసిన బాబు మోహన్

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఎల్ ప్రసాద్ స్టూడియోలో బూసా విజేత అవార్డ్స్ ఫంక్షన్ కు సినీ నటుడు బాబు మోహన్ పాల్గొని అవార్డులు అందజేశారు. వనపర్తి పట్టణానికి బచ్చు రాము చేసిన సేవలను గుర్తించి బూసా ఫిలిం అవార్డుకు ఎంపికైన ఈ అవార్డును నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. సినీ నటుడు బాబు మోహన్ బచ్చు రామును మీరు చేసిన సేవల గురించి రెండు మాటలు మాట్లాడాలని కోరగా బచ్చు రాము మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీలోని కార్మికులు పట్టణాన్ని ఉదయం ఐదు గంటల నుంచి అందంగా రోడ్లు శుభ్రం చేయడం, మోరీలు క్లీన్ చేయడం చుట్టుపక్కల పరిసరాలను శుభ్రం చేసిన కార్మికులకు నేను రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి చేతుల మీద వారికి లక్ష రూపాయలతో చీరలు మరియు పురుషులకు ప్యాంటు షర్టు కార్మికులకు అందరికీ బట్టలు ఇప్పించాను. రాత్రి ఒంటిగంటకు సిలిండర్ పేలినప్పుడు తన ప్రాణాలను లెక్క చేయకుండా వారి కుటుంబాన్ని కాపాడం జరిగిందన్నారు.

## జూపల్లి సత్యనారాయణ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి**



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:**

ఇటీవల మృతి చెందిన శామీర్ పేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి సత్యనారాయణ దశదిన కర్మ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. శామీర్ పేట్ లోని ఆయన నివాసం వద్ద ఆదివారం జూపల్లి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, ఏ బ్లాక్ మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు సింగరేణి పోచయ్య, శామీర్ పేట్ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు యాష్కీ శంకర్ గౌడ్, కట్ట మైసమ్మ దేవాలయం చైర్మన్ మహేందర్ యాదవ్, శామీర్ పేట్ సొసైటీ మాజీ వైస్ చైర్మన్ ఐలయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలరాజ్ గౌడ్, మేకల రవీందర్ రెడ్డి, సోగడ బాల్ రాజు, నాగ రాజు, కుమార్ యాదవ్, చిన్న రమేశ్, వెంకట్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేశ్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు ప్రాధాన్యం ప్రతి ఒక్కరూ గుర్తించాలి

## జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :**





ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధమని, మంచి సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. ఆదివారం వనపర్తి జిల్లా ఐడిఓసి మీటింగ్ హాల్‌లో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం రిపబ్లిక్ డే కి ఒక రోజు ముందు అంటే జనవరి 25, 1950న ఏర్పడిందని, అందుకే ప్రతి ఏటా ఈ రోజున జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధమని, మంచి సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇందుకోసం ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్ ద్వారా కూడా సులభంగా నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం 5.06 లక్షల మంది ఓటర్లు ఉన్నారని, అందులో సగానికి పైగా మహిళా ఓటర్లు ఉన్నారని తెలిపారు. మహిళలు ఓటింగ్ ప్రక్రియలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన అభినందించారు. మై ఇండియా మై ఓట్ అనే ఇతివృత్తంతో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల యాదయ్య మాట్లాడుతూ మంచి సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్క ఓటు కీలకమని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన వారు ఫామ్ 6 ద్వారా దరఖాస్తు చేసుకుని ఓటు హక్కును పొందవచ్చని తెలిపారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని, అంతేకాకుండా దాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా తయారీ మరియు ఎన్నికల విధుల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. అదేవిధంగా వికలాంగ ఓటర్లకు, సీనియర్ సిటిజన్ ఓటర్లకు, ట్రాన్స్ జెండర్ ఓటర్లకు, 18 ఏళ్ల నుండి కొత్తగా ఓటు హక్కు కలిగిన ఓటర్లను సన్మానించారు. అంతకుముందు, ఓటర్లలో అవగాహన కల్పించేందుకు మర్రికుంట లోని తెలంగాణ గిరిజన సంక్షేమ పాఠశాల నుండి ఐడిఓసి వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల అధికారులు, ఎన్నికల అధికారులు, తహసిల్దార్లు, సీనియర్ సిటిజన్ ఓటర్లు, విద్యార్థులు, కొత్త ఓటర్లు, వికలాంగ ఓటర్లు, తదితరులు పాల్గొన్నారు.



# మీరంతా మరో మిథాలీ రాజ్ కావాలి

## క్రీడా స్ఫూర్తితో ఆడుతూ ముందుకు సాగండి

## ఖమ్మం గడ్డపై ఇందిరాగాంధీ సీనియర్ మహిళ టి 20 జాతీయస్థాయి మహిళా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ అభినందనీయం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



క్రీడా స్ఫూర్తితో ఆడి ముందుకు సాగుతూ మీరంతా మరో మిథాలీ రాజ్ కావాలని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాల మైదానంలో ఇందిరాగాంధీ సీనియర్ మహిళ టి 20 జాతీయస్థాయి మహిళా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని వారన్నారు. తొలుత క్రీడాకారుల పరిచయ వేదిక అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిక్కిలినేని నరేందర్ మాట్లాడారు. ఖమ్మం జిల్లా ఉద్యమాలు కళాకారులు క్రీడాకారులకు నిలయమని ఖమ్మం జిల్లా చైతన్య వంతమైన జిల్లా అని తమ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ క్రీడా హబ్ గా తీర్చిదిద్దుతుందని వారన్నారు. ఖమ్మం జిల్లాలో గ్రామీణ స్థాయి క్రీడాకారుల నుంచి మొదలుకొని రాష్ట్రస్థాయి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారిని వారి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శింపచేశారని ఏ డబ్ల్యూ టీ 20 సిఏ ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కోచ్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్ సారథ్యంలో జాతీయస్థాయి మహిళా క్రికెట్ పోటీలు ఖమ్మం గడ్డపై జరపడం హర్షనీయమని వారన్నారు. పలు రాష్ట్రాల నుంచి క్రికెట్ క్రీడపై ఉన్న మక్కువతో జాతీయస్థాయిలో తమ క్రీడా నైపుణ్యాన్ని చాటుకునేందుకు ఇక్కడి వరకు రావడం సాధారణ విషయం కాదని ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఇండియా తరఫున రిప్రజెంట్ చేసే స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈటోర్నమెంట్ నిర్వహణలో ముందుకు వచ్చిన ప్రతి దాతలకు రాజస్థాన్ మార్బుల్స్ ఇతర దాతలందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని వారన్నారు. ఈ క్రికెట్ క్రీడలో ప్రతి ఒక్కరు మరో మిథాలీ రాజ్ కావాలని ఆ దిశగా తమ క్రీడా పటిమను చూపాలని వారు కోరారు. తొలుత జాతీయ గీతంతో క్రీడ పోటీల నిర్వహణ ప్రారంభం కాగా క్రీడాకారులను వారు పరిచయం చేసుకొని టాస్ వేయగా తమిళనాడు వర్సెస్ ఉత్తరప్రదేశ్ జట్లలో టాస్ గెలిచిన ఉత్తరప్రదేశ్ జట్టు బ్యాటింగ్ ను ఎంచుకుంది. తమిళనాడు జట్టుపై ఉత్తరప్రదేశ్ జట్టు విజయం సాధించింది. నాలుగు కెమెరాలతో డి ఎన్ బి న్యూస్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారాలు జరిగాయి. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించిన వారిలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు నాగుల్ మీరా కాంగ్రెస్ పార్టీ శ్రీధర్ మహిళా నాయకురాలు సుగుణ రాజస్థాన్ మార్బుల్స్ అధినేత గుజ్జర్ బావర్ జి నిర్వాహకులు ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ కన్వీనర్ మహమ్మద్ మతిన్ ఆలిండియాటి 20 ఉమెన్ క్రికెట్ అసోసియేషన్ డైరెక్టర్ సందీప్ ఆర్య కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ సీనియర్ నాయకులు చోటేబాబా ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి అఫీషియల్ అంపైర్స్ నైనా ప్రియా సంస్కృతి సయ్యద్ పైసల్ అహ్మద్ సీనియర్ జర్నలిస్టు షేక్ జానీపాషా టిడబ్ల్యూ జెఎఫ్ ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు ప్రజాయుధం

## తహసీల్దార్ శ్రీనివాస్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

జాతీయ ఓటర్ల దినోత్సవనీ పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలో ఆదివారం ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి పాఠశాల, కళాశాల విద్యార్థులతో సబ్ కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, విద్యార్థుల ర్యాలీని సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ కార్యాలయం వద్దకు చేరుకొని ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, రెవిన్యూ, విద్యా శాఖ, విద్యార్థులతో తహసీల్దార్ పి.శ్రీనివాస్ ఓటు వినియోగంపై చేసుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అమిత్ మాట్లాడుతూ ఏ ఎన్నిక జరిగిన ఓటు సద్వినియోగం చేసుకోవాలని, సుపరిపాలకులను ఎన్నుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధ్యాధికారి ఎం.ధర్మనాయక్, సీనియర్ అసిస్టెంట్ ఎండి.అబ్బాస్, జూనియర్ అసిస్టెంట్ ఎండి.జమాల్, హెచ్చడబ్ల్యూఓ ఎండి.జానిమియా ఆర్ఐ రామకృష్ణయ్య, ఉపాధ్యాయులు కృష్ణకాంత్ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డులో సభ్యత్వం కలిగి ఉండాలి

## బిల్డింగ్ పెయింటింగ్ కార్మికునికి ఆర్థిక చేయూత



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కార్మికులందరూ సంక్షేమ బోర్డులో సభ్యత్వం కలిగి ఉండాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం స్థానిక స్థానిక బిల్డింగ్ పెయింటింగ్ అడ్డా వద్ద సుందర్ నగర్ కు చెందిన పెయింటర్ యాట కలమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులందరూ సిఐటియు సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. ఆపద సమయంలో సంఘం ఆదుకుంటుందన్నారు. కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం బలమైన పోరాటాలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, బిఎం.నాయుడు, యాదగిరి, మంద రాజు, యూనియన్ అధ్యక్షులు పాషా, గోవర్ధన్ రెడ్డి, ఎస్పీ నాయక్, బుచ్చిబాబు, కలమ్మ, వెంకటమ్మ, ఎల్లమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు.

# రాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## దేవరకద్ర ఎమ్మెల్యేకు మహేందర్ నాయుడు విజ్ఞప్తి

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :**



గత 35 సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేసి అనారోగ్యంతో శనివారం మరణించిన అజ్జకొల్లు గ్రామానికి చెందిన కావాలి రాజు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి బీసీ పొలిటికల్ జెఏసి మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా డబ్బులు లేక చికిత్స చేయించుకోలేక చనిపోవడం జరిగిందని,ఆయన భార్య వికలాంగురాలని, వీరికి కుమారుడు, కూతురు ఉన్నారని, వీరికి ఉండటానికి ఇల్లు కూడా లేదన్నారు. వీరి కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలతో పాటు అధికారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేని కోరారు. అవసరాల కోసం పార్టీలు మారుతున్న కాలంలో కూడా కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా సేవలు అందించిన వ్యక్తి అని,పార్టీలు మారకుండా నిక్కచ్చిగా కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా పార్టీ కోసం పనిచేసిన వ్యక్తి అన్నారు. ఎమ్మెల్యే స్పందించి కావాలి రాజు కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.

# కొమురవెల్లి దేవాలయకు వచ్చే భక్తులకు మంచి వసతులు కల్పించాలి



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

ఈ వో వెంకటేష్ కి రిప్రెంటేషన్‌కొబ్బరికాయ టెండర్ కి లోబడి భక్తులకు టెండర్ దారులు అమ్మాలి టెంపుల్ పరిధిలో పరిశుభ్రత పాటించాలి కొమురవెల్లి టెంపుల్ పరిధి లో గల సమస్యలతో కూడిన మెమొరండం ఇచ్చినఅనంతరంమండల కార్యదర్శి తాడూరి రవీందర్ అనంతరం మాట్లాడుతూ కొబ్బరికాయల రేటు50 రూపాయలు అమ్ముతున్నారు, 30 రూపాయలు కు బోర్డు ఏర్పాటు చేసి మైక్ లో అనౌన్స్ చేయాలి మల్లన్న కోరమీసాలు అధిక ధరలతో అమ్ముతున్నారు ధరలను కట్టడి చేయాలి. కొమురవెల్లి దేవస్థానం భక్తుల విలువలను కాపాడాలి.దేవాలయం పరిధిలో అన్ని రోడ్లలో శుభ్రపరిచి బ్లీచింగ్ వేయించి భక్తులను ఆదుకోవాలి.టెంపుల్ పరిధిలో ఉన్నటువంటి దేవాలయం రూములను భక్తులకు అందుబాటులో ఉంచాలి. వృద్ధులకు వికలాంగులకు లిఫ్టు అందరికీ అందుబాటులో ఉంచాలి. కొమరవెల్లి మల్లన్న దేవాలయ భూములను కబ్జా చేసిన వారి నుండి విడిపించి మల్లన్న భూమిగా బోర్డు పెట్టించాలి. దేవాలయం పరిధిలో కెనాల్ కాల్వగుండా లైట్స్ ఏర్పాటు చేసి సీసీ రోడ్డు సాంక్షన్ కోసం మరమ్మత్తుల చేపట్టి చుట్టుపక్క గ్రామాలకు ఇబ్బంది కలగకుండా చూడాలి. కొమురవెల్లి దేవస్థాన పరిధిలో ఫోన్లు కలవకుండా ఇబ్బంది. జరుగుతుంది సంబంధిత నెట్వర్క్ కోసం టవర్స్ ఏర్పాటు చేసే విధంగా ఆయా కంపెనీలకు ఆదేశించాలి. దర్శనం లైన్లలో ఫ్యాన్లను ఏర్పాటు భక్తుల కు ఇబ్బంది కలగకుండా చూడాలి.దాసారం గుట్ట భూమిని కొనుగోలు చేసి కొమరవెల్లి దేవస్థాన విలువలను పెంచే విధంగా ప్రభుత్వం చూడాలి.

కొమురవెల్లి దేవాలయ అన్నదాన కార్యక్రమాన్ని మైక్ ద్వారా అనౌన్ చేసి టైం టేబుల్ బోర్డులను ఏర్పాటు చేయించాలి. కొమురవెల్లి కమాన్ దగ్గర పర్మినెంట్ మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలి. కొమరవెల్లి కమాన్ నుండి దేవాలయ వరకు స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలి. ఎల్లమ్మ గుడి దగ్గర సులభ కాంప్లెక్స్ ఏర్పాటుచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలిపై సమస్యలన్నీ పరిష్కరించి కొమురవెల్లి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా చూసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ తేలు ఇస్తారీ,సిపిఎం మండల నాయకులు పుల్లంపల్లి సాయిలు,బక్కిలి బాలకిషన్,సార్ల యాదయ్య,కానూగుల రాజు, శ్రవణాచారి,రవీందర్,కర్రోల లెనిన్ రాజ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై సిపిఐ నిరంతర పోరు

## మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీకి సిద్ధం

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**



ప్రజా సమస్యలు పరిష్కారం కోసం సత్తుపల్లిలో పేదల సమస్యలు, కార్మికుల సమస్యలు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయనున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు తెలిపారు. సిపిఐ సత్తుపల్లి పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం విశ్వశాంతి స్కూల్ లో టౌన్ కమిటీ సభ్యులు ఎస్కే రహ్మతుల్లా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సింగు నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సిపిఐ కలిసి పనిచే చేయడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయని అదే ఒరవడి కొనసాగించాలని తద్వారా మున్సిపాలిటీల్లో కూడా మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉందని అందుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు రావలసిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కలిసి వస్తే ఆ పార్టీతో కలిసి పని చేస్తామని లేదంటే కలిసివచ్చే భావసారూప్యతగలిగిన పార్టీలతో కలిసి ముందుకు వెళతాం అని వివరించారు. సత్తుపల్లి పట్టణంలో ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు,ముఖ్యంగా సింగరేణి నిర్వాసితుల సమస్యలపై సిపిఐ అనేక పోరాటాలు నిర్వహించిందని అదేవిధంగా పట్టణంలో అనేక రంగాల కార్మికుల్లో సిపిఐ ప్రజాసంఘాలు విస్తరించి పనిచేస్తున్నాయని ఫుట్పాత్ వ్యాపారులు, ఆటో కార్మికులు, తాపీ వర్కర్స్,పెయింటింగ్ వర్కర్స్, మధ్యాహ్న భోజన వర్కర్స్ ఇంకా అనేక రంగాల్లో విస్తరించి పని చేస్తున్న సిపిఐ పార్టీని ఎన్నికల్లో గెలిపించి మున్సిపాలిటీకి పంపడం ద్వారా ప్రజా సమస్యలపై ఇంకా మాట్లాడే అవకాశాన్ని కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పట్టణంలో ఇప్పటికే ఆరు వార్డులు గుర్తించామని ఇంకా రెండో మూడో గుర్తించి వీటిల్లో పోటీచేయడానికి సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, సత్తుపల్లి పట్టణ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ, టౌన్ కమిటీ సభ్యులు ఎస్కే రహ్మతుల్లా, రామారావు, మండల కమిటీ సభ్యులు బసవయ్య,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్, పద్మావతి లను దూషించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం పై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు డీఎస్పీకి పిటీషన్.



**కోదాడ అక్షిత ప్రతినిధి**

మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి లను దూషించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు ఆదివారం మూకుమ్మడి గా వెళ్లి డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి కి పిటీషన్ అందజేసారు. ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తుల పై ఇష్ట మైన రీతి లో మాట్లాడి ,వారి స్థాయిని కించ పరచడమే కాకుండా, నియోజకవర్గ ప్రజల మనోభావాలు దెబ్బ తీసేవిధంగా ఉన్నాయని పిటిషన్ లో వెల్లడించారు. శాంతి యుతంగా ఉన్న కోదాడ లో ఒక మాజీ ప్రజా ప్రతినిధి అయి ఉండి అలజడులు సృష్టించే విధంగా ఉన్న ఆయన తీరుపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. గతం లో కూడా పలుసార్లు ఇటువంటి వ్యాఖ్యలు చేశారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల శ్రీనివాసు ,రావెళ్ల కృష్ణారావు, ఎండి కాజా భాయ్ ,తిపిరి శెట్టి రాజు, వేమూరి విద్యాసాగర్ , నెమ్మాది దేవమణి ప్రకాష్ బాబు ,తిప్పని శ్రీనివాస్ చామర్తి బ్రహ్మం ముస్తఫా, వంగవీటి శ్రీనివాసరావు, ఏసు పాదం ,మల్లు నాగిరెడ్డి మల్లు వెంకట్ రెడ్డి , బోలి శెట్టి రాము, కుర్రి గోపయ్య ,ఎస్కే పాషా ,షేక్ ఇక్బాల్, సిరం శెట్టి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం



## గురువన్నపేట సర్పంచ్ బుడిగట్ జాంగిర్ గౌడ్

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలం, గురువన్నపేట గ్రామంలో గ్రామ పాలన అధికారి జీపీవో బాల్ నర్సయ్య ఆధ్వర్యంలో ఓటర్ల అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జహంగీర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ,ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని, ముఖ్యంగా యువత ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఓటర్ల హక్కులు మరియు బాధ్యతలు గురించి అవగాహన కల్పించడంతో పాటు, తొలిసారి ఓటు హక్కు పొందిన యువతను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం చివర్లో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రతి ఎన్నికలో తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకుంటామని పాల్గొన్నవారు ప్రతిజ్ఞ చేశారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



**ఆత్మకూర్(ఏం)అక్షిత న్యూస్:**

ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆత్మకూర్ స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ లావణ్య ఆధ్వర్యంలో మండల రెవిన్యూ సిబ్బంది ఆదివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా16 వ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ లో మండల అధికారులు,సీనియర్ సిటిజన్స్,ప్రజా ప్రతి నిధులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు,ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కునువినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధంతో ఓటర్లు తమకు నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించినందున,ఈ హక్కును ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఓటు హక్కు ప్రాముఖ్యత,ఔన్నత్యం గురించి యువత ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎన్నికల్లో క్రమం తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్లను,కొత్తగా నమోదైన యువ ఓటర్లకు.ఎన్నికల గుర్తింపు కార్డు అందజేశారు.ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని,స్థానిక ఎమ్మార్వో లావణ్య ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సఫీయుద్దీన్,ఆర్ ఐ మల్లికార్జునరావు,ఏఆర్ఐ వెంకటేశ్వర్లు,జిపిఓలు వీరయ్య,శ్రీనివాసచారి, రాజయ్య,సర్వేయర్స్ జూనియర్ అసిస్టెంట్లు,ప్రజాప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలి

**తహసీల్దార్ రాజ్‌కుమార్**

**నెక్కొండలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం**

**ఓటు బాధ్యతను చాటిన సీనియర్ సిటిజన్లకు సన్మానం**

**నర్సంపేట అక్షిత ప్రతినిధి:**



ఓటు హక్కు పౌరులకు రాజ్యాంగం కల్పించిన గొప్ప ఆయుధమని, దానిని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని తహసీల్దార్ వేముల రాజ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ అధ్యక్షతన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులతో ఆయన ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడు ఓటరుగా నమోదు చేసుకుని దేశ భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దశాబ్దాలుగా ఓటు హక్కును వినియోగిస్తూ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్న సీనియర్ సిటిజన్లు కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి (రామాలయ కమిటీ చైర్మన్), గోరంట్ల వీరయ్య (మాజీ ఎంపీపీ)లను తహసీల్దార్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. సీనియర్ సిటిజన్ల అంకితభావాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, జూనియర్ అసిస్టెంట్లు రాజేష్, మధు, వీఆర్వో నాగరాజు, వార్డు సభ్యులు రామరాపు శిరీష, ముద్రబోయిన శ్రీకాంత్, దేవానబోయిన విజేందర్, మౌటం మౌనిక, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం కేంద్ర మంత్రిని కలిసిన సర్పంచ్

**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:**



మండల పరిధి లింగరాజు పల్లి సర్పంచ్,ఆత్మకూరు మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ఎర్ర సోమిరెడ్డి,కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది, అనంతరం గ్రామంలో ఉన్న సమస్యల గురించి వారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది.వారు సానుకూలంగా స్పందించి త్వరలో మీ గ్రామ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు...

# శేరిలింగంపల్లి ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**ఆకార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లని మహేష్ కుమార్ ..**

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకి 77వ గణ తంత్ర దినోత్సవ సందర్భంగా హఫీజ్ పెట్ మియాపూర్ ఆకార్ అసోసియేషన్ న్యూస్ పేపర్ అధ్యక్షులు మల్లని మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగం వల్ల మన దేశానికి స్వతంత్రం వచ్చిందని దేశానికి స్వతంత్ర ఎంత అవసరమో ప్రజలు స్వేచ్ఛగా బ్రతకడానికి రాజ్యాంగం ఒక వరం లాంటిదని స్వామ్యవాద లౌకిక గణతంత్ర రాజ్యాంగా ఆవిర్భవించి నేటికీ సరిగ్గా 76 ఏళ్ళు పూర్తి చేసుకొని 77వ సంవత్సరంలో అడుగు పెడుతున్నామని అన్నారు. వారి త్యాగాలను సేవలను స్మరించుకుంటూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# హుస్నాబాద్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

**గత ప్రభుత్వంలో సతీష్ బాబు హుస్నాబాద్ కి చేసిన అభివృద్ధి శూన్యం.**

**హుస్నాబాద్ అభివృద్ధిని తెలంగాణ రాష్ట్ర నికే తలమానికం చేస్తా.**

**మీడియా సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి**



హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీని గెలిపించి జరుగుతున్న అభివృద్ధికి ప్రోత్సాహాన్ని అందించేలా నన్ను దీవించి హుస్నాబాద్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగిరేయడానికి ప్రజల నుండి ఆశీర్వాదం కోరుతున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ ఒకే అంశానికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు హుస్నాబాద్ అంటే వెంటనే స్పందించేలా తెలంగాణ రాష్ట్రానికి తలమానికం వచ్చేలా గుర్తింపు తీసుకొస్తానని ఆయన అన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో ముఖ్యంగా విద్య వైద్యం వ్యవసాయం మరియు టూరిజం రంగాలను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు.హుస్నాబాద్ పట్టణాన్ని సుందరీకరణ చేసే విధంగా టూరిజం స్పాట్ గా తీర్చిదిద్దేందుకు మరింత అహల్లాదకరంగా ఉండేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించి ముందుకు తీసుకెళుతున్నట్లు మంత్రి అన్నారు గత పది సంవత్సరాల కాలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం హుస్నాబాద్ కు చేసిన అభివృద్ధి శూన్యమని బాకీ కార్డులతో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో ఏమాత్రం అభివృద్ధి జరగలేదని ఈ రెండు సంవత్సరాల కాలంలో ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలే సాక్ష్యం అని ఈ మున్సిపల్ ఎన్నికలే దానికి నిదర్శనమని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంకచందు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తారి రవీందర్ అక్కు శ్రీనివాస్ .ధరావత్ తిరుపతి నాయక్' గట్టు రాములు ముప్పిడి రాజిరెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ రికార్డులపై భరోసా కల్పించేలా

# సర్వేయర్‌లు పని చేయాలి

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ధరణి అవకతవకలపై రాష్ట్ర వ్యాప్తంగా ఫోరెన్సిక్ ఆడిట్**

**విడతల వారీగా భూ సర్వే పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం**

**నాంపల్లి అగ్ని ప్రమాదంలో చనిపోయిన బాధితులకు 5 లక్షల రూపాయల పరిహారం**

**శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్ సర్వేయర్లకు కలెక్టరేట్ లో ధృవీకరణ పత్రాలను అందజేసిన మంత్రి పొంగులేటి**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

భూ రికార్డులపై రైతులకు భూ యజమానులకు భరోసా కల్పించేలా సర్వేయర్ లు పని చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్ సర్వేయర్లకు ధృవీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ పేద ప్రజల కష్టాలను తొలగించేందుకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ధరణి వ్యవస్థను బంగాళాఖాతంలో వేసి రైతులకు చుట్టంగా ఉండే విధంగా అద్భుతమైన భూ భారతి చట్టం ప్రవేశపెట్టామని అన్నారు.భూ భారతి చట్టం నియమ నిబంధనలు కూడా 90 రోజుల్లో ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్న విధంగా భూములకు భూ దార్ ప్రవేశపెడతామని మాట ఇచ్చామని దీని కోసం అవసరమైన మేర సర్వేయర్ లు అందుబాటులో ఉండే విధంగా వివిధ రాష్ట్రాలలో అధ్యయనం చేసి అందులో అత్యుత్తమ విధానాన్ని అవలంభించి సర్వేయర్ లను ప్రవేశపెట్టామని అన్నారు.సర్వేయర్ లుగా పనిచేసేందుకు ఆసక్తిగల 10 వేల 120 మంది అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి మొదటి విడతలో 6500 మందికి అవసరమైన శిక్షణ అందించి జెఎన్టీయూ ద్వారా నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 3511 మందికి గతంలో లైసెన్స్ లను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందజేశామని అన్నారు.రెండవ విడతలో మిగిలిన అభ్యర్థులకు శిక్షణ అందించి పరీక్షలు పెడితే 2 వేల మంది ఉత్తీర్ణత సాధించారని నేడు మన ఖమ్మం జిల్లాలో అర్హత సంపాదించిన 47 మంది అభ్యర్థులకు నేడు లైసెన్సులు ధృవీకరణ పత్రాలు అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ లను మండలాల వారీగా అందుబాటులో ఉన్న భూమి ఆధారంగా అలాట్మెంట్ చేస్తామని అన్నారు.భూములు ఉన్న రైతులకు భరోసా కల్పించే భూ భారతి చట్టం అమలు కోసం సర్వేయర్ లకు ఆధునిక సాంకేతిక వినియోగించేందుకు రోవర్స్ సామాగ్రి పంపిణీ చేస్తున్నామని అన్నారు. నక్షా లేని 5 గ్రామాలలో పైలట్ సర్వే నిర్వహించామని ఇందులో మన జిల్లాలోని ములుగుమాడు గ్రామం కూడా ఉందని మంత్రి తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా నక్షాలు లేని 413 గ్రామాలలో సర్వే పనులు మొదటి విడత క్రింద చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి జిల్లా నుంచి 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి లైసెన్స్ సర్వేయర్లు ద్వారా సర్వే చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని మంత్రి తెలిపారు.భూ సర్వేను విడతల వారీగా పూర్తి చేసి భూముల మ్యాప్ తో కలిసి భూ దార్ నెంబర్ లను అందించడంలో లైసెన్స్ సర్వేయర్ లు నిష్పక్షపాతంగా ఉపయోగపడతారని అన్నారు. ధరణి వ్యవస్థలో జరిగిన అవకతవకలపై సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాలో ఫోరెన్సిక్ ఆడిట్ పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామని, ఈ ఫోరెన్సిక్ ఆడిట్ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నట్లు పేదలకు ప్రభుత్వానికి చెందాల్సిన ఒక ఇంచు భూమి కూడా అక్రమార్కులకు చెందకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.భూ సమస్యల పరిష్కారం అధికారం కలెక్టర్ కు మాత్రమే పరిమితం చేయకుండా డి సెంట్రలైజ్ ద్వారా చాలా వరకు సమస్యలు నేడు వేగంగా పరిష్కారం అవుతున్నాయి. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ఫీజు అంశంలో భూ భారతి ద్వారా స్కామ్ జరిగినట్లు ప్రజలను తప్పుదోవ పట్టించారని దీనిపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు.



ధరణిలో ఉండే లొసుగులు కారణంగా రిజిస్ట్రేషన్ లో 3 కోట్ల 90 లక్షల వరకు అక్రమాలు జరిగినట్లు గుర్తించామని సంబంధిత దోషులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం డబ్బులు వసూలు చేసేందుకు చర్యలు చేపట్టామని భవిష్యత్తులో ఇలాంటి తప్పులు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని అన్నారు.గత పాలకులు చేసిన తప్పులను మరిచిపోయి నేడు అధికారంలో ఉన్న వారి పై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం చూస్తే నవ్వు వస్తుందని అన్నారు.

నాంపల్లి ఫర్నిచర్ షాప్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇద్దరు పిల్లలు ముగ్గురు పెద్దలు చనిపోయినట్లు తన దృష్టికి వచ్చిందని ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నామని ఆ కుటుంబానికి అండగా ఉండేందుకు చనిపోయిన ప్రతి వ్యక్తికి 5 లక్షలు చొప్పున పరిహారం ప్రభుత్వం తరపున అందిస్తామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో అగ్నిప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టే చర్యలు తీసుకుంటుందని మంత్రి ప్రజలకు హామీ ఇచ్చారు.అనంతరం 21 మండలాల సర్వేయర్లకు ల్యాప్ టాప్ లు మంజూరు చేయాలని అదనపు కలెక్టర్ మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ డిఆర్ఓ ఏ పద్మశ్రీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జాయింట్ డైరెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఏడి రాజేందర్ ఆర్టీఐ మెంబర్ వెంకన్న వివి పాలెం సర్పంచ్ కాపా ఆదినారాయణ తహసీల్దార్లు లైసెన్స్ సర్వేయర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులకు గుర్తింపు నివ్వాలని శాసనమండలిలో మాట్లాడతా







**ఖమ్మం ఎమ్మెల్సీ తాతా మధు**

**గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కొరకే మహాసభ :**

**గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఆర్ఎంపీలకు శిక్షణ ఇచ్చే విషయమై శాసనమండలిలో మాట్లాడతానని ఖమ్మం ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు.ఈ విషయంపై శాసనమండలిలో గ్రామీణ వైద్యుల విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తానన్నారు. ఆర్ఎంపీల శిక్షణ విషయంలో ప్రభుత్వం చొరవ చూపి వారికి పూర్తిస్థాయి బడ్జెట్ కేటాయించి వారి వృత్తి పరిరక్షణ కొరకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిత్యం గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదని వెంటనే గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపు నివ్వాలని తెలంగాణ అనుభవ వైద్యుల సమాఖ్య అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం ఖమ్మం పట్టణంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 24వ మహాసభ జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు గ్రామీణ వైద్యులకు గుర్తింపునిస్తామని మ్యానుఫ్యాస్టాలో పెట్టి ఇప్పటికే మూడో సంవత్సరం నడుస్తోందని ఆర్ఎంపీలకు గుర్తింపు నిచ్చే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. అలాగే ఆర్ఎంప పిఎంపిలకు ప్రభుత్వ వైద్య పథకాలలో భాగస్వామ్యం కల్పిస్తే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు.

గ్రామీణ వైద్యులకు గుర్తింపుని ఇచ్చేందుకు కృషి చేస్తానని

ఆర్ఎంపి పిఎంపీలకు ప్రభుత్వంతో మాట్లాడి గుర్తింపుని ఇచ్చేందుకు కృషి చేస్తానని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ అన్నారు. గ్రామీణ వైద్యుల సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణ ఇవ్వడంతో పాటు బడ్జెట్లో నిధులు కేటాయించి సర్టిఫికెట్లు అందజేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామీణ వైద్యుల వృత్తి పరిరక్షణ కొరకే మహాసభ గ్రామీణ వైద్యుల వృత్తి పరిరక్షణ కొరకు ఖమ్మంలో మహాసభ ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. ఈ మహాసభలో గ్రామీణ వైద్యులకు గుర్తింపు నివ్వాలని పూర్తిస్థాయి శిక్షణ ప్రభుత్వం ఇవ్వాలని దానికి సంబంధించిన బడ్జెట్ కేటాయించాలనే అంశాలపై తీర్మానాలు ప్రవేశపెట్టామన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు తెలంగాణ అనుభవ వైద్యుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం మోహన్ నాయకులు తన్నీరు సత్యనారాయణ లెక్కల నగేష్ శంకరయ్య రంగు రవీంద్రాచారి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి ఉపాధ్యక్షులు ఎన్.మణికుమార్ నారపోగు సుదర్శన్ గరిడేపల్లి వెంకటరామయ్య దొడ్డ పోత్రాజు ప్రముఖ న్యాయవాది మేకల సుగుణ రావు ఓమిని హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కే శ్రీనివాస్ రెడ్డి స్పర్శ హాస్పిటల్ మేనేజర్ కాకి భాస్కర్ ఎండి వై పాషా దాసరి శ్రీనివాసరావు భాస్కర్ రాములు నరసింహారావు ఎండి మహమూద్ చింతల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యదేవాలయానికి పోటెత్తిన భక్తులు..

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**



జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం పరిధి రామచంద్రపురం లో ఆదివారం మాఘ శుద్ధ సప్తమి తిథి కాబట్టి రథ సప్తమిగా జరుపుకుంటారు. ఈరోజు సూర్య జయంతి కాబట్టి ఈరోజున సూర్యభగవానుడిని పూజిస్తే ఆయురారోగ్యాలు కలుగుతాయని పండితులు చెబుతారు. జనవరి 26 సోమవారం మాఘ శుద్ధ అష్టమి తిథి. రోజున నదీ స్నానం ఆచరించి భీష్ముడికి తర్పణాలు వదులుతారు.సూర్యరథం దక్షిణాయనంలో దక్షిణ దిశగా పయనిస్తుంది. తరువాత సూర్యుడు మకరరాశి ప్రవేశం ఉత్తరాయన ప్రారంభ సూచకముగా రథసప్తమి అని పేరు వచ్చింది. అందుకే ఈరోజు పవిత్రదినముగా భావించి భారతీయులు సూర్యుని ఆరాధిస్తారు. "భా" అంటే సూర్యకాంతి, "రతి" అంటే సూర్యుడు, కావున సూర్యుని ఆరాధించువారు అందరూ భారతీయులు అని భక్తులు అన్నారు.ఈ పవిత్ర రథసప్తమి రోజున నాలుగు మూలల జిల్లాలలో ఉన్న భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు.

# పౌరులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**కలెక్టరేట్ లో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం**





**నిర్మల్, అక్షిత ప్రతినిధి:**

కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులందరూ సమాజంలో ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించాలన్నారు. ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యానికి సూచిక అని తెలిపారు. భారతదేశంలో ఓటు హక్కు అమలైన తీరును వివరించారు. విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, పిల్లలందరికీ చిన్ననాటి నుంచే ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలపాలన్నారు. సమావేశానికి హాజరైన వారితో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమాలలో పాలుపంచుకున్న విద్యార్థులకు, అధికారులకు, క్రమం తప్పకుండా పలు ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకుంటున్న ఓటర్లను, కలెక్టర్ సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. వీరంతా సమాజానికి ఆదర్శమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీని కలెక్టరేట్ ప్రాంగణంలో జెండాను ఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రంగా పెద్దవాగు తీరం






**కన్నుల పండువగా బాలేశ్వర స్వామి జాతర**

**జ్యోతి ప్రజ్వలన చేసి రథోత్సవాన్ని ప్రారంభించిన కలెక్టర్, ఎస్పి**

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :**

రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పెద్దవాగు ఒడ్డున గల బాలేశ్వర స్వామి ఆలయంలో జాతర,రథోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య కన్నుల పండువగా సాగాయి. గొండురాజుల కాలంనాటి స్వయంభూ బాలేశ్వర ఆలయం లో ప్రతి ఏటా రథసప్తమిని పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాలు , జాతర, రథోత్సవం నిర్వహిస్తారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం నుంచే అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ఉత్తర వాహిని నది తీరం ఆవలి ఒడ్డు వరకు రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కె. హరిత, జిల్లా ఎస్పీ నితికా పంత్‌లు రథోత్సవానికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, పూజల అనంతరం ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా పక్క రాష్ట్రం మహారాష్ట్ర నుండి భక్తులు పెద్ద వేల సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని రథోత్సవంలో పాల్గొన్నారు.

రథోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ఆవరణలో నిర్వహించిన జాతరకు జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడంతో పెద్దవాగు తీరం జనసంద్రంగా మారింది. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ బాలాజీ వరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బస్టాండ్ నుంచి ఆలయం వరకు అన్ని చౌరస్తాలలో పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. ఆలయం వద్ద ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేసి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. అలాగే గత తొమ్మిది రోజులుగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం అన్న వితరణ నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

# హెల్మెట్ ప్రాణ రక్షణ కవచం

**మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర రాజు**

**ఘనంగా జనయేత్రి ఫౌండేషన్ పంచమ వార్షికోత్సవం**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్‌ను, ఫోర్ వీలర్ నడిపే వారు సీట్ బెల్ట్‌ను భారంలా కాకుండా, ప్రాణరక్షణ కవచంలా భావించాలని మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర రాజు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తులు కాదు మంచి సంస్కారం ఇవ్వాలన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణం ఎస్వి గార్డెన్ లో నిర్వహించిన జనయేత్రి ఫౌండేషన్ పంచమ వార్షికోత్సవంలో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో సంభవిస్తున్న మరణాలలో అధిక శాతం తలకు తగిలిన తీవ్ర గాయాల వల్ల లేదా సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల వాహనం నుండి బయట పడటం జరుగుతున్నాయన్నారు. ఒక చిన్న నిర్లక్ష్యం కుటుంబం మొత్తాన్ని కోలుకోలేని దెబ్బ తీస్తుందన్నారు. ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలకు పోలీసుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ప్రజలందరూ పోలీసు వారికి సహకరించి, ప్రయాణాల్లో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. ప్రపంచ ప్రఖ్యాత బ్లడ్ డోనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ఫౌండేషన్ విద్యా వైద్యం మరింత సేవలు అందించాలన్నారు. యువత రక్త దానాలు చేసి ప్రాణదాతలు కావాలన్నారు. హాస్య నటులు సుమన్ శెట్టి మాట్లాడుతూ గతంలో డాక్టర్లే దేవుళ్ళుగా భావించేవారని, ప్రస్తుతం పేద ప్రజలకు ఫౌండేషన్ ద్వారా సేవలు అందిస్తున్న వారే నిజమైన దేవుండ్లన్నారు. జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సినీ ఇండస్ట్రీ తరపున సహకారం చేస్తామని, వ్యవస్థాపకులను ఆయన అభినందించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా నిరుపేదలకు వివిధ రకాలుగా సేవలు చేస్తూ రక్త దాన శిబిరాలు, అత్యవసర పరిస్థితుల్లో రక్త దానం చేస్తూ చేపిస్తూ ప్రాణాపాయం నుండి కాపాడుతున్నామని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాలు, అన్నదానం, దుప్పట్ల పంపిణీ,మజ్జిగ పంపిణీ, చలి వేంద్రాల ఏర్పాటు, అనాధ శరణాలయాలు, వృద్ధాశ్రమాలలో, నిరాశ్రయులకు పండ్లు, భోజనం ఏర్పాట్లు, విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు పంపిణీ, ఆపదలో ఉన్నవారికి నిత్యావసర సరుకులు, నిస్సహాయులకు ఆర్థికంగా,హార్థికంగా సహాయ సహకారాలు, రక్త దానాలు, ఇంకా ఇలా ఎన్నో సేవలను అందించామన్నారు. అనంతరం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో సామాజిక సేవలు అందించిన వారిని శాలువాలతో సన్మానించారు.

సమావేశంలో తొలి మహిళా ఆడియో ఇంజనీర్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ సాజిదా ఖాన్, జనయే త్రి ఫౌండేషన్ అడ్మినిస్ట్రేషన్ లింగారెడ్డి, ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ అజ్మత్ ఖాన్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, పుడమి సాహితి వేదిక జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పోనుగోటి హనుమంతరావు, స్టీరింగ్ కమిటీ తెలంగాణ సభ్యులు జాజాల కృష్ణ, దయాకర్ రెడ్డి, సయ్యద్ అజ్మత్, గాదె నరసింహ, కోట సైదులు, ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు పల్లె కిషోర్ కుమార్, కార్యదర్శి తాజ్ బాబా, కార్యనిర్వాహక అధ్యక్షులు కోమరాజు యాదగిరి పాల్గొన్నారు.

# సీతారాంపురం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా అల్వాల రవీందర్ ఎన్నిక

**నర్సంపేటఅక్షిత ప్రతినిధి:**



నెక్కొండ మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ యువత భారీ సంఖ్యలో హాజరైన ఈ సమావేశంలో సంఘం నూతన అధ్యక్షులుగా అల్వాల రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా సింగారపు తరుణ్, ప్రధాన కార్యదర్శిగా కాయితల దినేష్, కోశాధికారిగా సింగారపు రాకేష్, ఆర్గనైజర్లుగా సింగారపు జితేందర్, సింగారపు నవీల్, గేమ్స్ సెక్రటరీగా సింగారపు అఖిల్ బాధ్యతలు చేపట్టారు. సంఘం సలహాదారులుగా గాంధీ రాజు, సింగారపు రాజు, ప్రవీణ్, రాజు, కొత్తూరు బాబులను నియమించారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు అల్వాల రవీందర్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన 'బోధించు–సమీకరించు–పోరాడు' అనే మహోన్నత ఆశయ సాధనకు తమ కార్యవర్గం అంకితభావంతో పనిచేస్తుందని స్పష్టం చేశారు. గ్రామంలోని దళిత యువతను చైతన్యపరుస్తూ, వారి విద్యా, సామాజిక అభివృద్ధికి సంఘం అండగా ఉంటుందని, రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. బాబాసాహెబ్ స్ఫూర్తితో ప్రతి యువకుడు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఏ. ప్రవీణ్, సిహెచ్. బాబు, ఎస్. రాజశేఖర్, ఎస్. రజనీకాంత్, కె. శ్రీకాంత్, కె. ప్రశాంత్, జె. శ్రీకాంత్, జె. విజయ్, జె. వంశీ, ఏ. మనోహర్, కె. హరీష్, ఏ. సునీల్, జె. రాజు, జె. అనిల్, ఎస్. శ్రీకాంత్, కె. రాజశేఖర్, ఎస్. మధుకర్, ఎస్. ప్రకాష్, ఎస్. ప్రేమ్, ఏ. సతీష్, ఎస్. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలి

**మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు**

**మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజైన జనవరి 26 తేదీన గణతంత్ర దినోత్సవం జరుపుకుంటారని అన్నారు. సర్వసత్తాక గణతంత్ర ప్రజాస్వామిక దేశంగా భారతదేశంలో రాజ్యాంగబద్ధ పాలనకు అంకురార్పణ జరిగిన 26 జనవరి రోజు భారత పౌరులందరికీ పండుగ రోజు అని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్దదైన లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించిన భారత రాజ్యాంగ నిర్మాతల కృషిని ఈ దేశ ప్రజలు ఎల్లప్పుడూ స్మరించుకుంటారని అన్నారు. గుల్ దస్తా మాదిరి విభిన్న సామాజిక సంస్కృతులు సాంప్రదాయాలు భాషలు ఆచారాలతో భిన్నత్వంలో ఏకత్వాన్ని పొదిగివుండటమే భారత దేశ ప్రధాన లక్షణమన్నారు. రాష్ట్రాల సమాఖ్యగా వర్ధిల్లుతున్న భారత దేశంలో ఫెడరల్ స్ఫూర్తి పరిఢవిల్లుతూ, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మూలస్తంభాలుగా పాలన సాగినప్పుడు మాత్రమే దేశంలో సంక్షేమం పరిఢవిల్లి, దేశం మరింతగా ప్రగతి పథంలో పయనిస్తుందని అన్నారు. భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ప్రకటించుకుంటూ మనకు మనం సగర్వంగా సమర్పించుకున్న పవిత్ర రాజ్యాంగాన్ని ప్రతీ పౌరుడు క్షుణ్ణంగా అవగాహన చేసుకొని, ఆశయాలను సాధించేందుకు మరింతగా కృషి చేయాలని భాస్కర్ రావు సూచించారు.

# విశ్వక్ సృజనాత్మక కళలు

**కొడిమ్యాల, అక్షిత న్యూస్ :**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ముమ్మాడి విశ్వక్ ఇంటర్మీడియట్ విద్యార్థి చిత్రలేఖనం పై గల ఆసక్తితో పలురకాల చిత్రాలు, వ్యర్థాలతో వివిధ రకాల నమూనాలు తయారు చేసి తన సృజనాత్మకతను చాటుకుంటున్నాడు. విశ్వక్ గతంలో ఈనాడు దినపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతిభా పాటవ చిత్రలేఖనం పోటీలలో మొదటి స్థానంలో నిలిచి బహుమతిని గెలుచుకున్నాడు. చేతిరుమాలుపై జాతిపిత మహాత్మాగాంధీ, పెన్సిల్ ఆర్ట్ తో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్, సినీనటులు అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, మట్టి, కాగితం గుజ్జుతో వినాయకులు, పెద్దపులి తల తదితర అంశాల్లో తన సృజనాత్మకతను చాటుకుంటున్నాడు.

# మహిళ మెడలో నుంచి పుస్తెల తాడు దొంగతనం.

**నిందితున్ని పట్టుకున్న పోలీసులు రిమాండ్ కు తరలింపు**

**వివరాలు వెల్లడించిన హుస్నాబాద్ సిఐ కే. శ్రీనివాస్**



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి**

ఒంటరిగా ఉంటున్న మహిళ మెడలో నుండి పుస్తెల తాడు దొంగతనం కేసులు నిందితుడిని పట్టుకొని రిమాండ్ కు తరలించినట్టు హుస్నాబాద్ సిఐకే శ్రీనివాస్ తెలిపారు. సి ఐ తెలిపిన వివరాల ప్రకారం, బాధితురాలు గడిపే స్వప్న నివాసం అరెపల్లి, ఈ నేల 11వ తేదీన రాత్రి 8 గంటల సమయంలో ఆమె వంటింట్లో ఉండగా, ఒక గుర్తు తెలియని వ్యక్తి వెనుక నుండి ఇంట్లోకి చొరబడిన ఆమెను పట్టుకున్నాడు. బాధితురాలు తేరుకుని వెనక్కి తిరిగి చూడగా, ఆ వ్యక్తి తన ముఖం గుర్తుపట్టకుండా మాస్క్ ధరించి, చేతులకు గ్లౌజులు వేసుకుని ఉన్నాడు.

అతను ఒక్కసారిగా బాధితురాలి మెడలో ఉన్న సుమారు 2.5 తులాల బంగారు గొలుసును బలంగా లాక్కొని అక్కడి నుండి పరారయ్యాడని. ఈ క్రమంలో బాధితురాలి మెడకు స్వల్ప గాయాలయ్యాయి. బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగ , హుస్నాబాద్ పోలీసు వారు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు పుదారి శివ అని గుర్తించి రిమాండ్ చేయడం జరిగినదని సి ఐ శ్రీను తెలిపారు. నిందితుడి దగ్గర మొత్తం 50,000 రూపాయల నగదు. 60000 రూపాయల విలువగల కొత్త ఒప్పో ఫోన్ లరియల్ మీ ఫోన్, పావు తుల పుస్తెలు , 25 గ్రాముల బంగారం లోన్ పెట్టిన బ్యాంకు రిసిప్ట్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ లక్ష్మ రెడ్డి తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో కృషిచేసిన క్రైమ్ కానిస్టేబుల్ నరేష్ ను హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను అభినందించారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం




**వరంగల్, అక్షిత బ్యూరో**

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లాలో విస్తృత స్థాయిలో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బల్దియా కార్యాలయం నుండి ఐఎంఈ హాల్ వరకు ర్యాలీలు నిర్వహించగా, విద్యార్థులతో కలిసి ఎంజీఎం సర్కిల్ వద్ద మానవహారం, ఫ్లాష్‌మాబ్ కార్యక్రమాలు చేపట్టి ఓటు ప్రాముఖ్యతను తెలియజేస్తూ స్లోగన్స్, ప్లే కార్డుల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్పేయి, కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్‌రామచంద్రం, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, ఆర్డీవో సుమ, స్వీప్ నోడల్ అధికారి, డీఎస్డీవో భాగ్యలక్ష్మి పాల్గొని ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో, ఓటరు అవగాహన కార్యక్రమాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో ఓటు హక్కు ప్రాధాన్యతపై చైతన్యం కల్పించినందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కి ఆదివారం గవర్నర్ చేతుల మీదుగా విశిష్ట పురస్కారం అందుకోనున్నారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం కలెక్టర్ కి ప్రత్యేక అభినందనలు తెలిపింది. కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ వి. రామచంద్రం ముఖ్య అతిథిగా పాల్గొని 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1950లో జాతీయ ఎన్నికల సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని, దాని పురస్కారంగా 2011 నుంచి ప్రతి సంవత్సరం జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ ఏడాది "ఓఎ ఎనిటతిజీ, ఓఎ ఎనీబివ" అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

ఓటు అనేది ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే శక్తివంతమైన ఆయుధమని, ఓటుకు అమ్ముకుని వ్యక్తిత్వాన్ని తాకట్టు పెట్టే పరిస్థితులు రావద్దని హెచ్చరించారు. రాబోయే ఐదు సంవత్సరాల రాష్ట్ర భవిష్యత్ ప్రతి ఓటరు చేతుల్లోనే ఉందని, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించి తమ ప్రాంతం, గ్రామం, మండలం,

జిల్లా అభివృద్ధిలో ముందంజలో నిలిచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి డిఆర్‌ఓ విజయలక్ష్మి, స్వీప్ నోడల్ ఆఫీసర్, డీఎస్డీవో భాగ్యలక్ష్మి, డీఎంహెచ్‌ఓ సాంబశివరావు, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్,

ఖిలా వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్, ఎల్‌డీఎం రాజు, ట్రాన్స్‌జెండర్ ప్రతినిధులు పుష్పితాలయం అందించగా, బీఎల్‌ఓలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రథసప్తమి సందర్భంగా రంగనాయకుల దేవాలయంలో ఘనంగా పూజలు

**భక్తిశ్రద్ధలతో సూర్య నమస్కారాలతో నిష్టతో పూజలు**

**నిర్వహించిన దేశాయిపేట గ్రామస్తులు**

**వరంగల్ అక్షిత ప్రతినిధి :**

భూమిపై నివసించే సమస్త జీవరాశికి ప్రాణశక్తిని, ఉత్తేజాన్ని ప్రసాదించే అధినాయకుడు సూర్యుడు. అందుకే భానుడిని ప్రత్యక్షదైవంగా పేర్కొంటారు. హిందూ సంప్రదాయం ప్రకారం సూర్యారాధనకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. మరీ ముఖ్యంగా రథ సప్తమికి మరింత విశిష్టత ఉందని చెబుతారు. మరి ఈ ఏడాది రథసప్తమి ఎప్పుడు వచ్చింది? దాని ప్రాముఖ్యత ఏంటి? ఆ రోజున స్నానం ఎలా చేయాలి? సూర్యభగవానుడిని ఎలా పూజించాలి? అనే వివరాలను జ్యోతిష్యులు వివరిస్తున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం. ఏటా మాఘ మాసం శుక్ల పక్షంలో వచ్చే సప్తమి తిథిని "రథ సప్తమి"గా పిలుస్తారని జ్యోతిష్యులు మాచిరాజు కిరణ్? కుమార్? చెబుతున్నారు. దీనినే సూర్య జయంతి, అచల సప్తమి, విధాన సప్తమి అనే పేర్లతోనూ పిలుస్తారట. ఈ పర్వదినాన సూర్యుడు ఉత్తరాయనం వైపు ప్రయాణం సాగిస్తాడని.. ఇప్పటి నుంచి ఎండలు క్రమక్రమంగా పెరుగుతాయని చెబుతున్నారు. ఇకపోతే ఈ సంవత్సరం జనవరి 25వ తేదీ ఆదివారంతో కలిసి రథ సప్తమి వచ్చిందని, సూర్యుడికి ఇష్టమైన ఆదివారం రోజున సప్తమి తిథి వచ్చింది కాబట్టి ఈ సంవత్సరం రథసప్తమికి మరింత ప్రాముఖ్యత ఉందని ధర్మశాస్త్ర గ్రంథాలు చెబుతున్నట్లు మాచిరాజు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ రోజు చేసే స్నానానికి చాలా ప్రాధాన్యత ఉందని వివరిస్తున్నారు.





స్నానం ఎలా చేయాలి? ఎందుకు?: రథ సప్తమి నాడు చేసే ప్రత్యేక స్నానం ఎంతో విశిష్టత కలిగినదని, దీని వల్ల ఏడు జన్మల పాపాలు, దోషాలు, దరిద్రాలు తొలగిపోతాయని ధర్మ సింధు, నిర్ణయ సింధు అనే ప్రామాణిక గంథ్రాలు తెలియజేస్తున్నాయట. స్నానం ఎలా చేయాలంటే.. ముందుగా రథసప్తమి రోజు అందరూ తలంటు స్నానం చేయాలని చెబుతున్నారు. అలా తలస్నానం చేసేటప్పుడు ఏడు జిల్లేడు ఆకులు, 7 రేగుపళ్లను శిరస్సు మీద వేసుకొని స్నానం చేయాలంటున్నారు. జిల్లేడు ఆకులు లేకపోతే 7 చిక్కుడు ఆకులు, 7 రావి ఆకులు అయినా తీసుకోవచ్చని చెబుతున్నారు. ఇలా జిల్లేడు ఆకులు, రేగుపండ్లతో తలస్నానం చేయడం వల్ల 7 రకాలైన పాపాలు తొలగిపోతాయని చెబుతున్నారు. అంటే ఈ జన్మలో చేసిన పాపాలు, జన్మజన్మంతారాల్లో చేసిన పాపాలు, తెలిసి చేసిన, తెలియక చేసిన పాపాలు, మనస్సుతో చేసిన, మాటతో చేసిన, శరీరంతో చేసిన పాపాలను పోగొట్టే శక్తి రథసప్తమి స్నానానికి ఉందని చెబుతున్నారు.

ఈ సందర్భంగా దేశాయిపేట రంగనాయకుల స్వామి దేవాలయంలో ఘనంగా రథసప్తమి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు రంగాచార్య సారథ్యంలో ఘనంగా పూజలు నిర్వహించి రథసప్తమి విశిష్టతను భక్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలడుగుల నిర్మల, గోపరాజు చైతన్య, ఆర్షం ధనలక్ష్మి నాతి సరిత, లక్ష్మి,శోభ, వసుంధర, నర్మదా, శ్రావణి, ఎంబడి భాగ్యలక్ష్మి, లింగంపల్లి శ్రీలత, తదితరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో రథసప్తమి పూజలు నిర్వహించారు.

# జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం

**అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు**

**టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్**

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :**




జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం జర్నలిస్టుల పక్షాన ఉంటూ టియుడబ్ల్యూజె (ఐజేయూ )పోరాటం కొనసాగిస్తుందని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రెండవ జిల్లా కార్యవర్గ సమావేశం వనపర్తి జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో జిల్లా అధ్యక్షులు మాధవరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి మధు గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఐజేయు పోరాట ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం 252 జీవోను విడుదల చేసిందని, జర్నలిస్టులకు మేలు చేసే విధంగా అందులో పలు సవరణలు చేయాలని యూనియన్ రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని వెల్లడించారు. త్వరలో సవరణ చేసిన జీవో విడుదల అవుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్లు అందే విధంగా యూనియన్ కృషి చేస్తుందని అన్నారు. ఎవరు కూడా ఎలాంటి అపోహకు గురి కావద్దని కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వం కేటాయించిన 10 గుంటల స్థలంలో జర్నలిస్టు భవన నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు ఇప్పటికే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అదేవిధంగా ఎమ్మెల్యేను మంత్రులను కలిసి భవన నిర్మాణం జరిగే విధంగా కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత హెల్త్ క్యాంపులు వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగిందని త్వరలో పెబ్బేరులో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం మంజూరు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు యూనియన్ కృషి చేస్తుందన్నారు.

ఘణపురం మండల కేంద్రంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించినప్పటికీ పట్టాలి ఇంకా పంపిణీ చేయలేదని త్వరలో ఎమ్మెల్యేను కలిసి విన్నవిస్తామన్నారు. అదేవిధంగా చిన్నంబావిలో జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలాలను వారికి అందే విధంగా యూనియన్ ఆధ్వర్యంలో మంత్రి జూపల్లి ని కలుస్తామన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించినప్పటికీ కొన్ని దుష్టశక్తులు అడ్డుకున్నాయని మున్సిపల్ ఎన్నికల అనంతరం వనపర్తి పట్టణ కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని అన్నారు. యూనియన్ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరు పని చేయాలనీ అన్నారు. జాతీయ కౌన్సిల్ మెంబర్ మల్యాల బాలస్వామి మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా జర్నలిస్టుగా కొనసాగుతూ వృత్తిపరంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటునే యూనియన్ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. జర్నలిస్టులు నీతి నిజాయితీతో పని చేయాలని సూచించారు. అనంతరం జాతీయ కౌన్సిల్ మెంబర్గా ఎన్నికైన మల్యాల బాలస్వామిని, సీనియర్ జర్నలిస్టు గోపాల్ ను యూనియన్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజు, కోశాధికారి ధ్యారపోగు మన్యం, యూనియన్ ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి బాసటగా నిలిచిన గ్రామ సర్పంచ్

**చేర్యాల అక్షిత ప్రతినిధి:**



చేర్యాల మండలం ఆకునూరు గ్రామ 80 లక్షల నిధుల మంజూరు. సందర్భంగా, ఆదివారం గ్రామ సర్పంచి కొమ్మురవి ఆధ్వర్యంలో మహిళా సంఘాలతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రి దినసరి సీతక్క, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మరియు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి లకు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రవి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి 80 లక్షల నిధులు మంజూరు అయ్యాయని, వీటిలో 50 లక్షల రూపాయలు ఐదు మహిళా మండలి భవనాలకు మరియు 30 లక్షలు రైతు వ్యవసాయ దాన్యం విలువ చేసే గిడ్డంగుల నిర్మాణానికి ఖర్చు చేయాలని అన్నారు. అనంతరం మహిళా సంఘాల నాయకులు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ కొమ్ము రవి గెలిచిన రెండు నెల లోనే తనవంతు కృషిగా గ్రామాభివృద్ధికి 80 లక్షలు సాంక్షన్ అయినందున కొమ్ము రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు మరియు జిల్లా మహిళా మండలి సెక్రటరీ తోట్ల రాజేశ్వరి, ఉపసర్పంచ్ కడారి పల్లవి, వార్డు సభ్యులు, మరియు గ్రామ మహిళా సంఘాల నాయకురాలు, మహిళా సంఘాల సిఏలు, యూత్ సభ్యులు, యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెర్వుగట్టు దేవస్థానంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రత్యేక పూజలు

**నార్కట్ పల్లి,అక్షిత న్యూస్**



మండలంలో ప్రముఖ ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన గణపతి పూజా కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామివారిని దర్శించుకుని, నియోజకవర్గ ప్రజలందరికీ సుఖసంతోషాలు ఆరోగ్యం, శాంతి సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు. బ్రహ్మోత్సవాలు భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని పెంపొందించే మహత్తర కార్యక్రమాన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, ఆలయ చైర్మన్ వారాల రమేష్, ఆలయ ఈవో సాల్వాది మోహన్ బాబు,సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, ఉప సర్పంచ్ జలంధర్ రెడ్డి, గడుసు శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, సి.ఐ కైకూరి నాగరాజు ,ఎస్ఐ పందిరి విష్ణు మూర్తి, శీను బాబు, పుల్లెంల అచ్చాలు గౌడ్, డైరెక్టర్లు ప్రజ్ఞా పురం సత్యనారాయణ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లా సమక్షంలో భారీ చేరికలు



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

జనగామ మ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో చేర్యాల మున్సిపాలిటీ 5వ వార్డు కి చెందిన కాంగ్రెస్ మరియు ఇతర పార్టీలకు సంబంధించిన కార్యకర్తలు తోడేంగల రాజేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లోకి భారీగా చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, 5 వార్డ్ ఇంచార్జ్ పాక పరశురాములు, మైనార్టీ వార్డు ఉపాధ్యక్షుడు ఎండి ముజాజ్ , మైనార్టీ క్రిస్టియన్ అధ్యక్షులు బి రెడ్డి ఇన్నారెడ్డి ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కాలేదని, రేపు జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా, కాంగ్రెస్ చేసిన మోసాలని ప్రతి గడపగడపకు పార్టీ శ్రేణులు వార్డు ప్రజలకు చేరవేసి, చేర్యాల మున్సిపాలిటీని కైవాసం చేసుకోవాలని అన్నారు.

# నర్సంపేటలో అభివృద్ధి జాతర

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**రూ. 80 కోట్లతో పట్టణ సుందరీకరణ..**

**శరవేగంగా ప్రగతి పనులు**

**కాంగ్రెస్ హయాంలోనే నియోజకవర్గ మార్పునకు శ్రీకారం**

**3,500 ఇళ్ల నిర్మాణం.. కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పేదల ఇంట వెలుగులు**



**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:**

నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి జాతర మొదలైంది. గత పదేళ్లలో జరగని ప్రగతిని కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఏడాది కాలంలోనే సాకారం చేసి చూపిస్తోంది అని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ రూపురేఖలను మార్చే విధంగా ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన సోదాహరణంగా వివరించారు.

**రూ. 80 కోట్లతో పట్టణ ప్రగతి జాతర:**

మున్సిపాలిటీ పరిధిలో నిధుల కొరత లేకుండా చూస్తున్నామని, పట్టణ సుందరీకరణ కోసం రూ. 80 కోట్లు వెచ్చిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. నూతన రహదారులు, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థలు, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

**పేదవాడి సొంతింటి కల సాకారం:**

నియోజకవర్గవ్యాప్తంగా సుమారు 3,500 ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉందని, అర్హులైన ప్రతి పేదవాడికి గూడు కల్పించే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని మాధవరెడ్డి భరోసా ఇచ్చారు. గతంలో అటకెక్కిన రేషన్ కార్డుల ప్రక్రియను పునరుద్ధరించి, అర్హులైన ప్రతి కుటుంబానికి నూతన కార్డులను అందజేస్తున్నాం. ఇది ప్రజల ప్రభుత్వం, పేదల ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు.

**సంక్షేమమే మా ప్రాధాన్యత:**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనిస్తూనే, మరోవైపు సంక్షేమ పథకాలను నిరాటంకంగా అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తూనే, ప్రజా గ్యారెంటీలను ఇంటింటికీ చేరుస్తున్నామని వివరించారు. నర్సంపేట నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టే వరకు ఈ అభివృద్ధి జాతర ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ, పట్టణ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**తాసిల్దార్ కృష్ణమోహన్**

**దుబ్బాక అక్షిత ప్రతినిధి :**



జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం రాయపోల్‌లో ఆదివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.తాసిల్దార్ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులు,యువకులు,పోలీసులు, పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి అర్హుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తాసిల్దార్ కృష్ణమోహన్ సూచించారు. ఎన్నికల్లో పాల్గొనడం ద్వారా మంచి పాలనకు దోహదపడుతుందని, యువత ఓటరు నమోదులో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.ర్యాలీ సందర్భంగా ఓటు హక్కుపై నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు. ర్యాలీ అనంతరం కలిగిన ఓటర్కు చాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో, ఆర్ ఐ రాజమల్లు, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, గ్రామజిపిఓ నర్సింలు, తాసిల్దార్ సిబ్బంది, బి ఎల్ వో లు పద్మ, ఆగమ్మ, నర్సింలు, వివిధ శాఖల అధికారులు,యువకులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ బాల్కొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ క్లిన్ స్వీప్ ఖాయం: మహేష్ కుమార్ గౌడ్

**తెలంగాణ అభివృద్ధి అంటే కాంగ్రెస్ పాలనే: ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**ఆర్మూర్ అభివృద్ధే మా లక్ష్యం: వినయ్ కుమార్ రెడ్డి**





**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్ పట్టణంలో ఆర్మూర్?బాల్కొండ నియోజకవర్గాలను కలిపి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్నాయిక సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి, బాల్కొండ ఇంచార్జి సునీల్ రెడ్డి, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్మూర్ కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సహకారంతో ఆర్మూర్‌కు అవసరమైన నిధులు తీసుకొచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. ప్రజలతో నేరుగా మమేకమై పనిచేసే నాయకులకే కాంగ్రెస్ పార్టీ టికెట్లు వస్తాయని అన్నారు.


బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, బాల్కొండ ఇంచార్జి సునీల్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ కోసం నిబద్ధతతో కష్టపడ్డ మాజీ కార్యకర్తలకు, ప్రజల్లో ఉండే నాయకులకు టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిజాయితీగా పనిచేసిన వారికే న్యాయం జరగాలని అన్నారు. పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ టికెట్లు కొత్తవారికీ, పాతవారికీ సమాన అవకాశాలతో ఇస్తామని తెలిపారు. ఆర్మూర్ కాంగ్రెస్‌కు బలమైన అడ్డా అని, ఇక్కడ నుంచి కాంగ్రెస్ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వినయ్ కుమార్ రెడ్డి సహకారంతో ఆర్మూర్‌ను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, రుణమాఫీ, రైతు బోనస్ వంటి పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. పార్టీ టికెట్లు ప్రజల్లో ఉండే వారికే ఇస్తామని, నాయకులతో కాదు ప్రజలతో ఉండాలని సూచించారు. బీ?ఫారమ్‌లు నేరుగా అభ్యర్థుల ఇంటికే వస్తాయని స్పష్టం చేశారు.

ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్మూర్?బాల్కొండ నియోజకవర్గాలను కలిపి ఈ సమావేశం నిర్వహించడం సంతోషకరమని అన్నారు. ఈ రెండు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆర్మూర్‌కు గొప్ప చరిత్ర ఉందని, ఈసారి కాంగ్రెస్ పార్టీ క్లిన్ స్వీప్ చేస్తుందని అన్నారు. సునీల్ రెడ్డి నాయకత్వంలో 12 మునిసిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ ముఖ్య సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మానాల మోహన్ రెడ్డి, అన్వేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

# మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

**తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి**

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి**



రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలోకి వస్తానంటే నేను వద్దన్నాను అంటూ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ తీరుపై నిప్పులు చెరిగారు.?ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక, రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించలేక కాంగ్రెస్ ప్రభుత్వం దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత నుండి దృష్టి మళ్లించడానికే ఇటువంటి అసత్య ప్రచారాలకు తెరలేపారని విమర్శించారు.

తెలంగాణ జాగృతి త్వరలో రాజకీయ పార్టీగా అవతరించబోతున్న తరుణంలో, ఆ సంస్థకు వస్తున్న ప్రజాదరణను చూసి భయపడి మహేష్ కుమార్ గౌడ్ సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.పార్టీని చక్కదిద్దుకోలేక, సొంత నాయకత్వాన్ని సమన్వయం చేయలేక సతమతమవుతున్న పీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను గమనించాలని హితవు పలికారు. బురద జల్లే రాజకీయాలు మానుకొని, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని సూచించారు.కాంగ్రెస్ ఉనికి కోసమే ఆరాటం ప్రజల అభిమానాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ, తన ఉనికిని కాపాడుకోవడానికి లేనిపోని అబద్ధాలను ప్రచారం చేస్తోందని, ఇలాంటి చౌకబారు విమర్శలను తెలంగాణ ప్రజలు నమ్మరని పాండురంగారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతికి ఉన్న నైతిక బలాన్ని దెబ్బతీయాలని చూస్తే ఊరుకునేది లేదని, ఇకనైనా అర్థరహితమైన వ్యాఖ్యలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు. కప్పాటి పాండురంగారెడ్డి.

# క్రీడలతో ఆహ్లాదం

**సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్లియో స్పోర్ట్స్ స్టేడియంలో ఆదివారం టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో క్రికెట్ ఫైనల్ గేమ్ జరిగింది. క్రిడలకు ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ ఆడి క్రికెటర్లను ఉత్సాహ పరిచారు. మ్యాచ్లో రెవెన్యూ శాఖ జట్టు ప్రథమ స్థానంలో నిలిచారు. టిఎన్జీవోస్ మిర్యాలగూడ ద్వితీయ స్థానంలో నిలిచారు. రెవెన్యూ టీంలో అనిల్, టి.రామకృష్ణ, అఖిల్, సతీష్ లు, టిఎన్జీఓస్ రన్నర్ సైదులు గంగపుత్ర,నారాయణస్వామి మధుసూదనాచారి, జానీపాషా, ఆజిముద్దీన్, కృష్ణ, రాహుల్, రామకోటి, వేణు, రంజిత్, సంతోష్, నవీన్ లు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్రికెట్ తోపాటు బాడ్మింటన్, క్యారమ్, చెస్ తదితర క్రీడలను నిర్వహించారు.

# దేశ భవిష్యత్తుకు ఓటే ఆయుధం

**తహశీల్దార్ వెంకటేశ్వర్లు**

**నార్కట్ పల్లి,అక్షిత న్యూస్**



మండల కేంద్రంలో 16వ జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా తహసిల్దార్ ఎల్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు ఓటే ఆయుధం అని ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు అని, దేశ భవిష్యత్తుకు, సమాజ మార్పుకు బలమైన ఆయుధమని అన్నారు. ప్రతి పౌరుడు దేశ భవిష్యత్తు నిర్మాణంలో ఓటు హక్కు వినియోగించుకుని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ర్యాలీ అనంతరం ఉన్న ఓటర్లు మరియు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ కే.వి తరుణ్, ఏఎస్ఐ వి.వెంకటేశ్వర్లు ఎ ఆర్ఐ భవాని, సీనియర్ సహాయకులు యాదయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్ అలూరి జగదీష్ కుమార్

**సొంత పొలంలోనే క్రీడాకారులకు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్.**



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని హబీబుల్లగూడ గ్రామంలో గ్రామ సర్పంచ్ అలూరి జగదీష్ కుమార్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది. క్రీడాకారులకు ఆటస్థలం లేకపోవడంతో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ తన సొంత పొలంలోనే క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు సర్పంచ్ కి క్రీడాకారులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంద రాజేందర్ వార్డు మెంబర్లు బండారి కరుణాకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# అక్షిత అక్షరం

# సమాజ మార్పునకు శ్రీకారం

**రాజకీయాలు ఎన్ని వచ్చిన, అధికారం ఎవరిది ఉన్న, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడుతున్న పత్రిక అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక**

**మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య**





**వరంగల్, అక్షిత బ్యూరో:**

జాతీయ తెలుగు దినపత్రిక అక్షిత 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అట్టడుగు వర్గాల నుంచి అంచలంచెలుగా కౌన్సిలర్ నుంచి రాష్ట్ర మంత్రి గా ఎదిగిన ప్రస్తుత ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నెన్నో పార్టీలు వచ్చిన అధికారంలో ఎవరున్నా నిష్పక్షపాతంగా ప్రజల పక్షాన ఉండి వార్తలు చేరవేస్తూ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ప్రజల గొంతుకై నిజమైన జర్నలిజం విలువలకు కట్టుబడి ముందుకు సాగుతున్న అక్షిత దినపత్రికకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఎడిటర్ మాతంగి దాసు చేస్తున్న కృషి నిస్వార్థంగా పనిచేస్తున్న రెండు రాష్ట్రాల జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు.

ఏ రాజకీయ పార్టీకి అంట కాగకుండా నిజాలు నిర్భయంగా వెలుగులోకి తీసుకొస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకువస్తూ అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రభుత్వ సేవల్లో ఆటంకాలు ఎదురైతే ప్రభుత్వ వ్యవస్థలను, పాలకపక్షాలను తట్టి లేపుతూ ఎప్పటికప్పుడు తన టెక్నాలజీని పెంచుకుంటూ అనేక పత్రికలు ఉన్నప్పటికీ తన మార్కు జర్నలిజం నిష్పక్షపాతంగా ప్రజలకు అందిస్తున్న కొన్ని పత్రికల్లో అక్షిత ప్రధానంగా నిలుస్తుందని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. అక్షిత చేస్తున్న సేవలకు అనతి కాలంలోనే మధ్య శ్రేణి పత్రికగా నిలిచిందని అతి త్వరలో మొదటి శ్రేణి పత్రికల్లో నిలిచి ఇంకా గొప్పగా రాణించాలని అక్షిత అక్షరానికి పేద వర్గాలు వర్గాలు ముఖ్యంగా అన్యాయానికి గురవుతున్న సమాజం నుంచి గొప్ప ఆదరణ లభిస్తుందని దీనిని ఇలాగే కొనసాగించి భవిష్యత్తులో ప్రధాన పత్రికల్లో నిలిచేందుకు జర్నలిస్టులు యాజమాన్యం కలిసికట్టుగా కృషిచేసి విలువలతో కూడిన జర్నలిజాన్ని ఇలాగే కొనసాగించి అందరి మన్ననలు పొందాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయకుమార్ మాట్లాడుతూ వందల సంఖ్యలో పేపర్లు, చానళ్లు, యూట్యూబ్లో,ఉన్నప్పటికీ అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక తన నికార్సైన సేవలతో అంచలంచలుగా ఎదుగుతూ అనతి కాలంలోనే గొప్పగా ముద్రపడిందని దీనికోసం అనేక విధాలుగా శ్రమిస్తున్న యాజమాన్యం కృషి జర్నలిస్టుల నిబద్ధత రాజకీయాలకతీతంగా ఏ పార్టీకి వంత పాడకుండా ముందుకు సాగుతున్న సమాజ హిత పత్రికల్లో అక్షిత నిలుస్తుందని దీనిని ఇంకా పదును పెట్టి భవిష్యత్తులో మరింత గొప్పగా ఎదగాలని ఆకాంక్షించారు. అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక వరంగల్ బ్యూరో చీఫ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్ మాట్లాడుతూ అక్షిత అక్షరానికి పదును తగ్గదని అంకితభావంతో జర్నలిజం విలువలకు కట్టుబడ్డ యాజమాన్యం అదే తరహాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఎక్కడ కూడా విలువలు తగ్గకుండా ముందుకు సాగుతున్న అక్షిత తెలుగు దినపత్రిక భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు ఎదిగేందుకు అందరి సహకారం అవసరమని ఈ సందర్భంగా యాజమాన్యం మరింత గొప్పగా సేవలందించేందుకు ప్రభుత్వాలు చిన్న మధ్యతరహా పత్రికలను ఆదుకొని జర్నలిజం విలువలకు కట్టుబడ్డ పత్రికలను తీర్చిదిద్ద వలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మీడియా రంగాన్ని ఆదుకునేందుకు నికార్సైన జర్నలిజాన్ని కాపాడేందుకు ప్రభుత్వాలు సమాజం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోరంట్ల రాజు బస్వరాజు శ్రీమన్ కుమార్, సిరబోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నా ఓటు నా హక్కు, ఓటు హక్కు వినియోగమే ప్రజాస్వామ్యానికి పునాది.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్, జె.పి. నగర్, ఎం.ఎ. నగర్, విడియా కాలనీ, ఆర్బీఆర్ ఎస్టేట్ ప్రాంతాలలో 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్కు చెందిన ప్రజానాయకులు రామప్రభు , ఓటు హక్కు వినియోగం, ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరిస్తూ ? ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే బలమైన పునాది అని ఓటర్లకు అవగాహన కల్పించారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుడు తప్పకుండా ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ఓటు వేయాలని, ఇప్పటికే ఓటర్లుగా ఉన్నవారు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా రామప్రభు మాట్లాడుతూ ? చాలా మంది ఓటర్లు ఎన్నికల సమయంలో ఓటు వేయడం లేదని, చదువుకున్న యువత ముందుకు వచ్చి ప్రజాస్వామ్య విలువలను ప్రజలకు వివరించి, మంచి నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అదే స్ఫూర్తితో అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

## మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని

**హనుమకొండ, అక్షిత ప్రతినిధి,:**



ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం హనుమకొండ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం కార్యక్రమంలో భాగంగా 200 మంది మైనారిటీ మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మైనారిటీల సంక్షేమాన్ని మాటల్లో కాదు, పనుల్లో చూపిస్తోందని అన్నారు.ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం ద్వారా యువతకు, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. కుట్టు మిషన్లు, వ్యాపార రుణాలు, నైపుణ్య శిక్షణల ద్వారా కుటుంబ ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇది కేవలం సంక్షేమ పథకం మాత్రమే కాదని, అభివృద్ధికి పునాది వేస్తున్న కార్యక్రమమని అన్నారు.మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా హాస్టళ్లు, కోచింగ్ సెంటర్లు, వృత్తి శిక్షణ కేంద్రాలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు.( మైనారిటీ కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు ఈ కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇది మొదలు మాత్రమేనని, రాబోయే రోజుల్లో మైనారిటీల కోసం మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొస్తామని తెలిపారు.ఈ పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మైనారిటీ అనుబంధ సంఘ నాయకులు, మైనారిటీ పెద్దలు, కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు వెంకన్న అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**అదనపు కలెక్టర్ దీపక్ తివారీ**



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:**

ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి అర్హత గల ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓటర్లలో అవగాహన పెంపొందించేందుకు ఆదివారం జిల్లా కేంద్రంలో 2కె రన్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఓటు వేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఓటింగ్ శాతం పెరిగినప్పుడే బలమైన ప్రజాస్వామ్యం సాధ్యమవుతుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని, స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెవెన్యు అడిషనల్ కలెక్టర్ ఎం డేవిడ్ , రెవిన్యూ డివిజనల్ అధికారి లోకేశ్వర్ రావు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గవర్నర్ చేత అవార్డు అందుకున్న వరంగల్ జిల్లా కలెక్టర్

**ఎన్నికల నిర్వహణలో ఉత్తమ కృషికి ఘన గుర్తింపు**

**వరంగల్ , అక్షిత బ్యూరో:**




జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. జిల్లావ్యాప్తంగా ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్లను ఆకర్షించే విధంగా గ్రీన్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వినూత్న ఓటర్ అవగాహన కార్యక్రమాల అమలు ద్వారా ఓటింగ్ శాతాన్ని గణనీయంగా పెంచినందుకు గాను ఈ రాష్ట్ర స్థాయి అవార్డు వరంగల్ జిల్లాకు లభించింది.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని ప్రశంసలు వెల్లువెత్తాయి. కలెక్టర్ డా. సత్య శారదకు అధికారులు, సిబ్బంది హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## బిఎస్పి చిట్యాల మండల పార్టీ అధ్యక్షులుగా మునుగోడు సత్తయ్య ఎన్నిక

**చిట్యాల మున్సిపాలిటీ అన్ని వార్డుల్లో బీఎస్పీ పోటీ చేస్తుంది**

**బీఎస్పీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి**

**మునుగోడు సత్తయ్య బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షులు**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, రాబోయే మున్సిపల్ ఎలక్షన్ దృష్ట్యా, ఆదివారం నకిరేకల్ నియోజకవర్గంలోని చిట్యాల మండల కేంద్రంలో, బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా, జిల్లా అధ్యక్షులు రావులపాటి రవిశంకర్ , జిల్లా ఉపాధ్యక్షులు మేడి వాసుదేవ్ , సీనియర్ నాయకులు గ్యార మారయ్య నియోజకవర్గం అధ్యక్షులు గుని రాజు , నియోజకవర్గ ఇంచార్జి మర్రి శోభ, పావిరాల నరసింహ, మునుగోడు సత్తయ్య , వెంకన్న, మల్లయ్య గోవర్ధన్,తదితర నాయకులు పాల్గొన్నారు చిట్యాల మున్సిపల్ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ అన్ని వార్డుల్లో పోటీ చేస్తుందని బిఎస్పీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పత్రిక ప్రకటనలో బీఎస్పీ చిట్యాల మండల అధ్యక్షులు మునుగోటి సత్తయ్య గారి తెలిపారు.. రాబోయే ఎన్నికల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కాన్సిరాం యొక్క కలలుగన్న స్వరాజ్యం కోసం మాయావతి గారి అడుగుజాడల్లో బీఎస్పీ పార్టీ బలంగా ప్రజల ముందుకు వెళుతుందని బహుజన వాదం, బీసీ వాదం.. బడుగు బలహీన వర్గాలు ఆదరించే పార్టీగా రానున్న ఎన్నికల్లో పోటీ చేసి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.. డబ్బు సంచులతో కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ, ఇతర పార్టీలు ఏకమైన... బీఎస్పీ పార్టీ బలపరిచిన అభ్యర్థుల్ని అధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా తెలియపరిచారు.. చదువుకున్న విద్యార్థులు మేధావులు,కవులు కళాకారులు అందరు కూడా బీఎస్పీ పార్టీ వెంట ఉన్నారని చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది

# మాటిచ్చారు..నెరవేర్చారు

**క్రైస్తవులకు అండగా బిఎల్ఆర్**

**బొంతుగుట్టలో మరో ఎకరం స్థలం**

**క్రైస్తవుల సమాధుల తోటకు స్థలం**

**బత్తులకు ఎంసీసీడబ్ల్యూఏ నేతల కృతజ్ఞతలు**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**
క్రైస్తవులకు మాటిచ్చారు.. నెరవేర్చారు. మిర్యాల గూడ పట్టణ, పరిసర ప్రాంతాల క్రైస్తవులకు సమాధుల తోట అత్యంత అవశ్యం. రోజు రోజుకు మరింత విస్తరిస్తున్న మిర్యాలగూడలో స్థలం అత్యంత ఖరీదైనది. పట్టణ, పరిసర ప్రాంతాల క్రైస్తవులు చనిపోతే సమాధుల తోట లేక తల్లడిల్లే పరిస్థితి.1994లోనే బొంతుగుట్ట (కొత్తూరు) లో కొంత స్థలం కేటాయించినప్పటికి సరైన పర్యవేక్షణ కొరవడి కొంత స్థలాన్ని సమీప రైతులు ఆక్రమించుకున్నారు. కొంత స్థలంలో కొన్ని సమాధులు పెట్టినప్పటికీ ఇంకొంత స్థలాన్ని క్రైస్తవుల అనైక్యతను ఆసరా చేసుకొని ఆక్రమణల పర్వం తలెత్తింది. ఈ విషయమై ఎన్నో పర్యాయాలు పాస్టర్లు, క్రైస్తవ పెద్దలు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తెచ్చినప్పటికీ ఫలితం లేకపోయింది. ఇటీవల కాలంలో మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని క్రైస్తవ పెద్దలు, పాస్టర్లు ఐక్యంగా చేరి మిర్యాలగూడ నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ గా రెండేళ్ల నుంచి క్రైస్తవుల మధ్య ఐక్యతను చాటాయి. మిర్యాలగూడ నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ముండ్లగిరి కాంతయ్య, ప్రధాన కార్యదర్శి చిలుక విద్యాసాగర్, కోశాధికారి పెయ్యల ప్రసాద్, ఉపాధ్యక్షులు పిఆర్ ఎలీషా తదితరులతో కలిసి పలు అధ్యాత్మిక సేవలకు విశిష్ట సేవలు అందించారు. క్రైస్తవుల హక్కుల సాధనకు నడుంబిగించారు. సమాధుల తోటకు స్థలం కేటాయింపు మరో మైలురాయిగా చెప్పుకోవచ్చు. ఈ మేరకు మిర్యాల గూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. కేటాయించిన స్థలానికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు తదుపరి గతంలో కేటాయించిన స్థలం, ప్రస్తుత స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించి తగిన మౌళిక సదుపాయాలను కల్పించేందుకు సంఘం మరింత చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఘనంగా మన్నే నరేందర్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



మియాపూర్ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మన్నే నరేందర్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారిని కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి ,శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము లు మన్నే నరేందర్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కేక్ కట్ చేయించి సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం సద్భావనకు చిహ్నంగా నిలిచింది.

## సిరిపురంలో శివ శక్తి ఉత్సవ వైభవంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న చిరుమర్తి లింగయ్య**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ భద్రావతి భావనాఋషి కళ్యాణ మహోత్సవానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలో జరుగుతున్న వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పంటలు పండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. బ్రహ్మోత్సవాలు గ్రామంలో భక్తిశ్రద్ధలతో కూడిన ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, బోగారం సర్పంచ్ కూనూరి సాయి కుమార్ గౌడ్, మార్కెట్జీ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు బందెల రాములు, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాసరెడ్డి, నాయకులు కోనూరు ముత్తయ్య, ఎడ్ల నరేందర్ రెడ్డి, లక్ష్మయ్యతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సికేఎం కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**వరంగల్, అక్షిత బ్యూరో:**




సీకేఎం కళాశాలలో 1981 నుండి 84 వరకు చదువుకున్న డిగ్రీ బీఎస్సీ (ఎంపీసీ) విద్యార్థుల సమ్మేళన ఘణంగా నిర్వహించుకున్నారు.45 సంవత్రరాల తరువాత కలిసికున్న మిత్రులు కళాశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు, వారికి భోధించిన అధ్యాపకులను సన్మానించారు, ఈ కార్య క్రమములో ప్రిన్సిపాల్ ధర్మారెడ్డి పదవి విరమణ పొందిన అధ్యాపకులు రంగచారి, కరీమ్, సదశివ శంకర్, వెంకటరత్నం,దేవేందర్ రెడ్డి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో బాలకుమార్, నరసింహ రెడ్డి, అశోక్ కుమార్, చంద్రశేఖర్ శర్మ, అశోక్ రావు, బండి రమేష్, జహోర్, గునిగంటి రమేష్

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073